ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha Digital
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
9-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 308 పేజీలు: 8+16 వెల: 6.50

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

## ఒక్క రోజే 4లక్షల కోట్లు

### సమ్మిట్‌లో పెట్టుబడుల వెల్లువ


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** రాష్ట్ర ఖ్యాతిని ఘనంగా చాటేలా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సమిట్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. అంతర్జాతీయ, ఆర్థిక సదస్సు కోసం దేశ, విదేశాలకు చెందిన ప్రముఖులు తరలివచ్చారు. మంగళవారం సమిట్ కోసం >>2


సమ్మిట్ వేదికపై గవర్నర్ జిష్ణుదేవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, సిఎం రేవంత్, డిసిఎం భట్టి తదితరులు

## వంతారా తరహాలో సరికొత్త జూపార్కు

### రిలయన్స్‌తో సర్కారు ఒప్పందం

వన్యప్రాణులకు కార్పొరేట్ సౌకర్యాలు 2


ఫ్యూచర్ సిటీలో సోమవారం ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

# కొత్త విజన్‌తో తెలంగాణ రైజింగ్

## వచ్చే పదేళ్లలో రాష్ట్రం ప్రపంచంలోనే టాప్

### అభివృద్ధి కోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్

### మరింత విశ్వాసంతో ముందడుగు వేస్తున్నాం

### గ్లోబల్ సమ్మిట్‌లో సిఎం రేవంత్

**వికసిత్ భారత్ దిశగా తెలంగాణ అడుగులు: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**ఫ్యూచర్ సిటీలో అట్టహాసంగా ఆరంభమైన గ్లోబల్ సదస్సు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 ఘనంగా ప్రారంభమైంది. సదస్సును రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహం ఆవిష్కరించారు. సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సినీ నటుడు అక్కినేని నాగార్జున, దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు హాజరయ్యారు. సదస్సుకు వచ్చిన ప్రముఖులను రోబో ఆహ్వానించడం అందరినీ ఆకట్టుకుంది. ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ సదస్సు మంగళవారం కూడా కొనసాగుతుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. సదస్సు ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి >>2


సిఎం రేవంత్‌కు హాయ్ చెబుతున్న రోబో

## సిఎంకు హాయ్ చెప్పిన రోబో..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** గ్లోబల్ సమ్మిట్‌లో రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులకు స్వాగతం పలకడంతో పాటు గ్లోబల్ సమ్మిట్ లక్ష్యాలను అందరికీ రోబో వివరిస్తోంది. ఇక గ్లోబల్ >>2

## 20 యేళ్ల లక్ష్యంతో ముందుకు

### సమ్మిళిత వృద్ధికోసం దీర్ఘకాలిక చర్యలు: డిసిఎం భట్టి

7

# వందేమాతరం.. భారత్ వికాస మంత్రం

### స్వాతంత్ర్య ఉద్యమానికి ఆ గీతమే ప్రేరణ

### నేటి తరానికి అదే నిరంతర స్ఫూర్తి

### లోక్‌సభ ప్రత్యేక చర్చలో ప్రధాని మోడీ

### గీతాన్ని నెహ్రూ ముక్కలు చేశారని విమర్శ

### ఎమర్జెన్సీని చీకటి అధ్యాయమన్న ప్రధాని

### కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం

**ఆందోళనల మధ్యే కొనసాగిన ప్రధాని ప్రసంగం**



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** వందేమాతర మంత్రం స్వాతంత్ర్య సమరోత్సాహ సమయంలో యావత్ దేశ ప్రజలకు శక్తిని, ప్రేరణను ఇచ్చింది. వందేమాతరం కేవలం రాజకీయ స్వేచ్ఛ కోసం జపించిన మంత్రం కాదని, భరత మాతను వలసవాద అవశేషాల నుంచి విముక్తి చేయడానికి రూపొందించిన పవిత్ర యుద్ధ నినాదమని ప్రధాని మోడీ అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల ఉత్సవాలపై లోక్‌సభలో ప్రధాని మోడీ ప్రత్యేక చర్చ ప్రారంభించిన ఆయన, ఏడాది పొడవునా వందేమాతరం వేడుకలు జరుపుకొంటున్నట్లు వివరించారు. ఇవాళ్టి చర్చలు భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయన్న >>2



### ఐఎఎస్ ఆమ్రపాలికి

## హైకోర్టులో చుక్కెదురు

### క్యాట్ ఉత్తర్వులపై స్టే

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్8:** ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి తెలంగాణహైకోర్టులో చుక్కెదురైంది. ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్నత న్యాయస్థానం స్టే విధించింది. ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ అక్టోబర్‌లో కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపీటీ) ఉత్తర్వులు జారీ చేసింది. దాన్ని ఆమె క్యాట్‌లో సవాల్ చేయగా ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఆదేశాలు జారీచేసింది. ఆ ఉత్తర్వులను డీవోపీటీ మళ్లీ హైకోర్టులో >>2

## రూ.827 కోట్లు రిఫండ్

### ఖచ్చితమైన కారణాలు ఇప్పుడే చెప్పలేం: ఇండిగో

**అంతర్గత సమస్యలతోనే సంక్షోభం: కేంద్రమంత్రి రామ్మోహన్**




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఇండిగో విమానాల టికెట్ల రీఫండ్‌కు సంబంధించి కేంద్ర విమానయాన మంత్రిత్వ శాఖ కీలక వివరాలు వెల్లడించింది. సంక్షోభం కారణంగా రద్దైన, ఆలస్యమైన విమానాల టికెట్ల రిఫండ్‌కు సంబంధించి ఇప్పటి వరకూ రూ.827 కోట్లను ఇండిగో చెల్లించినట్లు ప్రకటించింది. రెండు వారాల్లోనే ఈ మొత్తం రిఫండ్ చేసినట్లు తెలిపింది. నవంబర్ 21 నుంచి డిసెంబర్ 7 మధ్య రెండు వారాల్లో మొత్తం 9,55,591 టికెట్ల రద్దకు సంబంధించి రూ.827 కోట్లను తిరిగి చెల్లించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 7 మధ్య ఆరు లక్షల టిక్కెట్ల రద్దుకు సంబంధించి రూ.569 కోట్లను తిరిగి రీఫండ్ చేసినట్లు తెలిపాయి. 9,000 బ్యాగుల్లో ప్రభావిత ప్రయాణికులకు ఇప్పటి వరకూ 4,500 సామగ్రిని ఇండిగో >>2

## శీతాకాల విడిది కోసం 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దక్షిణాది శీతాకాల విడిది ఖరారైంది. ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము విడిది చేయనున్నారు. సాంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరంలో డిసెంబర్ నెలలో శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్‌లో బస >>2

మీ పాత బ్యాంక్ అకౌంట్స్‌లో ఉన్న డబ్బుని మర్చిపోయారా?



మీ సొమ్ముని తిరిగి పొందడానికి ఆర్‌బిఐ మీకు సహాయపడుతుంది.
మీ బ్యాంకులో ఉన్న (2 సంవత్సరాలకు పైగా మరియు 10 సంవత్సరాల వరకు నిష్క్రియంగా ఉన్న) ఉపయోగంలో లేని ఖాతాలలోని డబ్బు / క్లెయిమ్ చేయని డిపాజిట్లు (10 సంవత్సరాలకు పైగా) ఆర్‌బిఐ యొక్క డిఇఏ ఫండ్‌కి బదిలీ చేయబడుతుంది. మీరు లేదా మీ చట్టపరమైన వారసులు ఎప్పుడైనా దాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు.

మీ డబ్బును క్లెయిమ్ చేసుకోవడానికి 3 సులభమైన విధానాలు
1. మీ రెగ్యులర్ బ్రాంచ్ కాకపోయినా, ఏదైనా మీ బ్యాంక్ బ్రాంచ్‌ని సంప్రదించండి.
2. కెవైసి పత్రాలతో (ఆధార్, పాస్‌పోర్ట్, ఓటరు ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్స్) ఫారమ్‌ను సమర్పించండి.
3. ధృవీకరణ తర్వాత మీ డబ్బును వడ్డీతో సహా స్వీకరించండి.

మీ క్లెయిమ్ చేయని డిపాజిట్లను కనుగొనడానికి
మీ బ్యాంక్ వెబ్‌సైట్‌లో వెతకండి లేదా ప్రస్తుతం 30 బ్యాంకులను కలిగి ఉన్న ఆర్‌బిఐ యొక్క UDGAM పోర్టల్ (https://udgam.rbi.org.in) లో చూడండి.




మరిన్ని వివరాల కోసం, https://rbikehtahai.rbi.org.inని సందర్శించండి
అభిప్రాయం కోసం, rbikehtahai@rbi.org.inకు వ్రాయండి.
క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి
అధికారిక వాట్సాప్ నం. 9999041935
ప్రజా హితార్థం జారీ చేయబడింది
भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA
www.rbi.org.in



ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన గవర్నర్ జిష్ణుదేవ్‌కు స్వాగతం పలుకున్న సిఎం



సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్, డిసిఎం భట్టి, సినీనటుడు నాగార్జున



సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రులు తుమ్మల, దామోదర తదితరులు

# కొత్త విజన్‌తో తెలంగాణ రైజింగ్

>> అక్కడకి చేరుకుని స్టాళ్లను పరిశీలించారు. వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఈ రెండు రోజుల సదస్సులో వివరిస్తున్నారు.వికసిత్ భారత్ దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తెలిపారు. నిర్ణీత లక్ష్యాలు నిర్దేశించుకుని తెలంగాణ ముందుకెళ్తోందని అన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది లక్ష్యమన్న గవర్నర్, మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని గుర్తు చేశారు. తమది స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వమని పేర్కొన్నారు.

ఆవిష్కరణల్లో తెలంగాణ అన్ని రాష్ట్రాల కంటే ముందుందని తెలిపారు. విమానాశ్రయాలు, రైల్వేలు, రోడ్ల విస్తరణ దిశగా చర్యలు చేపట్టామని వివరించారు. తర్వాత సిఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని తెలిపారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేది తమ ఆశయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకున్నదని గుర్తు చేశారు. జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతం ఉండాలనేది తమ ఆశయమని చెప్పారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తున్నామని, లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం తమకుందని, అందరి సహకారంతో తాము లక్ష్యాన్ని అందుకుంటామని ఆయన వివరించారు.

దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించి భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ వేశారు. మేం కూడా తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలనుకున్నాంమని తెలిపారు. ఇందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాతల నుంచి ఎంతో స్ఫూర్తిని పొందామన్నారు.తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు. 2014లో, సోనియా గాంధీ, ఆనాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పాటు కల సాకారమైందన్నారు. భారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న 2047 నాటికి మనమేం సాధించగమో చెప్పాలని నిపుణులను కోరా ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందన్నారు.. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం.. ప్రజల మద్దతు కోరుతాం. భవిష్యత్తు కోసం మన కలలను నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామని చెప్పారు. అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు. ఈ విజన్ రూపొందించడంలో సహాయపడిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు ఇక్కడకు రావడం మన అదృష్టంగా భావిస్తున్నాం. వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులు, నిపుణులకు ధన్యవాదాలు ప్రకటించారు. ఈ సమ్మిట్‌లో సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం.తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయి. మంచి సానుకూల వాతావరణం ఉందని వివరించారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించామన్నారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9 జనాభా కలిగి ఉంది. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5శాతం వాటాను అందిస్తున్నాం.2047 నాటికి భారతదేశ బిడిశిలో 10 వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది మా లక్ష్యమని తెలిపారు.. సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం... ఇలా తెలంగాణను స్పష్టమైన 3 భాగాలుగా విభజించామన్నారు.. మూడు భాగాలుగా విభజించి ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశించుకున్న రాష్ట్రాల్లో దేశంలోనే తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం.ఇందుకోసం క్యూర్, ప్యూర్, రేర్ మోడల్స్ నిర్ధేశించాం.కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (సియు ఆర్ఇ) పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (పియుఆర్ఇ)రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (ఆర్ఏఆర్ఈ) అని వివరిం చారు. ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి ప్రస్తావించదలచుకున్నా. గ్వాంగ్‌డాంగ్ ఆర్థిక వ్యవస్థ చైనాలోని ఏ ప్రావిన్స్‌కైనా అతి పెద్దది. 20 సంవత్సరాల్లో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులను, వృద్ధి రేటును సాధించారు.తెలంగాణలో కూడా మేము అదే నమూనాను అనుసరించాలని భావిస్తు న్నామని వివరించారు.చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి మేమెంతో ప్రేరణ పొందాం. ఇప్పుడు మేం ఆ దేశాలతో పోటీ పడాలనుకుంటున్నామని పేర్కొన్నారు. మా ఈ తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, మాకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షి స్తూ మీఅందరినీ ఆహ్వానించామని పేర్కొన్నారు..ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు... కానీ ఆ విజన్ ను సాధించగలం. ఈ విషయంలో మా టీమ్ కు నేను చెప్పేదొక్కటే.: కష్టంగా ఉంటే, వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తా అని చెప్పారు. ఇవాళ నేను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నా. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక..ఇవాళ మీరందరూ మాతో చేరారు. ఈ ప్రయాణంలో భాగస్వాములు గా ఉండాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు..మీ అందరి మద్ద తుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా నమ్ముతున్నా. చివరగా... తెలంగాణ రైజింగ్ నిరం తర ప్రక్రియ. కమ్ అండ్ జాయిన్ ది రైజ్ అని ప్రసంగాన్ని ముగించారు.

# ఒక్క రోజే 4లక్షల కోట్లు

>> ఇంకా పెద్ద సంఖ్యలో ప్రముఖులు తరలి వస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహిస్తున్న ఈ సమిట్ లో అంచనా కు మించి తెలంగాణ ప్రభుత్వం వివిధ కంపెనీలు, సంస్థలతో ఎంవోయులు చేసుకుంది. సోమవారం ఒక్క రోజే రూ.4 లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలను రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో తొలి రోజు భారీగా ఎంఓయులు కుదిరాయి. ఒక్క పవర్ సెక్టార్ లోనే రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంఓయూ కుదిరింది. ఈ ఓ కీలక ఒప్పందం కుదిరింది. ఫ్యూచర్‌సిటీలో కొత్త జూ పార్క్ ఏర్పాటుకు గుజరాత్‌లోని వన్యప్రాణుల పునరావస కేంద్రం వంతారా యాజమాన్యం ముందుకొచ్చింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో వంతారా బృందం ఎంవోయూ కుదుర్చుకుంది. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళవారం ఐటీ,తెలంగాణ ఐటీ ఎంటర్‌టైన్‌మెంట్), వినోదం సెక్టార్ లో కూడా తెలంగాణ ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. తొలి రోజు డీప్ టెక్నాలజీ,గ్రీన్ ఎనర్జీ,ఏరోస్పేస్ తదితర రంగాల్లో వివిధ కంపెనీలతో రూ.1 లక్ష 8వేల 850 కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75వేల ఒట్లు, గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.27వేల కోట్లు,పునరుత్పాదక రంగంలో రూ.39,700 కోట్లు, ఏరోస్పేస్,డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్లు, ఏవియేషన్ రంగంలో జిఎంఆర్ గ్రూప్‌తో రూ.15వేల కోట్లు, తయారీ రంగంలో 13,500 కోట్లు,ఉక్కు రంగంలో రూ.7వేల కోట్లు,టెక్స్‌టైల్ రంగంలో రూ.4వేల కోట్ల మేర ఒప్పందాలు కుదిరినట్ల ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం జరిగిన సమ్మిట్ కు రెండు వందల మంది విదేశీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సమ్మిట్ కు దేశ ,విదేశాల నుంచి నాలుగు వేల మంది హాజరవుతారని అంచనా.

**వివిధ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో సిఎం విడివిడిగా చర్చలు**

కాగా, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి వివిధ రంగాల నిపుణులు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులతో విడివిడిగా చర్చలు జరిపారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థితో, బాలల హక్కులు, విద్య, యువత సాధికారత అంశాలపై చర్చించారు. కొరియా ప్రతినిధులతో సమావేశమై, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ట్రంప్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు, అమెజాన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు.అమెజాన్ సంస్థ తెలంగాణలో లాజిస్టిక్స్, రిటైల్ రంగాల్లో విస్తరణపై ఆసక్తి చూపింది. ఐక్యా సంస్థ ప్రతినిధులతో సమావేశమై, టెక్స్టైల్, ఫర్నిచర్ తయారీ రంగాల్లో ఎంఎస్‌ఎంఈ భాగస్వామ్యంపై చర్చించారు. వియత్నాంకు చెందిన ప్రముఖ సంస్థ విన్‌గ్రూప్ ప్రతినిధులతో సమావేశమై, ఎలక్ట్రిక్ వాహనాలు, హెల్త్‌కేర్ రంగాల్లో పెట్టుబడులపై చర్చించారు. ఎలక్ట్రానిక్స్ రంగ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఫ్యూచర్ సిటీలో ఎలక్ట్రానిక్స్ మాన్యుఫాక్చరింగ్ హబ్ స్థాపనపై చర్చించారు. ఎస్ఐడిబిఐ, వరల్డ్ బ్యాంక్, వెస్టన్ యూనియన్ ప్రతినిధులతో సమావేశమై, స్టార్టప్ ఫండింగ్, ఎంఎస్‌ఎంఈ ఫైనాన్స్ అంశాలపై చర్చించారు. మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్, వేర్‌హౌజింగ్ రంగ ప్రతినిధులతో భేటీ అయ్యారు.యూనివర్సిటీ ఆఫ్ లండన్‌తో ఉన్నత విద్యా భాగస్వామ్య ఎంఓయు కుదిరింది. వంతార కన్జర్వేటరీ ప్రాజెక్ట్‌పై ఎంఓయు సంతకాలు జరిగాయి. చివరగా ఆసియాన్ దేశాల రాయబారులు, వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు.

# హైకోర్టులో చుక్కెదురు

>> అప్పీల్ చేయగా విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి రాష్ట్ర విభజన నేపథ్యంలో తనను ఏపీ పర్యాటక క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. ఆమెను ఏపీ క్యాడర్‌కు పంపడంతో అక్కడ జాయిన్ అయి విధులు నిర్వహిస్తూనే క్యాట్‌ను ఆశ్రయించారు. ఆ సమయంలో ఆమ్రపాలి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ఎండీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమ్రపాలి పిటిషన్‌పై క్యాట్ జ్యుడిషియల్ సభ్యురాలు లతా బస్వరాజ్ పట్టే, పరిపాలనా సభ్యురాలు వరుణ్ సింధు కుల్ కౌముదిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.ప్రత్యూష్ సిన్హా కమిటీ మార్గదర్శ కాలను కొంతమంది అధికారులపై కఠినంగా, మరికొంతమందిపై సడలింపులు ఇస్తూ పక్షపాతం చూపడాన్ని క్యాట్ తప్పుబట్టింది. ప్రత్యూష్ సిన్హా కమిటీ మార్గదర్శకాలు లోపభూయిష్టంగా ఉన్నాయని, అందులో పరస్పర బదిలీకి ఒక్కొక్కరికి ఒక్కోలా అమలు చేయడం సరికాదన్న ఆమ్రపాలి వాదనతో క్యాట్ ధర్మాసనం ఏకీభవించింది. ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ కేంద్రం జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేస్తూ ఆమెను తెలంగాణకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జూన్ నెలలో ఆదేశాలు వెలువడ్డాయి.కానీ ఈ ఉత్తర్వులపై డీవోపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం(హైకోర్టు) క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరఫు న్యాయవాదికి ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను 6 వారాలకు వాయిదా వేసింది.

# రూ.827 కోట్లు రిఫండ్

>> తిరిగి ఇచ్చినట్లు పేర్కొన్నాయి. రాబోయే 36 గంటల్లో బ్యాలెన్స్ బ్యాగులను డెలివరీ చేయడమే లక్ష్యంగా ఉన్నట్లు ఎయిర్‌లైన్స్ వర్గాలు వెల్లడించాయి. విమానసర్వీసుల అంతరా యంపూ వివరణ ఇవ్వాలని డిజిసిఎ జారీచేసిన షోకాజ్‌నోటీసులకు ఇండిగోస్పందించింది. తాముచేసిన పొరపాటుకు క్షమాపణలుచెపుతున్నామని వివరించింది. ఖచ్చితమైన కారణాలు గుర్తించేందుకు మరికొంత సమయం కావాలనికోరింది. కొన్ని ప్రాథమిక కారణాలను అదిస్తున్నట్లు డిజిసిఎకు వివరించింది. సిఇఒ, సిఓఒ సంతకాలతో కూడిన వివరణ సోమవారం డిజిసిఎకు అందించింది. పరిస్థితి సంక్లిష్టత, కార్యకలాపాలను విస్తరించిన దృష్ట్యా కచ్చితమైన కారణాలను స్పష్టంగా చెప్పలేమని తెలిపింద.ఇ మూల కారణాలు విశ్లేషించేందుకు తమకు మరింత గడువుకావాలని కోరింది. మాన్యువల్‌లో షోకాజ్ నోటీసుకు 15 రోజుల గడువు ఉందని గుర్తుచేసింది. ఆర్‌సిఎ పూర్తి అయిన వెంటనే వివరాలు అందచేస్తామని ఇండిగో తెలిపింది.

అంతర్గత సమస్యలతోనే ఈ ఇండిగో సంక్షోభం తలెత్తినట్లు కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయు డు చెప్పారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ఎంపీ ప్రమోద్ తివారీ లేవనెత్తిన ప్రశ్నకు రామ్మోహన్ నాయుడు సమాధానమిచ్చారు. ఇండిగో సంక్షోభాన్ని తేలిగ్గా తీసుకోవడం లేదు. దీనిపై ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించాం. పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకున్నాం. సమస్య పరిష్కారానికి వెంటనే అప్రమత్తం చేశాం. ఇండిగో సంక్షోభానికి దాని సిబ్బంది రోస్టరింగ్, అంతర్గత ప్రణాళిక వ్యవస్థలోని సమస్యలే కారణం. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ నియమాలతో ఎలాంటి సమస్యలూ లేవు. అందరితో చర్చించాకే ఎఫ్‌డీటీఎల్ నిబంధనలను రూపొందించాం. నెల వరకూ సజావుగానే విమాన సర్వీసులు నడిచాయి.

ఈనెల 1న జరిగిన సమావేశంలోనూ ఇండిగో ఎలాంటి సమస్యనూ లేవనెత్తలేదు. మూడవ తేదీనుంచే సమస్య మొదలైంది. ఇండిగో విమానాల రద్దు, ఆలస్యం కారణంగా లక్షలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## వారం - వర్జ్యం

09-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
పంచమి మ.2.35,
ఆశ్లేష రా.2.26, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : మ.2.37-4.14
దు.ఉ.8.40-9.25, 2) రా.10.04-10.49
శుభసమయం : ఉ.10.15-11.00
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. అనుకున్న పనులలో విజయం సాధిస్తారు.భూ వివాదాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు. ఉద్యోగులకు పదోన్నతలు.

**మిథునం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. తనఖాలు విడిపిస్తారు. వివాహాది కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** కొత్త ఋణాలు చేస్తారు. పాత ఋణాలు తీరుస్తారు. ఇంటా బయట అనుకూలంగా ఉంటుంది. ధన లాభం.

**సింహం:** స్వజనుల వలన కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.నూతన విద్యావకాశాలు లభిస్తాయి.

**కన్య:** ఎవ్వరినీ ఎదిరించకుండా సర్దుకు పోవటానికే ప్రయత్నించండి. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది.

**తుల :** వృత్తి ఉద్యోగ వ్యాపార విద్యారంగంలో ఫలితాలు సానుకూలంగానే ఉంటాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:** మన పని మనం చేసుకుపోతే ఏనాటికయినా అనుకూల ఫలితాలు వస్తాయని భావిస్తారు. విదేశీయాన అవకాశాలు కలిసివస్తాయి.

**ధనుస్సు:** ఇష్టం లేకపోయినా తాత్కాలి ప్రయోజనాల కొరకు కొందరితో కలసి పనిచేయక తప్పనిసరి పరిస్థితులు ఏర్పడుతాయి.

**మకరం:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకు కలిగించవచ్చును. కుటుంబ సమస్యలు ఎదురౌతాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడుతాయి.

**కుంభం:** పట్టుదలతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. ఆలోచనలు మాత్రం స్థిరంగా వుండవు.వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం :** కొత్త వస్త్రాలు, గృహం, స్థలం కొనుగోలు యత్నాలు వాయిదా వేస్తారు. రుణ వత్తిడులు ఉంటాయి. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# భారత్ వికాస మంత్రం

>> ప్రధాని, స్వాతంత్ర్య ఉద్యమానికి శక్తి, ప్రేరణను ఇచ్చిన వందేమాతరం 150 ఏళ్ల వేడుకల్లో మనం భాగం కావడం గర్వకారణమన్నారు. బ్రిటిస్ అణచివేతకు వ్యతిరేకంగా ఒక శిలలాగా నిలిచి తరతరాలుగా ఐక్యతను ప్రేరేపించే శ్లోకంగా ఆయన అభివర్ణించారు. వందేమాతరం.. ఆజాద్ భారత్‌కు విజన్‌గా మారిందని వెల్లడించారు. వందేమాతర గేయం శత్రువుల చెవుల్లో మారుమోగిందని అన్నారు. జననీ జన్మభూమిశ్చ అన్న రాముడి మాటలకు మరోరూపం వందేమాతరం అంటూ భావోద్వేగానికి గురయ్యారు. జ్ఞానం, సమృద్ధికి భారత్ మారుపేరని ప్రధాని మోడీ అన్నారు. 1875లో బంకిం చంద్ర చటోపాధ్యాయ రాసిన ఈ పాట ప్రయాణాన్ని స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్ర, వందేమాతరం దేశాన్ని ఐక్యంగా బంధించే భావోద్వేగ ప్రవాహంగా మారిందని మోడీ వివరించారు.


**కాంగ్రెస్‌పైనా, నెహ్రూపైనా ఆరోపణలు**

వందేమాతర జాతీయ గీతంపైనా కాంగ్రెస్, జవహర్ లాల్ నెహ్రూ దాడి చేశారని మోడీ ఆరోపించారు. వందేమాతరం ముస్లింలను రెచ్చగొట్టేలా ఉందని జవహర్ లాల్ నెహ్రూ భావించారని ప్రధాని అన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వైఖరిని తప్పుపట్టారు. జాతీయ గేయం వందేమాతరాన్ని కాంగ్రెస్ ముక్కలు ముక్కలు చేసిందని, ఎందుకంటే ముస్లింలను రెచ్చగొడుతుందన్న ఉద్దేశంతో ఆ గేయాన్ని ముక్కలు చేశారని మోడీ అన్నారు. ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అటు అధికార పార్టీ సభ్యులు సిగ్గు సిగ్గు అంటూ అరిచారు. ఆందోళనల మధ్య ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. కానీ కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ ఆ ఉద్యమాన్ని వ్యతిరేకించలేదని, బదులుగా వందేమాతరం గీతాన్ని ముక్కలు చేశారని ఆరోపించారు. వందేమాతరం గేయంలో తొలి రెండు చరణాలు మాత్రమే వాడాలని 1937లో జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ డిసైడ్ చేసింది. గేయంలో ఉన్న హిందూ దేవతల ప్రస్తావన ముస్లింలకు నచ్చడం లేదని, అందుకే పూర్తి గేయాన్ని వాడవద్దు అని అప్పట్లో నెహ్రూ పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఇది నేటి తరం అర్థం చేసుకోవాలన్నారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోడీ గుర్తుచేశారు. ప్రధాని ప్రసంగంలో బంకిమ్ గురించి ప్రస్తావిస్తూ.. బంకిమ్ దా అని మోడీ అనగా, బెంగాలీ ప్రఖ్యాత కవి, కంపోజర్‌ను బంకిమ్ దా అని పిలవడాన్ని.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ తప్పుపట్టారు. బంకిమ్‌ను దాతో సంబోధించడాన్ని ఆయన వ్యతిరేకించారు. దా అంటే బెంగాలీలు దాదా అని అంటే సోదరులను, స్నేహితులను సంబోధించేందుకు ఆ పదాన్ని వాడుతుంటారు. ప్రధాని మోడీ తన ప్రసంగంలో బంకిమ్ దా అనడడం అగౌరవపరచడమే అవుతుందని, బంకిమ్ దా అనడం కాదు, బంకిమ్ బాబు అని పిలవాలని తృణమూల్ ఎంపి సూచించారు. ఎంపి సౌగత్‌రాయ్ చేసిన సూచనకు ప్రధాని మోడీ తక్షణమే స్పందించారు. సరే బంకిమ్ బాబు అని పిలుస్తానని, థ్యాంకూ.. మీ మనోభావాలను గౌరవిస్తానని ప్రధాని మోడీ అన్నారు. ఆ తర్వాత తన ప్రసంగంలో టిఎంసి ఎంపిపై వ్యంగ్యాస్త్రం వేశారు. మిమ్మల్ని దాదా అని పిలవవచ్చా అని అన్నారు. దీనికేమైనా అభ్యంతరాలు ఉన్నాయా అని ప్రధాని అన్నారు.

# బెంగళూరుతో హైదరాబాద్ పోటీ

## గ్లోబల్ సమ్మిట్‌లో కర్ణాటక డి.సిఎం డికె శివకుమార్

**హైదరాబాద్, ప్రభాతవార్త, డిసెంబరు 8** అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. రెండు మహానగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని అన్నారు. భవిష్యత్ తరానికి ఏం కావాలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసిందని ప్రశంసించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో డికె శివకుమార్ పాలొనగని ప్రసంగించారు. దేశీయ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం వాటా కలిగి ఉండగా, చిన్న రాష్ట్రమైనప్పటికీ



తెలంగాణ కూడా గొప్ప వాటాను కలిగి ఉందన్నారు. బెంగళూరు, హైదరాబాద్ మహానగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయన్నారు. తెలంగాణలోని భవిష్యత్ తరానికి ఏం కావాలో ప్రభుత్వం ఆలోచన చేసిందని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం, దక్షిణ భారతదేశ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం కూడా గణనీయమైన వాటాను కలిగి ఉందని అన్నారు. కాలిఫోర్నియా వంటి ప్రపంచస్థాయి నగరాల్లో 13 లక్షల మంది భారతీయ ఇంజినీర్లు పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డికి డికె శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మరింత దృఢంగా నిలదొక్కుకోవాలన్న ఉద్దేశంతో తాను ఈ సదస్సుకు వచ్చానని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కార్యక్రమాలను దగ్గరగా చూడాలనే ఉద్దేశంతో అసెంబ్లీకి వెళ్లకుండా ఈ రోజు గ్లోబల్ సమ్మిట్‌కి హాజరైనట్టు తెలిపారు. ఐటీ కంపెనీలకు బెంగళూరు, హైదరాబాద్ గమ్యస్థానంగా ఉన్నాయన్నారు. తెలంగాణ, బెంగళూరుకు కేంద్రం మరింత సహకారం అందిస్తుందని ఆశిస్తున్నామన్నారు. రెండేళ్ల ప్రజా ప్రభుత్వ పాలన విజయవంతంగా పూర్తి చేసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించారు.

# 17న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

>> చేస్తారు. ఈ మేరకు ఈ సంవత్సరం కూడా షెడ్యూల్‌ను కొనసాగిస్తున్నారు. ఈ ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి పలు ముఖ్య కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్ 21న రాష్ట్రపతి వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశం అవుతారు.ఈ సమావేశం అనంతరం నిర్వహించే తేనీటి విందులో ఆమె పాల్గొంటారు. చివరగా, డిసెంబర్ 22న ఉదయం ఆమె హైదరాబాద్. నుంచి తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

# సిఎంకు హాయ్ చెప్పిన రోబో..

>> సమ్మిట్‌కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా రోబో హాయ్ అంటూ పలకరించింది. తిరిగి ముఖ్యమంత్రి కూడా రోబోకు హాయ్ చెబుతూ ముందుకు సాగారు. గ్లోబల్ సమ్మిట్‌లో ఈ రోబో అందరినీ ఆకట్టుకుంటోంది.అలాగే గ్లోబల్ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం పరిశీలించారు. ముఖ్యమంత్రితో సినీ నటుడు నాగార్జున కూడా ఉన్నారు. గ్లోబల్ సమ్మిట్ ఆరంభ వేడుకలకు వివిధ రంగాలకు చెందిన దేశ, విదేశాల ప్రముఖులు హాజరయ్యారు. తెలంగాణ రైజింగ్‌పై ఇంగ్లీష్‌లో ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌ను వేదికపై ప్రదర్శించారు.

# వంతారా తరహాలో సరికొత్త జూపార్కు

## రిలయన్స్‌తో సర్కారు ఒప్పందం

**హైదరాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్ సిటీలో సరికొత్త జూపార్క్ ఏర్పాటు కానుంది. గుజరాత్‌లోని వంతారాలో వున్నట్లుగా అధునాతన సౌకర్యాలతో కొత్తగా జూపార్క్ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు రావడంతో పాటు సర్కారుతో ఒప్పందం కుదుర్చుకుంది. శివార్లలోని కందుకూరులో సోమవారం మొదలైన గ్లోబల్ సమ్మిట్‌లో ఈ ఒప్పందం జరిగింది. ఫ్యూచర్ సిటీ లో కొత్త జూపార్క్ ఏర్పాటయితే హైదరాబాద్ నగరంతో ఆరు దశాబ్దాలకు పైగా అనుబంధం వున్న పాతబస్తీలోని నెహ్రూ జూపార్క్‌ను మూసి వేసి అందులోని జంతువులను, పక్షులను కొత్త జూపార్క్‌కు తరలించే వీలుంది. పాతబస్తీలో ఇప్పుడున్న జూపార్క్ 380 ఎకరాలలో మీర్ ఆలం చెరువు కు దిగువన వుండగా పదుల సంఖ్యలో పులులు, సింహాలు, చిరుతలు, చింపాంజీలు, ఏనుగులు. పాములు, వందల సంఖ్యలో దేశ, విదేశీ పక్షులు వున్నాయి. అయితే కొన్నేళ్లుగా కాలుష్యం కారణంగా జూపార్క్‌లోని జంతువులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నాయి. జూపార్క్ చుట్టూ వున్న పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యంతో పాటు మీర్ ఆలం జలాశయం పూర్తిగా కలుషితమవడం ఇక్కడి జంతువులు, పక్షులకు సంకటంగా మారింది. జంతువులు, పక్షులకు తాగేందుకు బయటి నుంచి నీటిని తరలిస్తు న్నా రోజువారి అవసరాలకు భూగర్భ జలాలు వాడుతున్నారు. అయితే భూగర్భ జలాలు కూడా కలుషితమవడంతో జూపార్క్‌ను షాద్‌నగర్ వద్ద మరోచోటకు తరలించాలని సర్కారు చాలా కాలంగా యోచిస్తోంది. ఈ క్రమ ంలో ఫ్యూచర్ సిటీలో అధునాతన వసతులతో వంతారా తరహాలో జూపార్క్ ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ సంస్థ అధినేత ముఖేష్ అంబాని కు మారుడు వన్యప్రాణి ప్రేమికుడు అనంత్ అంబాని ముందుకు రావడంతో పాటు ఈ మేరకు గ్లోబల్ సమ్మిట్‌లో తమ సంస్థ రిలయన్స్ తరపున ఒప్పందం కూడా కుదుర్చుకున్నారు.

వంతారా తరహాలో ఫ్యూచర్ సిటీలో జూపార్క్ నిర్మాణానికి రిలయన్స్ సంస్థ ముందుకు రావడంతో త్వరలోనే ఇక్క సరికొత్త జూపార్క్ ఏర్పాటయ్యే వీలుంది. కాగా నెహ్రూ జూపార్క్‌కు 1959 అక్టోబర్‌లో శంకు స్థాపన జరగగా 1963లో ప్రారంభమయ్యింది. అంతకు ముందు జూబ్లీహాల్ ప్రాంగణంలో చిన్నపాటి జూపార్క్ వుండేది. జూపార్క్‌ను అప్పట్లో నయే బాగ్ ఏ ఆం (కొత్త మామిడి తోట)గా పిలిచేవారు. అయితే ఫ్యూచర్ సిటీ పూర్తి కాలుష్య రహితంగా నిర్మాణం అవుతుండడంతో ఇక్కడ ఏర్పా టయ్యే జూపార్క్‌లోని జంతువుల ఆరోగ్యం మరింత మెరుగ్గా వుండే వీలుందని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో పాటు కార్పొరేట్ వసతులు జంతువులకు లభించే వీలుందని వారంటున్నారు.

# హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మార్చాలి

## కేంద్రమంత్రి బండి సంజయ్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఓ ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని సంచలన ప్రతిపాదన చేశారు. ఇప్పటికే రావిర్యాల వద్ద నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డును కలుపుతున్న 100 మీటర్ల గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డుకు పద్మభూషణ్ రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించగా, అక్కడి ఇంటర్‌ఛేంజ్‌కు టాటా ఇంటర్‌ఛేంజ్ అని నామకరణం చేశారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన వ్యక్తులు, సంస్థల పేర్లను రోడ్లకు పెట్టడం వల్ల వారికి గౌరవం ఇచ్చినట్లు అవుతుందని, అదే సమయంలో నగరానికి అంతర్జాతీయంగా మరింత గుర్తింపు లభిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రతిపాదనపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. పేర్లు మార్చాలనే ఆసక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంటే, ముందుగా హైదరాబాద్ పేరును భాగ్యనగర్‌గా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రెండింగ్‌లో ఉన్నవారి పేర్లను రేవంత్ రెడ్డి పెడుతున్నారు అని ఎక్స్ వేదికగా విమర్శించారు.

# సహజీవనం చేస్తున్న మహిళను కత్తితో పొడిచి చంపిన వ్యక్తి

## భైంసాలో దారుణం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లా భైంసాలో దారుణం వెలుగు చూసింది. సోమవారం ఉదయం అందరు చూస్తుండగానే ఓ వ్య క్తి తనతో సహజీవనం చేస్తున్న మహిళను కత్తితో విచక్షణారహితంగా పొడిచి హత్య చేయడంతో పాటు పోలీసులు వచ్చే వరకు మృతదేహం పక్కనే టీ తాగుతూ కూర్చున్నాడు. స్థానికంగా సంచలనం రేపిన ఈ ఘటన వివరాలు ఇలావున్నాయి. భైంసా మండలం కుంసర గ్రామానికి చెందిన అశ్వి ని (30) అనే మహిళకు వివాహం అయి ఇద్దరు పిల్లలు వుండగా భర్తతో గొడవల కారణంగా విడాకులు తీసుకుని ఒంటరిగా భైంసాలోనే వుంటుంది. ఈ క్రమంలో భైంసాకు చెందిన నగేష్ అనే మరో వ్యక్తి పరిచయం కాగా అతనితో కొన్ని నెలలుగా సహ జీవనం చేస్తోంది. ఈ క్రమంలో జీవనోపా ధికోసం అంబేద్కర్‌నగర్‌లో గల సంతోషిమాత దేవాలయం వద్ద టీ స్టాల్‌ను నడుపుతున్న అశ్విని కొన్ని రోజులుగా మరో వ్యక్తితో సన్నిహితంగా వుం టున్నట్లు నగేష్ అనుమానించాడు. ఇదే విషయమై అశ్వినిని పలుమార్లు హెచ్చరించాడు. ఈ మాటలను ఆమె ఖాతరు చేయలేదు. దీంతో సోమ వారం ఉదయం అందరు చూస్తుండగానే నగేష్ కత్తితో టీ స్టాల్ వద్ద టీ కాస్తున్న అశ్వినిని విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ అశ్విని ఘటనాస్థలంలో కుప్పకూలిపోగా అక్కడ వున్న స్థాని కులు భయంతో పారి పోయారు. అయితే నగేష్ మాత్రం టీ తాగుతూ అక్కడే కూర్చున్నాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునే సరికే అశ్విని చని పోయింది. కాగా హత్యకు గురైన అశ్విని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం మార్చురీకి తరలించగా నిందితుడు నగేష్‌పై హత్య కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

# తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యం

## పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు




**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ పర్యాటకాన్ని విశ్వవ్యాప్తం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రెండు రోజులపాటు జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047లో భాగంగా మొదటి రోజు తెలంగాణ పర్యాటక రంగం ఏర్పాటు చేసిన స్టాల్‌ను మంత్రి జూపల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. తెలంగాణ పర్యాటక రంగాన్ని సరికొత్తగా ప్రపంచానికి పరిచయం చేస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రతినిధులను ఆకర్శించేలా తెలం గాణ పర్యాటక అందాలు, చారిత్రక ప్రదేశాల ఛాయచిత్రాలను డిజిటల్ స్ర్కీన్‌లో (కాగితపు రహిత పేపర్ లెస్) పర్యాటక శాఖ ప్రదర్శిం చింది. రాష్టంలో ఎక్కడెక్కడ ఏయే పర్యా టక ప్రాంతాలున్నాయో తెలుసుకునేలా టచ్ కియో స్కను ఏర్పాటు చేశారు. తెలంగాణ పర్యాటక ప్రాం తాలకు సంబంధించిన మీ జ్ఞానాన్ని పరీక్షించుకోవాలని, అద్భుతమైన బహుమ తుల ను గెలుచుకోవాలన్నారు. నూతన పర్యాటక విధా నం– 2025–2030తో పునరుత్తేజం వ చ్చిం దన్నారు. నూతన పర్యాటక పాలసీపై ఇన్వెస్టర్స్ ఆసక్తి చూపుతున్నారని, త్వరలోనే పర్యాటక రంగం మరింత పురోభివృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి క్రాంతి వల్లూరు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై విస్తృత ప్రచారం

## రైతుల్లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్యాన శాఖ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుపై రైతుల్లో అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. సాగుతో అధిక గడించవచ్చని ఉద్యానవన రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. అయిల్ పామ్ సాగుతో ప్రకృతి వైపరీత్యాల వలన ఎటువంటి నష్టం వాటిల్లదని పేర్కొంటున్నారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి రైతులకు వివరిస్తున్నారు. ఒక ఎకరం వరి పండించే నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ సాగు చేసుకోవచ్చు. ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14నెలల నుంచి 18 నెలల తర్వాత పూతకు వస్తాయి. మొదటి కోత నాటిన 36 నెలల తర్వాత ప్రారంభం అవుతుంది. అలాగే ఒక మొక్క ఖరీదు రూ.193 ఉండంగా రైతు రూ.20 చెల్లించి మొక్కను పొందవచ్చు. ఒక ఎకరానికి 57 మొక్కలు నాటాలి. డ్రిప్ ఇరిగేషన్ పైన రైతు యొక్క భూమిని బట్టి 80 శాతం, 90 శాతం, 100 శాతం సబ్సిడీ ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రైతులు డ్రిప్ కోసం జీఎస్టీ చెల్లిస్తే సరిపోతుంది. పెట్టుబడి సహాయం కింద ఒక ఎకరానికి అంతర పంటల నిర్వహణకు రూ.2100 చొప్పున మొత్తం ఎకరానికి రూ.4200 రైతుల ఖాతాలో జమ చేస్తారు. ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులకు 4 సంవత్సరాల వరకు పెట్టుబడి సాయం అందుతుంది. అంతేకాకుండా అయిల్ పామ్‌లో అంతర పంటలుగా కోకో, వక్క వంటివి నాటడం వల్ల 1 ఎకరంలో రూ.3 లక్షల నుంచి 4 లక్షల వరకు ఆదాయం పొందవచ్చని అధికారులు వివరిస్తున్నారు.

# ‘ఫీనిక్స్’ పక్షి స్ఫూర్తితోనే ‘తెలంగాణ రైజింగ్’కు శ్రీకారం

## ప్రతి అడుగు, ఆలోచన భావితరాల కోసమే..

## ఫ్యూచర్ సిటీలో ఎఐ యూనివర్సిటీ

## గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ‘ఫీనిక్స్’ పక్షి స్ఫూర్తితోనే ‘తెలంగాణ రైజింగ్’కు శ్రీకారం చుడతామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేలా దార్శనికతతో కూడిన అడుగులు వేస్తామన్నారు. ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047 ప్రారంభోత్స వంలో మంత్రి శ్రీధర్ బాబు భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు... చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా ‘రేపటి తెలంగాణ’ కోసమేనని వివరించారు. ‘ఫీనిక్స్’ పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్‌గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే “తెలంగాణ రైజింగ్“కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టైనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు “తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025“ అన్నారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభాలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ చిన్నదే అయినప్పటికీ దేశ జీడీపీలో మాత్రం 5 శాతం వాటాను కలిగి ఉందన్నారు.




2024–25 లో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.1 శాతం కాగా, జాతీయ సగటు 9.9 శాతంగా నమోదు అయ్యిందన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3.79 లక్షలు, జాతీయ సగటు కంటే 1.8 రేట్లు ఎక్కువ అని వివరించారు. రాష్ట్ర ఇండస్ట్రియల్, మాన్యుఫ్యాక్చరింగ్ ఎకానమీ వృద్ధి రేటు 7.6 శాతం కాగా, జాతీయ సగటు 6.6 శాతం మాత్రమే అన్నారు. రాష్ట్ర సేవల రంగం వృద్ధి రేటు 11.9 శాతంగా కాగా, అదే జాతీయ సగటు 10.7 శాతంగా ఉందన్నారు. రాష్ట్ర ఇండస్ట్రియల్ జీఎస్ వీఏ 12.6 శాతం వృద్ధి రేటుతో రూ.2.46 లక్షల కోట్ల నుంచి రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. మాన్యుఫ్యాక్చరింగ్, కన్ స్ట్రక్షన్, మైనింగ్, క్వారీయింగ్, ఎలెక్ట్రిసిటీ, గ్యాస్, వాటర్, ఇతర యుటిలిటీస్ లాంటి ఇండస్ట్రియల్ సబ్ సెక్టార్లలోనూ తెలంగాణ వృద్ధి రేటు జాతీయ సగటు కంటే ఎక్కువగా నమోదు కావడం తమ ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దేశంలోనే తొలి ఏఐ పవర్డ్ విలేజ్‌గా మారిన మంథని నియోజకవర్గంలోని ఒక మారుమూల గ్రామం “రేపటి తెలంగాణ“కు మార్గదర్శిగా నిలిచిందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ “వన్ బయో“, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో “తెలంగాణ“ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులకు మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానం పలికారు.

# రాష్ట్రంలో అనూహ్యంగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

## 12 జిల్లాల్లో సింగిల్ డిజిట్‌కు దిగజారిన వైనం

## సంగారెడ్డిలో అత్యల్పంగా 7.2, వికారాబాద్‌లో 7.8, ఆదిలాబాద్‌లో 7.9 డిగ్రీలు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలం గాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. ఒక్కరోజు లోనే అనూహ్యంగా పలు జిల్లాలలో నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. 12 జిల్లాలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవడంతో పాటు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. సంగా ొడ్డిలో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా వికారాబాద్‌లో 7.8, ఆదిలాబాద్ లో 7.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జోగుళాంబ గద్వాల్ జిల్లాలోనే అత ్యధికంగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. వచ్చే వారం రోజు ల్లో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే అవకాశం వుందని వా తావరణ శాఖ అ ధికారులు తెలిపారు. రాష్ట్రంలో చలి పులి వణికిస్తోంది.

శనివారంతో పోలిస్తే ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం 12 జిల్లాలలో ఉష్ణోగ్రతలు మరింత తగ్గాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి చలిగాలుల తీవ్రత పెరగడంతో పాటు హిమాలయాల నుంచి శీతలగాలుల ప్రభావం కారణంగా తెలంగాణలో చలి తీవ్రత పెరిగిందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల చాలాచోట్ల ప్రజలు చలి మంటలను ఆశ్రయించాల్సి వస్తోంది. గ్రామీణ ప్రాంతాలలో చలి ప్రభావం ఎక్కువగా వుంది. ఇదే సమయంలో పొగమంచు రహదారులను కమ్మేస్తుండడంతో వాహనదారులు రహదారులపై వెళ్లేందుకు ఇబ్బందులు ఎ ుడ ు త ు ు న ా ు ం ు ు . ఆదివారం రాత్రి ఆయా జిల్లాలలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలావున్నాయి. సంగారెడ్డిలలో శని వారం రాత్రి 11.1 డిగ్రీలుగా వున్న ఉష్ణోగ్రత ఆదివారం రాత్రి ఒక్కసారిగా 3.9 డిగ్రీలు తగ్గి 7.2 డిగ్రీలకు పడిపోయింది. వికారాబాద్‌లో శనివార ం రాత్రి 11.8 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి నాలుగు డిగ్రీలు తగ్గి 7.8 డిగ్రీలకు పడిపోయింది. ఆదిలాబాద్‌లో శనివారం రాత్రి ఎని మిది డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి 7.9 డిగ్రీలుగా వుంది. కామారెడ్డిలో శనివారం రాత్రి 11.2 డిగ్రీల ఉష్ణోగ్రత వుండగా ఆదివారం రాత్రి మూడు డిగ్రీలు తగ్గి 8.2 డిగ్రీలుగా వుంది.

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 9.1 డిగ్రీల నుంచి 8.2 డిగ్రీలకు, మెదక్‌లో 11.5 డిగ్రీల నుంచి 8.5 డిగ్రీలకు, నిజామాబాద్‌లో 11.3 నుంచి 8.4 డిగ్రీలకు, రంగారెడ్డి జిల్లాలో 12.2 డిగ్రీల నుంచి 8.4 డిగ్రీలకు, సిద్దిపేటలో 11.3 డిగ్రీల నుంచి 8.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నిర్మల్‌లో 10.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీలకు, సిరిసిల్లాలో 10.9 డిగ్రీల నుంచి 9.2 డిగ్రీ లకు, జగిత్యాలలో 11.4 డిగ్రీల నుంచి 9.9 డిగ్రీలకు, పెద్దపల్లిలో 11.8 డిగ్రీల నుంచి 10.1 డిగ్రీలకు, మేడ్చల్ 12.9 డిగ్రీల నుంచి 10.2 డి గ్రీలకు, భూపాల పల్లిలో 12.1 డిగ్రీల నుంచి 10.3 డిగ్రీలకు, భువనగిరిలో 13.2 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, మంచిర్యాలలో 11.4 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, కరీంనగర్ 12.2 డిగ్రీల నుంచి 10.4 డిగ్రీలకు, ములుగులో 12 డిగ్రీల నుంచి 10.5 డిగ్రీలకు, జనగాంలో 12.4 డిగ్రీల నుంచి 10.7 డిగ్రీలకు, హనుమకొండలో 12.1 డిగ్రీల నుంచి 11.2 డిగ్రీలకు, మహబూబ్‌నగర్‌లో 15.2 డిగ్రీల నుంచి 11.4 డిగ్రీలకు, వరంగల్ ్‌లో 12.5 డిగ్రీల నుంచి 11.7 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి.

నారాయణ్‌పేట్‌లో 14.3 డిగ్రీల నుంచి 11.8 డిగ్రీలకు, మహబూబాబాద్‌లో 13.1 డిగ్రీల నుంచి 11.8 డిగ్రీలకు, నాగర్‌కర్నూలులో 15.3 డిగ్రీల నుంచి 12 డిగ్రీలకు, కొత్తగూడెంలో 13.1 డిగ్రీల నుంచి 12.3 డిగ్రీలకు, నల్గొండలో 15.1 డిగ్రీల నుంచి 12.8 డిగ్రీలకు, హైదరా బాద్‌లో 13.8 డిగ్రీల నుంచి 13.1 డిగ్రీలకు, ఖమ్మంలో 14.5 డిగ్రీల నుంచి 13.3 డిగ్రీలకు, సూర్యాపేట్ లో 14.3 డిగ్రీల నుంచి 13.4 డిగ్రీలకు, వనపర్తిలో 17.4 డిగ్రీల నుంచి 13.6 డిగ్రీలకు, జోగుళాంబ గద్వాల్‌లో 17.8 నుంచి 14.7 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజులోనే గరిష్టంగా డిగ్రీ నుంచి 4 డిగ్రీలవరకు ఉష్ణోగ్రతలు పడిపోవడం గమనార్హం.

# గాంధీ ఆస్పత్రి పైనుంచి దూకి రోగి ఆత్మహత్య

**హైదరాబాద్ (సికిందరాబాద్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌గాంధీ ఆస్పత్రిలో విషాదం చోటుచేసుకుంది. చిలకలగూడ పోలీస్ స్టేషన్ ఎస్సై రాకేశ్ తెలిపిన వివరాల ప్రకా రం.. భువ నగిరి యాద గిరిగుట్ట వంగ పల్లి వాసి నరేం దర్ (37) డిసెంబరు 1న అప్పుల బాధ భరించ లేక పురుగుమందు



తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు గాంధీలో అడ్మిట్ చేశారు. ట్రీట్మెంట్ పొందుతున్న అతడు సోమవారం తెల్లవారు జామున 2గం.కు 3వ ఫ్లోర్లోని ఎమర్జెన్సీ బ్లాక్ ఏ.ఎం.సి వార్డు బాత్రూం కిటికీ నుంచి దూకాడు. పరీక్షించగా అతడు మృతిచెందాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాలివుడ్‌దర్శకుడు విక్రమ్‌భట్ దంపతుల అరెస్టు

**జైపూర్, డిసెంబరు 8:** ప్రముఖ బాలీవుడ్ ఫిల్మ్‌మేకర్ విక్రమ్ భట్, ఆయన భార్య శ్వేతాంబరి భట్‌ను రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. సుమారు రూ. 30 కోట్ల మోసం కేసుకు సంబంధించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఉదయ్‌పూర్‌కు చెందిన ఇందిరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ యజమాని డాక్టర్ అజయ్ ముర్దియా చేసిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. విక్రమ్ భట్ దంపతులను కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ట్రాన్సిట్ రిమాండ్ పొందిన తర్వాత వారిని ఉదయ్‌పూర్‌కు తరలించారు. ఈ



కేసులో ఆరుగురు నిందితులకు పోలీసులు గతంలోనే నోటీసులు జారీ చేసారు. డాక్టర్ అజయ్ ముర్దియా దివంగత భార్య జీవితంపై బయోపిక్ తీస్తామని విక్రమ్ భట్, ఆయన బృందం నమ్మించారని ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా రూ. 200 కోట్ల లాభాలు వస్తాయని చెప్పి, తన నుంచి రూ. 30 కోట్లు తీసుకుని మోసం చేశారని అజయ్ ముర్దియా ఆరోపించారు. ఈ మేరకు ఉదయ్ పూర్‌లోని భూపాల్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై విక్రమ్ భట్ స్పందించారు. మీడి యాతో మాట్లాడుతూ, తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్ తప్పుదారి పట్టించేలా ఉందని, అందులోని ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. పోలీసులను నమ్మించడానికి నకిలీ పత్రాలు సృష్టించి ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

విరాట్ అనే సినిమాను డాక్టర్ అజయ్ ముర్దియానే మధ్యలో ఆపేశారని, టెక్నీషియన్లకు ఇంకా రూ. 250 కోట్లు చెల్లించాల్సి ఉందని విక్రమ్ ఆరోపించారు. ఆ బకాయిలు ఎగ్గొట్టేందుకే ఈ ఎఫ్‌ఐఆర్ నమోదు చేయించారని ఆయన అన్నారు. తాను విచారణకు పూర్తిగా సహకరిస్తానని, తన వద్ద ఉన్న అన్ని ఆధారాలను పోలీసులకు చూపిస్తానని, అప్పుడు నిజానిజాలు బయటపడతాయని విక్రమ్ భట్ తెలిపారు

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో హైదరాబాద్‌కు ప్రపంచ గుర్తింపు

## గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న క్రెడాయ్ ప్రతినిధులు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌తో బ్రాండ్ హైదరాబాద్‌కు ప్రపంచ గుర్తింపు లభిస్తుందని భారత రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ సమాఖ్య (క్రెడాయ్) హైదరాబాద్ అభిప్రాయ పడింది. భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో క్రెడాయ్ ప్రతినిధులు పాల్గున్నారు. రెండు రోజుల జరగనున్న ఈ అంతర్జాతీయ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి ఒక కీలక మలుపుగా నిలిచి, 1,000 మందికి పైగా ప్రపంచ పెట్టుబడిదారులు, పరిశ్రమల ప్రముఖులను ఆకర్షిస్తుందన్నారు. ఇది తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగ భవిష్యత్‌పై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ తదుపరి వృద్ధి దశకు బలమైన పునాది వేయనుంది. ఈ సదస్సులో ప్రధాన ఆకర్షణగా నిలిచిన తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్పష్టమైన, మహత్తర రోడ్‌మ్యాప్‌ను ప్రతిపాదించింది. ఇందులో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్), పెరిఅర్బన్ రీజియన్ ఎకానమీ(ప్యూర్), రూరల్ అండ్ అగ్రి రీజియన్ ఎకానమీ(రేర్) అనే సమగ్ర





ఆర్థిక నమూనాను అమలు చేయనున్నారు. దీని ద్వారా హైదరాబాద్ కోర్ ప్రాంతంలో రద్దీ తగ్గడంతో పాటు సుస్థిర నివాస, వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త పెట్టుబడి కారిడార్లు అందుబాటులోకి వస్తాయని క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్. జయదీప్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కేవలం ఒక సమావేశం కాదని, ఇది ప్రభుత్వ దృఢ సంకల్పానికి స్పష్టమైన ప్రకటన అన్నారు. రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ రియల్ ఎస్టేట్ రంగానికి దీర్ఘకాలిక ప్రణాళికలకు అవసరమైన స్థిరత్వాన్ని, విశ్వాసాన్ని అందిస్తుందన్నారు. క్యూర్, ప్యూర్, రేర్‌లకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమ్మిళిత వృద్ధి సాధ్యమవుతుం దన్నారు. ఇది నగర కోర్‌కు బయటున్న ప్రాంతాల్లో గృహాలు, వాణిజ్య స్థలాలు, పారిశ్రామిక పార్కులపై బలమైన డిమాండ్‌ను సృష్టిస్తుందని... ఈ వ్యూహాత్మక దృష్టికోణం తెలంగాణకు ప్రపంచ పెట్టుబడులను ఆకర్షిస్తోందన్నారు. ఇటీవల జీహెచ్‌ఎంసి, హెచ్ఎండీఏ నిర్వహించిన ప్రైమ్ భూముల వేలంపాటల్లో రికార్డు ధరలు పలకడం పెట్టుబడిదారుల విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఇది హైదరాబాద్ తదుపరి వృద్ధికి బాటలు వేస్తుందన్నారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
కలెక్టర్/స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

ఫారం-VII
రూఢీ ప్రకటన
(చట్టం 2013/30-లోని సెక్షన్ 19 (1)ని సబ్ రూల్ (1)-రూల్ 25 ప్రకారం)

G1/1277/2024 తేది: 26.11.2025
ఫైల్ నం. B/101/2024 తేది: .11.2025

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరచిన చందనపల్లి గ్రామము నల్లగొండ మండలం, నల్లగొండ జిల్లాలో విస్తీర్ణం 5789 చదరపు గజముల భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కొరకు అవసరము అయియున్నదని భావించబడినది.

కావున ఇట్టి రూఢీ ప్రకటన చందనపల్లి గ్రామము నల్లగొండ మండలము నల్గొండ జిల్లాలో విస్తీర్ణం 5789 చదరపు గజముల భూమి ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిమిత్తం అవసరమైనందున ఈ క్రింద చూపిన విధంగా భూసేకరణ నిమిత్తం జారీ చేయడమైనది.

గ్రామము : చందనపల్లి మండలము : నల్లగొండ

| క్ర.సం. | సర్వే నెం. | ప్రైవేట్/పట్టా/ఇనాం | భూమి స్వభావము | విస్తీర్ణం | పట్టాదారు పేరు / తండ్రి పేరు | హద్దులు ఉ | ద | తూ | ప | భూమిపై చెట్లు & నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 273 | పట్టా | మెట్ట | 272<br>35<br><br>35<br>787<br>37<br><br>94<br>187<br>93<br>93<br>200<br>117<br>66<br>198<br>105<br>105<br>105<br>105<br>566<br>44<br>44<br>110<br>80<br>121<br>322<br>352 | కొదురల రాములు తండ్రి మారయ్య<br>తంతేపల్లి బుచ్చి రాములు<br>తండ్రి ముత్తయ్య<br>తంతేపల్లి లక్ష్మం తండ్రి తిరుపతయ్య<br>భూపతి సత్యం తండ్రి సర్వయ్య<br>కందుకూరి పెద్ద నాగయ్య<br>తండ్రి సర్వయ్య<br>కొదురల నాగమ్మ భర్త సైదులు<br>కొదురల యాదమ్మ భర్త లింగయ్య<br>కొదురల లింగమ్మ భర్త ఎల్లయ్య<br>కొదురల ఇద్దయ్య తండ్రి ఎల్లయ్య<br>కొదురల శ్రీరాములు తండ్రి ఎల్లయ్య<br>అలకుంట్ల వెంకన్న తండ్రి రాములు<br>కొదురల వెంకమ్మ భర్త యెల్లయ్య<br>కొదురల శంకర్ తండ్రి గద్దయ్య<br>కొదురల యాదయ్య తండ్రి ఇద్దయ్య<br>కొదురల ఎల్లయ్య తండ్రి ఇద్దయ్య<br>కొదురల బుచ్చయ్య తండ్రి ఇద్దయ్య<br>కొదురల లచ్చమ్మ భర్త అంజయ్య<br>లొండా సుగుణమ్మ భర్త పిచ్చి రెడ్డి<br>కొదురల బుచ్చయ్య తండ్రి ఇద్దయ్య<br>కొదురల నాగయ్య తండ్రి ముత్తయ్య<br>అలకుంట్ల ఇద్దయ్య తండ్రి లింగయ్య<br>కొదురల ఇద్దమ్మ భర్త అంజయ్య<br>ఉప్పల పెద్ద కొండయ్య తండ్రి వెంకయ్య<br>అల్లి లింగయ్య తండ్రి లచ్చయ్య<br>భూపతి అనసూర్య భర్త సత్యం | | 274 | 271 | 272 | 270 | లేవు |
| 2 | 274 | పట్టా | మెట్ట | 350<br>179<br>300<br>97<br>95<br>96<br>400 | కంబాల లింగయ్య తండ్రి కొమురయ్య<br>తంతేపల్లి ముత్తయ్య తండ్రి కాశయ్య<br>కంబాల కొమురయ్య తండ్రి వీరయ్య<br>చింతకాయల పెద్దులు తండ్రి మల్లయ్య<br>చింతకాయల లింగయ్య తండ్రి మల్లయ్య<br>చింతకాయల శంకర్ తండ్రి రాములు<br>భూపతి అనసూర్య భర్త సత్యం | | గ్రామ ము | 273 | 255 | 275 | లేవు |

మొత్తం : 5789 చదరపు గజములు

ఇట్టి రూఢీ ప్రకటన చట్టం 30/2013లోని సెక్షన్ 15 క్రింద ఎట్టి అభ్యంతరాలు రాలేనందున జారీ చేయడమైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం మరియు జీవనోపాధి కల్పించబడు విస్తీర్ణము శూన్యం.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇసుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును, లేనిచో స్వీకరించబడవు.

పై భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టరు, ఎ.యం.ఆర్.ప్రాజెక్ట్, విభాగము-1, నల్లగొండ నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు ఆర్.ఆర్.ఎల్.ఎ.యూనిట్-1, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, నల్గొండ
సం/- అదనపు కలెక్టరు నల్గొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్గొండ

DIPR.RO.NO: 933/LA/PP/Advt/Pub/2025-26



తెలంగాణ ప్రభుత్వం
భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఐ.పి.టి. మరియు రైల్వేలు

ఖమ్మం వారి రూఢీ ప్రకటన
ఫారం-7
(చూడుము సబ్ రూల్ 1 రూల్-25, సెక్షన్ 19(1) చట్టము-30/2013)

కలెక్టర్ ఫైల్ నెం. G1/59559/2024 తేది: 02.12.2025
భూ.సే అధికారి ఫైల్ నెం. B/19/2015 తేది: 28.11.2025

తెలంగాణ ప్రభుత్వానికి / జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లాకు ఒక మేరకు ఏసీలు కనిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, మహమ్మదాపురం గ్రామాలలో ప్రజా ప్రయోజనాల కోసం 1.32 గుంటలు భూమిని ప్రజా ప్రయోజనార్థం అనగా 5R మైనర్ 16 L/DBM 60 యస్.ఆర్.యస్.పి స్టేజ్-II ప్రాజెక్ట్ యందు కాలువ నిర్మాణం నిమిత్తం మరియు సెక్షన్ 25లోని సబ్ సెక్షన్ (1) మరియు హక్కులోని సెక్షన్ 19(1) కింద చేసిన కింది ప్రకటన భూసేకరణ, పునరావాసం మరియు న్యాయమైన పరిహారం మరియు పారదర్శకతకు పునరావాస చట్టం, 2013.

పైన తెలిపిన యస్.ఆర్.ఎస్.పి స్టేజ్-II ప్రాజెక్ట్ కొరకు ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలంలోని పాతర్లపాడు గ్రామము నందు విస్తీర్ణం ఎ.1.32 గుంటలు భూమిని తీసుకోబడిన వారి యొక్క వివరములు ఈ క్రింద ఉదహరించబడినవి.

షెడ్యూల్

గ్రామం : పాతర్లపాడు మండలం : తిరుమలాయపాలెం జిల్లా : ఖమ్మం

| క్ర. సం | సర్వే నెం. SSDR ప్రకారం | సర్వే నెం. ధరణి ప్రకారం | భూమి విధం (పట్టా/ ఇనాం) | భూమి రకం | భూసేకరణ చేయు విస్తీర్ణం ఎ.గుంటలు | భూమి పట్టాదారు పేరు / తండ్రి పేరు లేదా భర్త పేరు | భూమి అనుభవదారు, ఆక్రమిదారు పేరు మరియు తండ్రి పేరు | చెట్లు/ నిర్మాణ ఇతర ములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 483/2 | 483/ ఇ/3, 485/అ | పట్టా | మెట్ట | 0.16 | జోడ లక్ష్మపతి తండ్రి: రాజా రాం | జోడ సతీస్ (అరియన్) లక్ష్మపతి తండ్రి: రాజారామ్ | లేవు |
| 2 | | 483/ అ/1/1 | పట్టా | మెట్ట | 0.01 | ధరావత్ హచ్చు తండ్రి: దాల్ సింగ్ | ధరావత్ హచ్చు తండ్రి: దాల్ సింగ్ | లేవు |
| 3 | | 483/ అ/1/1 | పట్టా | మెట్ట | 0.08 | ధరావత్ హచ్చు తండ్రి: దాల్ సింగ్ | ధరావత్ హచ్చు తండ్రి: దాల్ సింగ్ | లేవు |
| 4 | 484/2 | 483/అ 1/3 | పట్టా | మెట్ట | 0.09½ | ధరావత్ వాగి భర్త: దాల్ సింగ్ | ధరావత్ ప్రమీల భర్త: రవి (లేటు) | లేవు |
| 5 | | 483/ అ/1/3 | పట్టా | మెట్ట | 0.18 | ధరావత్ వాగి భర్త: దాల్ సింగ్ | ధరావత్ రమేష్ తండ్రి: దాల్ సింగ్ | లేవు |
| 6 | | 483/అ 1/3 | పట్టా | మెట్ట | 0.01 | ధరావత్ వాగి భర్త: దాల్ సింగ్ | సిర్ది రెడ్డి తండ్రి: సత్యనారాయణ | లేవు |
| 7 | | 483/అ 1/3 | పట్టా | మెట్ట | 0.18½ | ధరావత్ హచ్చు తండ్రి: దాల్ సింగ్ | ధరావత్ హచ్చు తండ్రి: దాల్ సింగ్ | లేవు |
| | | మొత్తం విస్తీర్ణం ఎ.గుం. 1.32 | | | | | | |

భూ సేకరణ భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుపాధి చట్టం-2013 (నెం.30/2013) లోని 15 ప్రకారం పై భూ సేకరణపై ఒక అభ్యంతరము నమోదు అయినది. ఇంటి పేరు సరిచేయుట కొరకు అనగా వరగడ్డి బుచిరెడ్డికి బదులుగా ముదిరెడ్డి బుచ్చిరెడ్డిగా మార్చుట కొరకు. కావున రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. భూ సేకరణలో ఎవరు నిరాసితులు కానందున పునరావాసం కలిపించబడు విస్తీర్ణం శూన్యం.

బొగ్గు గనులు, ఇసుక ఖనిజ, సున్నపురాయి లేక ఇతర ఖనిజ సంపద కలిగిన భూమిని లేదా కొంత భాగము గల భూమి త్రవ్వబడిన లేదా తొలగించబడిన లేదా ప్రాజెక్టు నిర్మాణము కొరకు ఉపయోగించుచున్న భూమిని భూసేకరణ చేయరాదు. ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), ఐ.పి.టి. & రైల్వేలు, ఖమ్మం వారి కార్యాలయంలో భూసేకరణకు సంబంధించి భూముల వివరములను కార్యాలయము పనిచేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.

భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ సేకరణ), ఐ.పి.టి. మరియు రైల్వేలు, ఖమ్మం మరియు జిల్లా కలెక్టర్, ఖమ్మం వారి కార్యాలయములో భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయములో పనిచేయు దినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

సం/- భూసేకరణ అధికారి/ ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే), ఐ.పి.టి. మరియు రైల్వేలు ఖమ్మం
సం/- అదనపు కలెక్టర్ ఖమ్మం
సం/- జిల్లా కలెక్టర్ ఖమ్మం

DIPR.RO.NO: 930/LA/PP/Advt/Pub/2025-26

పూర్వీకుల ఘనత మీద బతికే వారిని మృతవీరుల జాబితాలో చేర్చవచ్చు.

-లాసన్

# అపూర్వ 'అణు'బంధం!


భారత్ రష్యాల స్నేహం విడదీయలేనిదని, ఎల్లప్పుడూ ధ్రువతారలా వెలుగులీనుతూనే ఉంటుందని మరోసారి వెల్లడైంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కూడా అదే విషయాన్ని నొక్కి చెప్పారు. నిజానికి ఈ రెండు దేశాల మధ్యస్నేహబంధంఈనాటిది కాదు. భారత స్వాతంత్ర్యానంతరం దేశ పారిశ్రామిక ప్రగతికి సాంకేతికతను అందించిన దేశంగా రష్యా పట్లభారతీయులందరికీ కృతజ్ఞత ఉంది. అదే ఇప్పుడు తాజాగా ఆ రెండు దేశాల పాలనాధ్యక్షుల మధ్య భేటీకి దారులు తెరచింది. భారతీయ సంప్రదాయాలను, రుచులను విదేశీ అతిథులకు పరిచయం చేయడంలో మనదేశం ఎప్పుడూ ముందుంటుంది. భారతీయతను చాటి చెప్పిన తర్వాతనే అవతలి వారితో ఒప్పందమైనా, స్నేహశీలతను ప్రకటించడమైనా. భారత్ పై అమెరికా ప్రతీకార సుంకాలు,ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఇరు దేశాలు తమ ఆర్థిక ,వాణిజ్య భాగస్వామ్యాన్ని బలపరచుకునేందుకు ఈ భేటీ బాగా ఉపయోగ పడింది. ప్రధానంగా ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు భారత రష్యాలు కలిసి పని చేస్తాయి.వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పది వేలకోట్ల డాలర్లకు పెంచింది. విశేషంగా ఉక్రెయిన్‌తో యుద్ధానికి శాంతియుతంగా ముగింపు పలకాలంటూ ప్రధాని మోడీ పుతిన్‌ను వేడుకోవడం ఇతర దేశాలతో సంబంధాలు ఎలా ఉండాలో ప్రత్యేకించి చెప్పినట్లయింది. భారత్ రష్యా బిజినెస్ ఫోరంలో మోడీ, పుతిన్‌లు పాల్గోవడం భారత్ సుస్థిరాభివృద్ధికి రష్యా బాసటగా ఉంటుందని పుతిన్ భరోసా ఇవ్వడం చెప్పుకోదగిన సందర్భం. సుదీర్ఘ కాలంగా రష్యా, భారత్‌ల సంబంధాలు సజావుగా కొనసాగడానికి ఢోకా లేనివిధంగా అడుగులు పడ్డాయి. గత 8దశాబ్దాల్లో మానవాళి అనేక సవాళ్లు సంక్షోభాలను ఎదుర్కొంది. వాటన్నింటినీ తట్టుకుంటూ భారత్‌రష్యా మైత్రి ధ్రువతారలా నిలిచిందన్న భావనల బలిమి కలిగింది.పరస్పర గౌరవం, బలమైన విశ్వాసం, అనే పునాదులపై ఈ బంధం శాశ్వతమైనదని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉద్ఘాటించడంతో ఆయన రెండురోజుల భారత పర్యటన ముగిసింది. అందువల్ల ద్వైపాక్షిక సంబంధాలతోపాటు ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలూ మరింత బలపడతాయని ఆయన ఆకాంక్షించారు. పుతిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో శుక్రవారం జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 16 కీలక ఒప్పందాలు కుదిరాయి. నైపుణ్య కార్మికుల వలసలకు రష్యా వెసులుబాటునిచ్చింది.భారత కూడా అదే స్ఫూర్తితో స్వాగతం పలికింది. ఆరోగ్యం, ఆహార భద్రత, శాస్త్రీయ పరిశోధనలు, నౌకాయానం, ఎరువులు, విద్య వంటి రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు దోహదపడే అంశాలే ఉన్నాయి. వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో మాస్కో ఢిల్లీకి సాయపడనున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై చర్చించారు. భారత్,రష్యాల మధ్య ప్రస్తుతం ఏటా 64బిలియన్ల డాలర్ల వాణిజ్యం జరుగుతుండగా 100 బిలియన్ డాలర్‌లకు పెంచుతూ రష్యన్ అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. భారత్ ఇంధన అవసరాలను తామే పూర్తిగా తీర్చగలమని భరోసా దొరికింది. చమురుగా, గ్యాస్, బొగ్గు విషయంలో కూడా ఇదే పద్ధతి అనుసరించేందుకు రష్యా ముందుకొచ్చింది.భారత్ ఉత్పత్తుల కోసం రసాయన మార్కెట్లను నిరంతరం అందుబాటులో ఉంచేందుకు సిద్ధమని ఆయన ప్రకటించారు. వ్యవసాయం, ఔషధ రంగంలో కీలకమైన అణు టెక్నాలజీ వాడుకునేందుకు భారతకు పూర్తి స్థాయిలో సహకరించనున్నామని, ఆ మేరకు ఒప్పందం కూడా జరిగింది.భారత్, రష్యా మధ్య మానవ వనరుల రాకపోకలను సులభతరం చేసేలా రెండు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇరుదేశాలు కలిసి ఐక్యంగా సాగుదామన్న పుతిన్ ఆలోచనకు భారతీయుల్లో విశేషఖ్యాతి లభించింది. గురువారం సాయంత్రం ఢిల్లీకి చేరుకున్న పుతిన్కు ప్రధాని మోడ్స్ స్వయంగా ఎయిర్పోర్టుకు వెళ్లి స్వాగతం పలికినవిషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం పుతిన్కు రారక్షణ, ఇంధనంసహా అనేక రంగాల్లో ఇరుదేశాల సహకారాన్నిమరింత బలోపేతం చేసే దిశగా కీలక చర్చలు సాగాయి. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌కు ప్రధాని మోడీ వివిధ బహుమతులు అందించారు. ఇందులో భగవద్గీత రష్యన్ ఎడిషన్,కాశ్మీరీ కుంకుమ పువ్వు,అసోం బ్లాక్‌టీ, బెంగాల్ ముర్షిదాబాద్ కు చెందిన వెండి టీ సెట్, మహారాష్ట్ర హస్త కళా తయారీ వెండి గుర్రం, ఆగ్రా నుంచి తెచ్చిన మార్బుల్ చెస్ సెట్ వంటివి ఉన్నాయి. ఇలా దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలకు ఆస్కారమిచ్చే ఆయా దేశాల ప్రాముఖ్యత కలిగిన కానుకలను ఇచ్చి పుచ్చుకోవడం ఓ సాంస్కృతిక మర్యాదగా బాసిల్లుతుంది. భారత్, రష్యాల మధ్య కుదిరిన ఒప్పందాలన్నీ ఐదేళ్ల పాటు ఉండే ఆర్థిక ఒప్పందాలు 'పంచవర్ష ప్రణాళిక'గా చెప్పాలి. తమిళనాడులోని కూడంకుళం అణువిద్యుత్ కేంద్రాన్ని, ప్లాంట్ నిర్మాణాలను త్వరలో వినియోగంలోకి తెచ్చేందుకు రష్యా హామీ ఇచ్చింది.భారత్ ప్రగతికి కాలొడ్డిన అమెరికా ప్రస్తావించిన అన్ని అంశాలకూ రష్యా భరోసా లభించడం ఆహ్వానించదగిన పరిణామం.రష్యాతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు వద్దన్న అమెరికాను కానీ యూరప్ ఒత్తిళ్లకు గానీ లొంగని భారతీయ పాకుల వైఖరి ప్రశంస నీ యం. భారత్, రష్యాల మధ్య బంధం అత్యంత వ్యూహాత్మకమైనదని, వారి భేటీ ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపినట్లుగా చైనా అభివర్ణించింది.

కోపాన్ని జయించలేని వాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.



ఇ. గిబ్బన్

పుస్తకాలు మాత్రమే చదవకు. మనుషులను కూడా చదువు. ముఖ్యంగా నిన్ను నీవు చదువుకో.



ఆస్కార్‌వైల్డ్

# పోలీసుల్లో మార్పు ప్రజలే తేగలరు!

**మన దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో పోలీసుల ప్రవర్తన వల్ల, అవినీతి వల్ల అనవసరపు కఠినత్వ ప్రదర్శన వల్ల ప్రజలకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టదల్చుకున్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సుతో ఉబికివస్తున్న వైవిధ్య భరిత ప్రశ్నలకు దీటుగా కార్యాచరణ ఇంకా సీరియస్‌గా పాలకులు తలపెట్టలేదు. పైపెచ్చు వారి రాజకీయ ప్రవర్తన రాజ్యాంగ వ్యతిరేకంగా పోలీసులను పార్టీల కార్యకర్తలుగా మార్చే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని తక్షణం అధిగమించగలుగుతేనే నాలుగు రోడ్ల కూడలి నుంచి నిర్ణీత మార్గంలో సమాజానికి సేవ చేసే మార్గంలో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారిచ్చిన కాలం చెల్లిన యూనిఫాం మార్చటంతో పోలీసుల్లో మార్పురాదు. మనదేశానికి పనికివచ్చే తీరులో పోలీసుల పని తీరులో మార్పును స్పష్టంగా తేవాలి.పోలీసు చట్టాన్ని కాపాడటంతో పాటు అమలు చేయాలి. చట్టాలను చుట్టాలుగా మార్చుకున్న పాల కుల చట్రంనుంచి పోలీసులు బయటపడ్డప్పుడే పోలీసును సమాజం ప్రేమిస్తుంది. సహకరిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలు పూనుకుంటేనే అలాంటి మార్పు సాధ్యమవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ప్రభుత్వంలో ఒక భాగమైన పోలీసు వ్యవస్థ ప్రస్తుతం నాలుగు రోడ్ల కూడలిలో దిక్కుతోచకఉందా అన్న భావన ప్రజల్లో కలుగుతున్నదని చాలా మంది భావిస్తున్నారు. ప్రభుత్వంలోని ఇతర విభాగాలు కూడా ఉదాహరణకు,రెవెన్యూవ్యవస్థ, టాక్స్‌లు వసూలు చేసే వ్యవస్థ వ్యవసాయానికి చెందిన వ్యవస్థ, అడవులకు సంబంధించిన, విజ్ఞానాన్ని ప్రసాదించే చదువుల వ్యవస్థల్లాంటివి నాలుగు కూడళ్ల మధ్యలేవా అని ప్రశ్నించే ఆలోచన ఎవరికైనా కలగొచ్చు. పోలీసు వ్యవస్థకు మాత్రమే ప్రత్యేకంగా ఎందుకీ ప్రస్తావన? అడుగుతే జవాబు మాత్రం ఒక్కటే. దాదాపు కొన్ని వ్యవస్థలకే పరిమితమైన విభిన్న బాధ్యతలతో పోలీసు శాఖ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాల్సిన అవసరం ఉంది. కాబట్టి చట్టాలను అమలు చేసే అతి ముఖ్యమైన బాధ్యత ఆ శాఖకే ఉంది కాబట్టి. వ్యక్తిగత స్వేచ్ఛను అవసరం అనుకుంటే సంస్థల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కూడా కట్టడి చేసేఉద్యోగం, ప్రజాస్వామ్యపరంగా రాజ్యాంగపరంగా ఆ శాఖకే సంక్రమించింది. కాబట్టి పోలీసు వ్యవస్థ పనితీరు భూతద్దంలో చూడకతప్పదు. ఆశాఖ వ్యవహార దక్షతనూ, పనితీరునూ జవాబుదారీతనాన్ని ప్రతి నిముషమూ ప్రశ్నించక తప్పదు. భూమితోపాటు మానవాళి ఈ ప్రపంచంలో భాగంగా ఉద్భవించి మమేకమై మొదట్లో సర్వ స్వతంత్రంగా గమనాన్ని సాగిస్తూ, తర్వాత తర్వాత చిన్నా భిన్నమైన సమూహాల నియంత్రణ, ధర్మం, న్యాయం, అవసరమని అనుభవం ద్వారా గుర్తించి తమంతట తామే క్రమశిక్షణ, జవాబుదారీతనం కోసం కొన్ని నియమాలు ఏర్పరుచుకొని ఆ నియమ నిబంధనలను అమలు చేసేందుకు ఒక సంస్థ తప్పనిసరి అని గుర్తించి, ఎవరికి తోచిన రీతిలోవారు కట్టుబాట్లు ఏర్పరుచుకొని, నియంత్రించటానికి, రక్షించుకోటానికి ప్రతి దేశంలోనూ, పోలీసు వ్యవస్థను ఏర్పరుచుకున్నారని మానవ చరిత్ర చెబుతున్నది. పోలీసు అన్న పేరే కానక్కర్లేదు. వివిధ పేర్లతో క్రమేపీ రక్షణ కోసం మానవాళిలో పొడచూపుతున్న నేర ప్రవృత్తి కట్టడి కోసం భౌగోళికంగా ఏర్పడిన ప్రతి ఖండంలోనూ ఈ సంస్థ ఉద్భవించి అలరారుతున్నది. పోలీసుల పుట్టుక, గత చరిత్ర ప్రస్తుతం అప్రస్తుతం కానీ రేఖా మాత్రంగా ఏ రూపంలో, ఎందుకోసం పోలీసులు పుట్టుకొచ్చారు అని జ్ఞప్తికి తెచ్చుకోవటానికి మాత్రమే ఈ నేపథ్యం ఇవ్వాల్సి వచ్చింది. అసలు విషయానికి వస్తే మనదేశంలోని పోలీసులు అనతికాలంలోనే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మంచి పేరు సంపాదించుకున్న మాటనిజం. నేరాలు నిరోధించటంలోనూ, నేరాల దర్యాప్తులోనూ, పరిశోధనలోనూ, ఇతర దేశాల పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా, నైపుణ్యాన్ని ప్రతిభను ప్రదర్శించుకోవటమే కాకుండా ఇతర దేశాల ప్రభుత్వాలు ఎదు



ర్కోని గడ్డు సమస్యలను అతి చాకచక్యంగా పరిష్కరించుకోగలిగారు. దేశంలో ఉగ్రవాదుల చర్యలను తీవ్రవాదుల సమస్యను గణనీయంగా అణచివేయడంలోనూ అతి త్వరలోనే అనుభవాన్ని గడించి,ఫలితాలు సాధించారు. ముఖ్యంగా పంజాబ్‌లో కొన్నేళ్లక్రిందట ఎదుర్కొన్న, ఖలిస్తాన్ వేర్పాటు వాదాన్ని నియంత్రించటంలో శ్రీలంక ఎల్.టి.టి.ఇ సమస్యను పరిష్కరించటంలో ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ లాంటి నాయకులను కోల్పోయినా పోలీసులు సమర్థవంతంగా ఇతర బలగాల తోడ్పాటుతో శాంతి భద్రతలను కాపాడగలిగారు. వి.ఐ.పిల బందోబస్తు, ట్రాఫిక్ సమస్య, ప్రాంతీయవాదాల చిక్కుముడులు, కులమత వర్గవైషమ్యాలు వెలికి తెచ్చే శాంతిభద్రతల సవాళ్లు నిత్యమూ ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. సమస్యలకు తగ్గ బలగాలు అందుబాటులలోని పరిస్థితి. నిష్పత్తి పరంగా ర్యాంకులపరంగా సంఖ్యల్లో కొరత కొట్టొచ్చేట్లు కనపడుతున్నా పోలీసులు వెనక్కి తగ్గకుండా అహర్నిశలూ పనిచేస్తూ ఎత్తిన జెండాను కిందకు దింపకుండా కష్టాలను అధిగమిస్తున్నారు. సానుకూలంగా సమీక్షిస్తే వివిధ రకాల ఇబ్బందులకూ, సవాళ్లకూ, జవాబు ఇవ్వగలుగుతున్నా నిజానికి ఫైర్ ఫైంటిగ్ ఆపరేషన్స్‌తోనే కాలం గడుపుతున్న నిజాన్ని ఎవరూ కాదనలేరు. ఇప్పటివరకూ వ్యవస్థ నిత్యమూ ఏర్పడుతున్న ప్రతిబంధకాలనూ, గడ్డుకాలాన్ని అధిగమిస్తూ అనుభవం వల్ల వెసులుబాట్లు కల్పించుకుంటూ ముందడుగు వేస్తున్నది. అయితే ముందు ముందు ఇలాంటి గుడ్డిలో మెల్లలాంటి సంతృప్తి కలిగించే వాతావరణమూ, పరిస్థితులూ, పరిణామాలు ఉండకపోవచ్చు. ఆధునిక యుగంలో అనుకూల మార్పులతోపాటు వ్యతిరేకత మూటగట్టుకొని వచ్చే మార్పులను కాదనక తప్పదు.పోలీసువ్యవస్థ తనను తాను సంస్కరించుకొని ప్రజలకు సానుకూలంగా తయారుకాక తప్పదు. స్థూలంగా రిక్రూట్‌మెంట్, శిక్షణల్లో మార్పులతోపాటు వ్యవహారశైలి కూడా పోలీసులు మార్చుకోక తప్పదు. సమాజంలో పోలీసుల జోక్యం జనాభావారీగా 10 శాతం మించి ఉండదు. తొంభై శాతం ప్రజలకు పోలీసుల రక్షణ మానసిక తృప్తి కలిగించేదే. ట్రాఫిక్ బందోబస్తు వ్యవహారాల్లో మాత్రమే పోలీసులు ప్రత్యక్షంగా తోడ్పడగలరు.ఆవిధంగా విహంగ వీక్షణంగా పోలీసు చేతలను గమనించవచ్చు. మారిన కాలంలో కొన్ని గడ్డు సమస్యలు పోలీసులు వృత్తిపరంగా ఎదుర్కోక తప్పటం లేదు. ఇతర దేశాల్లో పోలీసులతో భయంతోనో, గౌరవంతోనో ప్రజలు వ్యవహరించగలుగుతున్నారు. మన దేశంలో దాదాపు అన్ని రాష్ట్రాలలో పోలీసుల ప్రవర్తన వల్ల, అవినీతి వల్ల అనవసరపు కఠినత్వ ప్రదర్శన వల్ల ప్రజలకు దూరమవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టదల్చుకున్నా అవి కాగితాలకే పరిమితమయ్యాయి. సైబర్ నేరాలు కృత్రిమ మేధస్సుతో ఉబికివస్తున్న వైవిధ్య భరిత ప్రశ్నలకు దీటుగా కార్యాచరణ ఇంకా సీరియస్‌గా పాలకులు తలపెట్టలేదు. పైపెచ్చు వారి రాజకీయ ప్రవర్తన రాజ్యాంగ వ్యతిరేకంగా పోలీసులను పార్టీల కార్యకర్తలుగా మార్చే పరిస్థితి ఏర్పడుతున్నది. దీనిని తక్షణం అధిగమించగలుగుతేనే నాలుగు రోడ్ల కూడలి నుంచి నిర్ణీత మార్గంలో సమాజానికి సేవ చేసే మార్గంలో ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. బ్రిటిష్ వారిచ్చిన కాలం చెల్లిన యూనిఫాం మార్చటంతో పోలీసుల్లో మార్పురాదు. మనదేశానికి పనికివచ్చే తీరులో పోలీసులపనితీరులోమార్పును స్పష్టంగా తేవాలి.పోలీసు చట్టాన్ని కాపాడటంతో పాటు అమలు చేయాలి. చట్టాలను చుట్టాలుగామార్చుకున్న పాలకుల చట్రంనుంచి పోలీసులు బయటపడ్డప్పుడే పోలీసును సమాజం ప్రేమిస్తుంది. సహకరిస్తుంది. ప్రజలు ప్రభుత్వాలు పూనుకుంటేనే అలాంటి మార్పు సాధ్యమవుతుంది. •

# అవినీతి అంతమే యువత నినాదం

ఆచార్య : బుర్ర మధుసూదన్ రెడ్డి


నేటి ప్రపంచ మానవాళి పలు సవాళ్లు, అసమానతలు, అన్యాయాలు, విషాదాలు, మారణహోమాలు, అపరిమిత అవినీతి చేష్టలు లాంటి సమస్యలతో సతమతం అవుతున్నది. ప్రపంచ యువత అనేక రంగుల కలలు, ఎదగాలనే ఆకాంక్షలతో ముందుకు సాగడానికి ప్రయత్నాలు చేస్తున్నవేళ అవినీతి, లంచగొండితనం లాంటి చెదలు వారిని ఎదుగుదలను/ ఉద్యోగ ఉపాధులను/విద్యా అవకాశాలను/నైపుణ్య ప్రదర్శనలను/వైద్య ఆరోగ్య సంరక్షణను అడ్డుకోవడం,యువతలో అశాంతికి ఆజ్యం పోయడం జరుగుతున్నది. దీనికి తోడుగా అవినీతి చెదలు విస్తరిస్తూ పర్యావరణ విధ్వంసం, ప్రతికూల వాతావరణ మార్పులకు కారణం అవుతున్నది. ప్రపంచవ్యాప్త దాగాపు 2బిలియన్ల యువత అవినీతికి వ్యతిరేకంగా ప్రమాణం చేసి, బలీయ శక్తిగా ఎదిగి, నైతికతకు పట్టం కట్టి, అక్రమాల కట్టడికి నడుం బిగిస్తేనే ఉజ్వలభవిత దర్శనమిస్తుందని తెలుసుకోవాలి. ప్రపంచ యువత నైతిక ప్రవర్తన, పారదర్శకత, జవాబుదారీతనాన్ని డిమాండ్‌చేస్తూ అవినీతి నిర్మూలనకు పూనుకోవాలని, ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ప్రపంచమే ఒక యుద్ధ క్షేత్రంగా మారి మానవత్వం మసకబారుతుందని గుర్తుంచుకోవాలి. ఆధునిక పౌర సమాజంలో వేళ్లూనుకుపోయిన అవినీతి చెదలు, లంచాల పీడలను పెకిలించడానికి యువశక్తి మాత్రమే చొరవ చూపాలి. యువతలో అవినీతి నిర్మూలన పోరాటాగ్నిని రగల్చడానికి ఐరాస నేతృత్వంలో 2004 నుంచి ప్రతి ఏటా 09 డిసెంబర్ రోజున ప్రపంచ దేశాలు అంతర్జాతీయ అవినీతి నిర్మూలన దినం(ఇంటర్నేషనల్ ఆంటీకరప్షన్ డే) పాటించుట జరుగుతోంది. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినం 2025 ఇతివృత్తంగా అవినీతి నిర్మూలనతో మానవ గౌరవానికి ప్రోత్సాహం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. అవినీతి నిర్మూలనకు యువ యోధుల్లో నైతిక ప్రవర్తన, నీతివంతమైన సమాజ స్థాపన, లంచగొండి గుణాలను పాతరేయడం, నీతి నిజాయితీల ప్రాధాన్యాన్ని పలు వేదికల్లో చర్చించడం, అక్ర మార్కుల భరతం పట్టడం,లంచావతారులను అవినీతి నిరోధక శాఖ ద్వారా పట్టించడం, నీతిమంతులను సన్మానించడం, పారదర్శక పాలన ప్రయోజనాలను అవగాహన పర్చడం, అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను ఈ వేదికగా ప్రచారం చేస్తున్నారు. ఈ ఏడాది హాష్‌ట్యాగ్‌గా యునైటెడ్ అగెనిస్ట్ కరప్షన్ అనే నినాదాన్ని తీసుకున్నారు. భారత్‌లో అవినీతి, లంచగొండితనం నిత్య నినాదంగా, సర్వవ్యాప్తం అయింది. వార్డు మెంబర్ నుండి ఎంపీ వరకు, సర్పంచ్ నుంచి కేంద్ర మంత్రి వరకు ఎవ్వరి చరిత్ర చూసినా అవినీతి, అక్రమార్జనల కంపు కొడుతున్నది. లంచం ఇవ్వనిదే చిన్న చీమైనా కుట్టడం లేదు. అవినీతి చేయని అధికారి కనిపించడం అసాధ్యంగా తోస్తున్నది. నిత్యం అవినీతి నిరోధక శాఖ పన్నిన వలలో అవినీతి తిమింగలాలు పడుతూనే ఉన్నాయి. అనివీతి నిర్మూలనకు చేసిన చట్టాలకు లంచాల కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి. మన దేశంలో అవి నీతి నిర్మూలన చట్టం 1988, భారతీయ న్యాయ సంహిత2023, లోక్‌పాల్, లోకాయుక్త, విజిల్ బ్లోయర్స్ ప్రొటెక్షన్ ఆక్ట్2014, సివిసీ, సిబిఐ, రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ లాంటివి భారత్‌లో అమలు అవుతున్నాయి. ప్రపంచ దేశాల్లో అవినీతిని కొలిచే సూచికలను ట్రాన్స్‌ఫరెన్సీ ఇంట ర్నేషనల్ అధ్యయనం చేసి వివిధ దేశాల జాబితాను తయారు చేస్తు న్నది. 2025లో విడుదలైన గ్లోబల్ కరప్షన్ పర్‌సెప్షన్ ఇండెక్స్(ప్రపంచ అవినీతి సూచీ) ప్రకారం 180 దేశాల జాబితాలో భారత్‌కు 96వ స్థానం దక్కింది. ప్రపంచ వ్యాప్తంగా అవినీతిని అంతం చేయడానికి యువతను ఏకం చేస్తూ శక్తివంతం చేయడం, ప్రపంచ వ్యాప్తంగా సంఘీభావం ప్రకటించడం, చట్టాల అమలు, ప్రభుత్వ పని తీరును మెరుగుపరచడం లాంటి చర్యలు నిరంతరం ఉద్యమంగా కొనసాగాలి. ప్రతి ఒక్కరు 'అవినీతికి నో' చెప్పాలి. అవినీతి, అక్రమార్జన, అధికార దుర్వినియోగం, మోసాలు, లంచాలు లాంటి దురాలోచనలు ప్రపంచాభివృద్ధి కి ప్రతిబంధకాలని తెలుసుకోవాలి. అవినీతి శృంఖలాలను ఛేదిద్దాం,అక్రమార్జన పరుల భరతంపడదాం, నైతిక ప్రవర్తన ఆయుధాలను సిద్ధం చేద్దాం. మనందరం ఏకమైతే, లంచగొండితనం తోక ముడుస్తుంది. అవినీతి ఆలోచన మానవాళి అభివృద్ధికి గొడ్డలి పెట్టు, దేశభక్తి గొడ్డలితో అవి నీతి విష వృక్షాన్ని నిర్దయగా నరికేద్దాం. అవినీతి అంతమే యువత నినాదం కావాలి. •

# నాయకుల ఎంపికకూ వేలం పాటలా?



డాక్టర్ నీలం సంపత్

పల్లెలే దేశానికి పట్టు గొమ్మలు, స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. తద్వార దేశ సర్వతోముఖాభివృద్ధికి రాచబాటలు ఏర్పడతాయి.భారత దేశ ఆత్మ పల్లెల్లోనే వుంది.రాజకీయాలకు అతీతంగా గ్రామాలకు ఎన్నికలుజరిపి ఆయా గ్రామాలలో ప్రజల సర్వతోముఖాభివృద్ధికి నిస్వార్థ సేవతో కృషి చేసే సామర్థ్యంతో పని చేయాలని భావించే నాయకులనే ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసుకునే వెసులుబాటును ప్రజలకు స్వతంత్ర ప్రతిపత్తి గలిగిన రాజ్యాంగ సంస్థ అయినఎన్నికల కమిషన్ కల్పించిన విషయం బహిరంగ రహస్యమే.ఆ ఎన్నికల ప్రక్రియలో భాగంగానే నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీల ఎన్నికల జాతర కోలాహలంగా కొనసాగుతోంది. సదరు ఎన్నికల్లో వేలం పాటలతో విజేతల ఎంపిక జరగకుండా, సమర్థులైన అభ్యర్థులను పోటీలకు ఆహ్వానించాలి. వారిలో అత్యంత సమర్థులైన వ్యక్తులనే తమ గ్రామాలకు సర్పంచులుగా, తమ వార్డులకు సభ్యులుగా ఎన్నుకునే వెసులుబాటును ఎన్నికల కమిషన్ కల్పించాలి.ఏక గ్రీవాల ద్వారా ఆయా గ్రామాల ప్రజలందరికీ ఆమోదయోగ్యుడైన నిజాయితీ, నిబద్ధత గల నాయకుల ఎన్నిక జరిగితే అది అభినందనీయమే. ఐతే అది జరుగుతుందా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా భావించక తప్పదు.నిజానికి అలా జరిగినప్పుడే సమర్థ నాయకత్వం లభించి వారి నేతృత్వంలో పంచాయతీలు ప్రగతి పథంవైపు పరుగులు పెడతాయని చెప్పక తప్పదు. తెలంగాణలోని గ్రామాలలో కొనసాగుతున్న పంచాయతీల ఎన్నికల్లో డబ్బులున్న వారే తమ ఐదేళ్ల పదవీకాలంలో ఓ యాభై లక్షలతో లేదా కోటీ, రెండు కోట్ల రూపాయలతో ఆయా గ్రామాలలో గుడులూ ,చర్చిలు, మసీదులూ, కమ్యూనిటీ హాల్స్,అంతర్గత రోడ్ల నిర్మాణం, రక్షిత మంచినీటి సదుపాయాల లాంటి సౌకర్యాలను సమకూరుస్తామనే హామీలతో గ్రామాలలో ప్రజలతో ఒప్పందాలను కుదుర్చుకుంటూ ఏకగ్రీవాలకు తెరదీస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో ఒకవేళ పోటీఏర్పడితే వేలంగా మార్చి అధిక మొత్తం చెల్లిస్తామన్న వారే పదవులను చేజిక్కించుకుంటున్నారనే వార్తలుఆందోళన కలిగిస్తున్నాయి. బెదిరింపులూ, బలప్రయోగాలు సైతం ఏకగ్రీవాలకు కారణమౌతున్నాయనే వాదనలు కూడ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తొలి విడత ఎన్నికలలో 395, రెండో విడతలో 415 ఏకగ్రీవాలు ఎలాంటి ప్రలోభాలకు,బల ప్రయోగాలకు,ఒత్తిళ్లకు, బెదిరింపులకు తావు లేకుండా పూర్తి ప్రజాస్వామ్యయుతంగా జరిగినవేనని ఎన్నికల కమిషన్ చెబుతున్న వైనం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.రాజ్యాంగ నిబంధనల ననుసరించి ఎన్నికల కమిషన్ నియమాల ప్రకారం ఏ రాజకీయ పార్టీ కూడా తమపార్టీ ఎన్నికల గుర్తుతో ప్రత్యక్షంగా ఈ ఎన్నికలలో పాలుపంచుకోవడానికి వీల్లేదు. ఈ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాంతీయ,జాతీయ పార్టీలనే తేడా లేకుండా అన్ని రాజకీయ పార్టీలు పోటాపోటీగా ఈ ఎన్నికల సమరంలో పాలుపంచుకుంటూ పెద్ద ఎత్తున డబ్బులను వెచ్చిస్తూ ఏకగ్రీవాల రూపంలో వేలం పాటల



ద్వారా అధికారాన్ని చేజిక్కించుకుంటున్న వైనంతో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉనికికి భంగం కలుగుందనే బుద్ధిజీవుల అభిప్రాయం ప్రాధాన్యత సంతరించుకుంటోంది.తద్వారా ధనస్వామ్యం చేతుల్లో ప్రజాస్వామ్యం బందీగా మారుతుందేమోననే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(జి) స్థానిక స్వపరిపాలన ఉద్దేశ్యంపరిపాలన,రాజకీయ, సాంఘిక సమానత్వాన్ని సాధించడం అనే నిర్దేశాన్ని బడా నేతలు,పెత్తం దారులు తోసి రాజంటూ ధన,కుల,మత ప్రమేయంతో పెద్దఎత్తున ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తుండడం ఎన్నికలలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతమే. ఈ చర్యలు అధికార, విపక్ష పార్టీల నేతల సూచనలతోనే ముందుకు సాగుతున్నవైనం బహిరంగ రహస్యమే.ఫలితంగా స్థానిక స్వపరిపాలన డబ్బులున్న వారి చేతుల్లో బందీగా మారుతుందనేది నిర్వివాదాంశమే.ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను ప్రభుత్వం, న్యాయవ్యవస్థ నివారించాలంటే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించాల్సిందేననేది న్యాయ నిపుణుల నిశ్చితాభిప్రాయం. పార్టీల సంస్థాగత ఎన్నికల తంతే ఇక్కడ కొనసాగుతోంది. విశాలమైన ప్రజల సంక్షేమం, అభివృద్ధితో పాటు స్వేచ్ఛ సమానత్వ సాధనకు సంబంధించి రాజ్యాంగ నిబంధనల స్ఫూర్తితో ధన, కుల,మత, వర్ణ, వర్గ విచక్షణకు అతీతంగా ప్రజల సమాన అభివృద్ధి కోసం ముందుకు సాగే లక్ష్యంతోనే మా రాజకీయ పార్టీని ఏర్పాటు చేస్తున్నామని ప్రకటిస్తున్న అన్ని రాజకీయ పార్టీలు, వారి పార్టీల నిర్మాణానికి సంబంధించిన సంస్థాగత ఎన్నికలలో మాత్రం ప్రజాస్వామ్య స్ఫూర్తిని తోసిరాజంటూకోట్ల రూపాయల సంపదతో పాటు, కులాలను, మతాలను,వర్ణాలను, వర్గాలనే బలమైన ప్రాతిపదికలుగా భావిస్తూ సీల్డ్‌కవర్ ద్వారానే నాయకుల ఎంపికకు పూనుకుంటున్నారు.పార్టీల నియమావళి ప్రకారంఎన్నికల తంతుని తూతూ మంత్రంగానే కొనసాగిస్తున్నాయి. ఆ అలవాటే ఈ రోజు రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఏకగ్రీవాలకు, వేలం పాటలకు ఊపిరులూదుతున్నదేమోననే భావన కలుగుతుంది. రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి ధన, కుల,మత, వర్ణ, వర్గ విచక్షణకు ఆస్కారమే లేకుండా ప్రజలు తమ ఓటు హక్కులను వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. అందులో భాగంగా మాడల్ కోడ్ మానిటరింగ్ ఆఫీసర్ల నియామకంతో పాటు స్ట్రాటజిక్ సర్వేయలెన్స్ టీమ్‌ల ఏర్పాటుకు అదనంగా మొబైల్ టీమ్‌లతో,వ్యయ పరిశీలకుల నియామకంతో నిరంతరపర్యవేక్షణలో వివిధ రకాల ఎన్నికల అక్రమాలను, ప్రలోభాలను అరికట్టే చట్టపరమైన బాధ్యతలను నిర్వర్తించే క్రమంలోఎన్నికల విధినిర్వహణలోభాగంగా మంత్రులూ,ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లను సైతం ఎన్నికల అధికారులు తనిఖీ చేస్తున్నప్పటికీ ప్రలోభాల వరదలో ఎన్నికల నియమాలు కొట్టుకుపోకుండా ఆపలేకపోతున్నాయేమోనని పరిశీలకులనుకుం టున్నారు.ఒకాయన ఐదేళ్ల పాటు ఫ్రీ కేబుల్, ఉచిత వైఫై సదుపాయాలను కల్పిస్తానంటున్నాడు.మరో గ్రామంలో ఐదేళ్లపాటు ఉచితంగా క్షవరంచేస్తానని హామీఇస్తున్నాడు. ఎంత మంది నిజాయితీ పరులైన అభ్యర్థులను తమ ప్రజా ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని తమతమ గ్రామాలలో వారికి అధికారాన్ని అప్పగించి గ్రామ స్వరాజ్యస్థాపన కోసం ఊపిరులూదడానికి ఓటర్లుగా తమ వివేకాన్ని ప్రదర్శిస్తారో? లేదా ప్రలోభాల వలలో చిక్కుకుని తమ ఐదేళ్ల భవిష్యత్‌ని చేతులారా తామే కాలరాచుకుంటారో? రాబోయే ఎన్నికల ఫలితాలే తేల్చి చెప్పాల్సి వుంది. •

# ప్రజావాక్కు



### వినూత్న కార్యక్రమాలు

**పాఠశాల** విద్యార్థుల్లో భూభౌగోళికఅవగాహన, స్థల నిర్ధారణ సామర్థ్యం, విశ్లేషణాత్మక ఆలోచన వంటి నైపుణ్యాలుపెంపొందించాల్సి నఅవసరంరోజురోజుకూ పెరుగుతోంది.పటాల శాస్త్రంపై ఆసక్తి కలిగించే కార్యక్రమాలు విద్యార్థులలో కొత్త అన్వేషణా భావనకు దారితీస్తాయి. ఇటీవలి కాలంలో పటాలఆధారిత ప్రశ్నోత్తర కార్యక్రమాలు, పటం పరిశీలనపై ఆధారితమైన కార్యకలాపాలుపాఠశాల స్థాయిలో మంచి స్పందనను పొందుతున్నాయి. ఇవి విద్యార్థులకు పాఠ్యపుస్తక పరిజ్ఞానాన్ని ప్రపంచంతో అనుసంధానం చేసే అరుదైన అవకాశాన్ని కల్పిస్తున్నాయి. భౌగోళిక స్థితిగతులు, దూరాల అంచనా, దిశలను గుర్తించడం, ప్రకృతి వైవిధ్యాలను పటాల రూపంలో అర్థం చేసుకోవడం వంటి అంశాలు భవిష్యత్తు విద్యా, వృత్తి రంగాల్లో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులకు చిన్న వయసులోనే పటాల శాస్త్రంపై అవగాహన కల్పించడం అభినందనీయమైన విషయం.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ఆలోచించాల్సిందే..

**పాలన** ఎంత బాగా చేసినా ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినా కొంత కాలానికి ప్రభుత్వాలపై వ్యతిరేకత రావటం సహజం. ప్రజావ్యతిరేకత కారణంతోనే రాష్ట్రాలలోప్రభుత్వాలుమారుతుంటాయి.అయితే ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలోనే ఇలా జరుగుతోందని కాని బిజెపి పాలిత రాష్ట్రాలలో కాదు. ఇదంతా చూస్తుంటే ఎక్కడో ఏదో గోల్‌మాల్ జరుగుతోందని కొత్త ఓట్లను సృష్టిస్తున్నారని ఉన్న ఓట్లను మాయం చేస్తున్నారనే మాట నిజమేననిపిస్తోంది.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### అసత్య ప్రచారాన్ని నమ్మకూడదు

**జూబ్లీహిల్స్** ఉప ఎన్నికలో గెలిచేది తామేనని మా సీటు మాకే దక్కబోతోందని నవంబరు 14వ తారీఖు నుంచి బిఆర్ఎస్ దశ తిరగబోతోందని ఆ రోజు నుంచే కాంగ్రెస్ పతనం కూడా ప్రారంభం కాబోతోందని రెండేళ్ల నుంచి రేవంత్ రాష్ట్రానికి ఏమీ చేయలేదని ఎన్నికల ప్రచార సభల్లో చెప్పుకున్నారు బి.ఆర్.ఎస్‌నాయకులు.అయితే వారు అన్నవి ఏవీజరగలేదు. వారుకన్న కలలు కల్లలయ్యాయి.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### భగవద్గీత గురించి తెలుసుకోవాలి

**భారతదేశానికి** స్వాతంత్రం సిద్ధించే నాటికి అమెరికా రష్యాలు రెండుఅద్వితీయ శక్తులుగా ఉండేవి.స్వతంత్ర భావాలతో జీవించాలనే ఉద్దేశంతో వాటికిదూరంగా ఉంటూనే శత్రుత్వం పెంచుకోకుండా రెండిట్లోని మేలువిధానాలను ఎంచుకొని అలీన విధానాన్ని రూపొందించారు ప్రథమ భారత ప్రధాని, నవభారత నిర్మాత,పండిట్ జవహర్లాల్ నెహ్రూగారు.ఇటీవల రష్యా అధ్యక్షులు పుతిన్ గారు భారత పర్యటనకు వచ్చినప్పుడు ఆయనకు నరేంద్ర మోడీ జీ భగవద్గీతను బహుకరించారు. నిజానికి భగవద్గీతను మోడీజీ ఏనాడూ చదవలేదు,చదవలేరు కూడా. ఎవరైనా చెప్తే వినడంతెప్పించి దానిని స్వతంత్రంగా అర్థం చేసుకునే శక్తి ఆయనకు లేదు. నిజానికి ఆ పుస్తకం మీద ప్రమాణం చేసి న్యాయస్థానాల్లో న్యాయాన్ని చెప్పడం కూడా అర్థరహితమే అనిపిస్తూ ఉన్నది. ఆ పుస్తకంలో ఏముందో జడ్జిలకు కూడా తెలియదు అన్నది కఠోర సత్యం. ఇక నేరస్తులకు ,నేరస్తులనే పేరుతో బోనులో ప్రవేశపెట్టిన వారికి కూడా తెలియదన్నది కూడా నిజం. జననంఎంత సహజమో మరణం అంతే సహజం. చంపడానికి దేవుడే కారణం అని చెప్పడం అర్థరహితం.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### శబ్దకాలుష్యాన్ని నియంత్రించాలి

**భారత్** క్రికెట్‌జట్టు మ్యాచ్ గెలిచినా ఏదైనా టోర్నమెంట్‌లో కప్ కొట్టుకొచ్చినా క్రికెట్ అభిమానులు హాపీగా ఫీలవుతారు. అయితే ఆ హాపినెస్‌ని పరస్పరంఅభినందనలు తెలుపుకోవటం తోనుమిఠాయిలు పంచుకోవటంతోను ఆపేయాలి. లేదూ చిచ్చుబుడ్లు,చక్రాలు, కాకరపువ్వొత్తులు, మతాబులతోను సరిపెట్టుకోవాలి. అంతేకాని వృద్ధులు, రోగులు, మహిళలు, పసిపిల్లలు నిద్రించే సమయంలో పెద్ద శబ్దాలు వచ్చే బాంబులు, సీమటపాకాయలు పేల్చటం సరికాదు. ఒకరి సంతోషం మరొకరిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు.

- మిథునం, హైదరాబాద్

### క్షేత్ర స్థాయి విచారణలు అవసరం

వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదులు చేసిన దరఖాస్తుదారుని వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారం చేయాలి. విచారణ చేయకుండా రిపోర్ట్ రాయడం సరి కాదు. అధికారులు పరిస్థితిని ఫోటోలు తీయాలి. అడగాలి పరిశీలించి న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికా, ఉక్రెయిన్ శాంతిచర్చలకు బ్రేక్!


## జెలెన్‌స్కీ ముందుకురావడం లేదంటూ ట్రంప్ వ్యాఖ్య



**ఫ్లోరిడా, డిసెంబరు 8:** ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా మధ్యవర్తిత్వంతో జరుగుతున్న శాంతి చర్చలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. అమెరికా ప్రతిపాదించిన శాంతి ప్రణాళికను ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ ఇంకా చదవలేదని, చర్చలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సిద్ధంగా లేరని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలో మూడు రోజుల పాటు అమెరికా, ఉక్రెయిన్ అధికారుల మధ్య చర్చలు ముగిసిన తర్వాత ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కెన్నెడీ సెంటర్ ఆనర్స్‌కు హాజరయ్యే ముందు ఆయన మీడియాతో మాట్లాడుతూ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇంకా ప్రతిపాదనను చదవలేదని తెలిసి నేను కాస్త నిరాశ చెందాను. ఉక్రెయిన్ అధికారులు దీన్ని ఇష్టపడుతున్నారు. కానీ, ఆయన మాత్రం సిద్ధంగా లేరని అన్నారు. రష్యా ఈ ప్రతిపాదనకు అనుకూలంగానే ఉందని తాను భావిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ విషయంపై జెలెన్‌స్కీ స్పందించారు. చర్చల్లో పాల్గొన్న అమెరికా అధికారులతో తాను ఫోన్‌లో మాట్లాడానని, పూర్తి వివరాలు తెలుసుకున్నానని వెల్లడించారు. "శాంతిని సాధించడానికి అమెరికాతో కలిసి చిత్తశుద్ధితో పనిచేయడానికి ఉక్రెయిన్ కట్టుబడి ఉంది" అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. అయితే, శాంతికి మార్గం చాలా సంక్లిష్టంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మరోవైపు ఈ ప్రతిపాదనను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అధికారికంగా ఆమోదించలేదు. గత వారం ఆయన మాట్లాడుతూ, ఈ ప్రణాళికలోని కొన్ని అంశాలు ఆచరణ సాధ్యం కావని అన్నారు. కానీ, అమెరికా కొత్త జాతీయ భద్రతా వ్యూహాన్ని క్రెమ్లిన్ స్వాగతించింది. చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి మొగ్గు చూపడాన్ని తాము స్వాగతిస్తున్నామని తెలిపింది. ఈ రాజకీయ చర్చలు ఒకవైపు జరుగుతున్నప్పటికీ, ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మాత్రం ఆగలేదు. వారాంతంలో జరిగిన దాడుల్లో నలుగురు మృతి చెందారు. నిన్న ఒక్కరోజే ఖార్కివ్ ప్రాంతంలో జరిగిన షెల్లింగ్‌లో ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది గాయపడ్డారు.

## ప్రియుడి నిర్లక్ష్యంవల్లనే పర్వతారోహకురాలు మృతి

### ఆస్ట్రియా పోలీసులు కేసు నమోదు



**వియన్నా, డిసెంబరు 8:** ఆస్ట్రియాలో అత్యంత ఎత్తైన గ్రాస్‌గ్లాక్నర్ పర్వతంపై జరిగిన ఒక విషాద ఘటనలో 33 ఏళ్ల కెర్‌స్టిన్ గర్ట్‌నర్ అనే మహిళ చలికి గడ్డకట్టి ప్రాణాలు కోల్పోయింది. ఆమె మృతికితీవ్ర నిర్లక్ష్యమ్లే కారణమన్న ఆరోపణలపై ఆమె ప్రియుడు, అనుభవజ్ఞుడైన పర్వతారోహకుడు థామస్ ప్లాంబర్గర్ (39)పై అధికారులు హత్య కేసు నమోదు చేశారు. ఈ ఏడాది జనవరిలో కెర్‌స్టిన్, థామస్ ఇద్దరూ గ్రాస్‌గ్లాక్నర్ పర్వతాన్ని అధిరోహించడం ప్రారంభించారు. అనుకున్న సమయం కంటే రెండు గంటలు ఆలస్యంగా బయలుదేరడంతో వారు తీవ్ర ప్రతికూల వాతావరణంలో చిక్కుకున్నారు. మైనస్ 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, పెనుగాలుల ధాటికి కెర్‌స్టిన్ తీవ్రంగా అలసిపోయి, నీరసించిపోయింది. పర్వత శిఖరానికి కేవలం 150 అడుగుల దూరంలో ఉండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాసిక్యూటర్ల కథనం ప్రకారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో థామస్ సహాయం కోసం వెళ్తున్నానని చెప్పి కెర్‌స్టిన్‌ను అక్కడే ఒంటరిగా వదిలి వెళ్లాడు. చలి నుంచి రక్షణ కల్పించేందుకు తన వద్ద ఉన్న ఎమర్జెన్సీ దుప్పట్లు లేదా ఇతర సామగ్రిని కూడా ఆమెకు ఇవ్వలేదని వారు ఆరోపించారు. సహాయక బృందాలకు సమాచారం ఇవ్వడంలో గంటల తరబడి ఆలస్యం చేయడమే కాకుండా, తొలి కాల్ తర్వాత తన ఫోన్‌ను సైలెంట్‌లో పెట్టాడని తెలిపారు. తీవ్రమైన గాలుల కారణంగా సహాయక బృందాలు మరుసటి రోజు ఉదయానికి కానీ అక్కడికి చేరుకోలేకపోయాయి. అప్పటికే కెర్‌స్టిన్ మరణించింది. ఈ కేసులో థామస్‌పై తీవ్ర నిర్లక్ష్యంతో హత్యకు పాల్పడినట్లు అభియోగాలు మోపారు. నేరం రుజువైతే అతనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. అయితే, ఇది కేవలం ఒక దురదృష్టకర ప్రమాదమని అతని తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ 2026 ఫిబ్రవరి 19న జరగనుంది.

## ఎస్సీఎస్టీలకూ క్రీమీలేయర్ వర్తింపచేయడంపై కట్టుబడి ఉన్నా!

### చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కూడా క్రీమీలేయర్ విధానాన్ని వర్తింపజేయాలని తాను ఇచ్చిన తీర్పుపై సొంత వర్గం నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వెల్లడించారు. రిజర్వేషన్ల ఫలాలు నిజంగా వెనుకబడిన వర్గాలకు చేరాలన్నదే తన ఉద్దేశమని ఆయన తన వైఖరిని గట్టిగా సమర్థించుకున్నారు. భారత ప్రధాన న్యాయమూర్తి కుమారుడికి, గ్రామ పంచాయతీ పాఠశాలలో చదివిన ఒక కూలీ కుమారుడికి ఒకే రకమైన కొలమానం వర్తింపజేయడం రాజ్యాంగం చెప్పిన సమానత్వం ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. రిజర్వేషన్ ప్రయోజనాలు పొంది సుప్రీంకోర్టు జడ్జి అయ్యాక, ఇప్పుడు ఇతరులకు ఆ ఫలాలు అందకుండా చేస్తున్నానని తనపై ఆరోపణలు చేశారని గవాయ్ గుర్తు చేసుకున్నారు. ఈ విమర్శలు రాజ్యాంగ నిబంధనలపై అవగాహన లేమితో చేస్తున్నారని ఆయన అన్నారు.



# నెహ్రూ సేవలకు మరకలంటించలేరు

**స్వాతంత్ర్యపోరాటంలో బిజెపి పూర్వీకులేంచేశారు?**

**నెహ్రూ పేరు లేకుండా ఏ చర్చయినా జరపగలరా?**

**ప్రధాని మోడీ వ్యాఖ్యలకు గౌరవ్ గగోయ్ కౌంటర్**

**వందేమాతరంపై చర్చ ప్రజల దృష్టి మరల్చేవ్యూహామే: ప్రియాంకగాంధీ**

**అంతా రాజకీయమేనా? ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్**

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా లోక్‌సభలో నిర్వహించిన చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ ఆవేశపూరితంగా మాట్లాడుతూ బిజెపి, ఆర్ఎస్ఎస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. జాతీయ గీతంపై కాంగ్రెస్ పార్టీ 1937 నిర్ణయంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన విమర్శలకు ప్రతిస్పందిస్తూ, స్వాతంత్ర్య పోరాటానికి బిజెపి రాజకీయ పూర్వీకుల సహకారాన్ని గొగోయ్ ప్రశ్నించారు. "మీ రాజకీయ పూర్వీకులు వందేమాతరం ఉద్దేశాన్ని ఎప్పుడు నెరవేర్చారో నేను అడగాలనుకుంటున్నా? మీరు బ్రిటిష వారికి వ్యతిరేకంగా ఎప్పుడు తిరుగుబాటు చేశారు? బెంగాల్, రవీంద్రనాథ్ ఠాగూర్ సాంస్కృతిక వారసత్వాన్ని అర్థం చేసుకోవడంలో పాలక పార్టీ విఫలమైంది" అని తీవ్ర ఆరోపణలు చేశారు. అసోంలో డి-ఓటర్ సమస్యను ఎదుర్కొంటున్న బెంగాలీల దుస్థితిని ఎత్తి చూపారు. వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చి జాతీయగీతం చేసిందని గౌరవ్ గొగోయ్ వివరించారు. చర్చ ఏదైనా జవహర్‌లాల్ నెహ్రూ పేరు వాడకుండా మోడీ ప్రసంగం ఉండటం లేదన్నారు. "వందేమాతరం గీతానికి కాంగ్రెస్ సపోర్ట్ చేసింది. ఎంతో ప్రాధాన్యతనిచ్చి జాతీయగీతం చేసింది. ప్రధాని ప్రతి డిబేట్‌లోనూ నెహ్రూ పేరు, కాంగ్రెస్ పేరు వాడుకుంటారు. ఆపరేషన్ సింధూర్‌పై చర్చలో పండిట్ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస్ పేరు 50 సార్లు వాడారు. 75వ రాజ్యాంగ దినోత్సవంలో నెహ్రూ పేరు 15 సార్లు, కాంగ్రెస్ పేరు 26 సార్లు వాడారు. 2022లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో నెహ్రూ పేరు 20 సార్లు ఉపయోగించారు. మోడీకి, ఆయన టీమ్‌కు నేను ఒకటి చెప్పదలచుకున్నాను. మీరెంత కష్టపడినా సరే పండిట్ నెహ్రూజీ దేశానికి అందించిన సేవలపై ఎలాంటి మరక అంటదు" అని గౌరవ్ గొగోయ్ అన్నారు. ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారని, వాటి గురించి ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడరని, ఢిల్లీ పేలుళ్ల ప్రస్తావనే లేదని, ఢిల్లీ అయినా పహల్గాం అయినా ప్రజలను రక్షించే పరిస్థితిలో మనం లేమని గొగోయ్ విమర్శించారు. దేశవ్యాప్తంగా విమానాల రద్దుతో రోజుల తరబడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ, దీనిపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఈ సభ ద్వారా ప్రజలకు పరిస్థితిని వివరించాలని కోరారు. ప్రయాణికుల్లో అనేక మంది డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని, కొందరి ఇళ్లల్లో పెళ్లిళ్లు ఉన్నాయని, వృద్ధులైన బంధువులను చూసేందుకు వెళ్తున్నవారున్నారని, జనం డబ్బులు నష్టపోతున్నారని, విమానాశ్రయాల్లో ఎక్కడ చూసిన ఈ అలజడే కనిపిస్తోందని అన్నారు.

వందేమాతరంపై చర్చను ప్రభుత్వం దృష్టి మరల్చే వ్యూహమని వయనాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ గీతం దేశ ఆత్మలో ఒక భాగమని, దానిపై ఎటువంటి చర్చ జరగదన్నారు. సోమవారం లోక్‌సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ... బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కథనాన్ని ఏర్పాటు చేయడం, ప్రజల దృష్టిని మళ్లించడానికి స్వాతంత్ర్య సమరయోధులపై కొత్త ఆరోపణలు చేయడం అనే ద్వంద్వ ఉద్దేశ్యంతో అధికార పార్టీ ఈ అనవసరమైన చర్చను పిలిచిందని మండిపడ్డారు. "దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్ల గురించి, పేపర్ లీకేజీలు, నిరుద్యోగం కారణంగా యువత బాధపడుతున్నారు. పేదలకు రిజర్వేషన్లు నిరాకరించబడుతున్నాయి. మహిళలకు అన్యాయం జరుగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరిగిపోతున్నది. ప్రభుత్వం వీటిపై చర్చించ కూడదని, గతం నుండి వచ్చిన పరిణామాలను తవ్వి ప్రజల దృష్టిని మళ్లించాలని కోరుకుంటున్నది" అని ప్రియాంక గాంధీ ఘాటుగా సమాధానమిచ్చారు. మాజీ ప్రధాని నెహ్రూపై ప్రధాని మోడీ చేసిన విమర్శలను ప్రియాంక గాంధీ తిప్పికొడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సుభాస్ చంద్రబోస్ వంటి జాతీయ నాయకులు పాటపై తీసుకున్న నిర్ణయాల గురించి ప్రధానమంత్రి కీలక విషయాలను పంచుకోలేదని, కథలోని ఒకవైపు మాత్రమే ప్రస్తావించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరంలోని కొన్ని భాగాలను తొలగించాలనే డిమాండ్‌కు మతతత్వ మనస్తత్వం ఉందంటూ నెహ్రూ రాసిన లేఖను సభలో ప్రియాంక గాంధీ చదివి వినిపించారు. జాతీయ గీతం కాంగ్రెస్ రక్తంలోనే ఉందని, అది అలాగే ఉంటుందని, గత పరిణామాలకు సంబంధించిన వ్యర్థమైన చర్చలోకి లాగకూడదని సూచించారు. ప్రతిదీ స్వంతం చేసుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తోందని, తమది ప్రత్యేకమైన జాతీయ వాదమని చెప్పుకుంటోందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఎంపి అఖిలేష్ యాదవ్ ఆరోపణలు గుప్పించారు. ఇది నిజానికి జాతి వ్యతిరేకమని మండిపడ్డారు. వందేమాతరం జాతీయ గీతం ప్రతి భారతీయుడిదని, దానిని రాజకీయం చేయలేమన్నారు. అధికార బిజెపిని లక్ష్యంగా చేసుకుని యాదవ్ ఆరోపణలు గుప్పించారు. "మనదేశంలోని పాలక పార్టీ

## చిన్నారుల్లో ఏకాగ్రతను దెబ్బతీస్తున్న సోషల్‌మీడియా!

### స్వీడన్ శాస్త్రవేత్తల పరిశోధనలో తేలిన నిజాలు



**స్టాక్‌హోమ్, డిసెంబరు 8:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై రోజుకు అరగంటకు మించి గడిపే పిల్లల్లో క్రమేపీ ఏకాగ్రత తగ్గుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. దాదాపు 8,000 మందికి పైగా చిన్నారులపై నాలుగేళ్లపాటు నిర్వహించిన ఈ పరిశోధనలో ఆందోళనకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. స్వీడన్‌కు చెందిన కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, అమెరికాలోని ఒరెగాన్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ పరిశోధకులు సంయుక్తంగా నిర్వహించిన అధ్యయనంలో 9 నుంచి 14 సంవత్సరాల వయసున్న 8,324 మంది పిల్లల స్క్రీన్ అలవాట్లపై చేసిన సర్వేలో ఏకాగ్రత తగ్గుతున్నట్లు తేలింది. 9 ఏళ్ల వయసులో సగటున 30 నిమిషాలుగా ఉన్న సోషల్ మీడియా వాడకం, 13 ఏళ్లు వచ్చేసరికి రోజుకు 2.5 గంటలకు పెరిగింది. అనేక ప్లాట్‌ఫామ్‌లు 13 ఏళ్ల వయసును కనీస అర్హతగా నిర్దేశించినప్పటికీ, వాడకం అంతకంటే ముందే మొదలవుతున్నట్లు తేలింది. ఆసక్తికరంగా, టీవీ చూడటం లేదా వీడియో గేమ్‌లు ఆడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత లోపం కనిపించలేదని పరిశోధకులు స్పష్టం చేశారు. కేవలం సోషల్ మీడియా వాడకం మాత్రమే వారి ఏకాగ్రత సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నట్లు గుర్తించారు. ఈ పరిశోధన బృందానికి చెందిన ప్రొఫెసర్ టోర్కెల్ క్లింగ్‌బర్గ్ మాట్లాడుతూ.. "సోషల్ మీడియాలో నిరంతరం వచ్చే సందేశాలు, నోటిఫికేషన్లు పిల్లల దృష్టిని మరల్చుతాయి. ఏదైనా మెసేజ్ వచ్చిందేమోనన్న ఆలోచన కూడా వారి ఏకాగ్రతను దెబ్బతీస్తుంది. ఇదే ఈ సమస్యకు ప్రధాన కారణమని వివరించారు. పిల్లల సామాజిక, ఆర్థిక నేపథ్యం లేదా వారికి జన్యుపరంగా ఏడీహెచ్‌డీ లక్షణాలు ఉన్నాయాఅనే దానితో సంబంధం లేకుండా ఈ ప్రభావం కనిపిస్తోందని తెలిపారు. ఇప్పటికే ఏకాగ్రత లోపంతో బాధపడే పిల్లలు సోషల్ మీడియాను ఎక్కువగా వాడటం లేదని, సోషల్ మీడియా వాడకమే ఏకాగ్రత లోపానికి దారితీస్తోందని స్పష్టమైంది. వ్యక్తిగతంగా ఒక్కో చిన్నారిపై ఈ ప్రభావం తక్కువగా అనిపించినప్పటికీ, జనాభా స్థాయిలో చూస్తే ఇది సమాజంపై గణనీయమైన ప్రభావం చూపుతుందని పరిశోధకులు హెచ్చరించారు. ఈ అధ్యయన వివరాలు పీడియాట్రిక్స్ ఓపెన్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

## నటికిడ్నాప్, లైంగిక వేధింపుల కేసులో నటుడు దిలీప్‌కు రిలీఫ్

### నిర్దోషి అని తేల్చిన ఎర్నాకుళం కోర్టు



**ఎర్నాకుళం, డిసెంబరు 8:** మళయాళనటి కిడ్నాప్, ఆమెపై లైంగిక దాడికి పాల్పడిన కేసు ఎనిమిదేళ్లక్రితం కేరళలో సంచలనం సృష్టించింది. ఏళ్లుగా సాగుతున్న విచారణ ఈకేసు ఇపుడు కీలక మలుపు తిరిగింది. నిందితుల్లో ఒకరైన ప్రమఖ నటుడు దిలీప్‌ను కేరళలోని ఎర్నాకుళం కోర్టు సోమవారం నిర్దోషిగా తేల్చింది. అత్యాచారం కుట్ర వంటినేరాలకింద ఆరుగురిని న్యాయస్థానం దోషులుగా తేల్చింది. మళయాళం, తమిళం తెలుగుచిత్రాల్లో నటించిన ప్రముఖ నటి 2017 ఫిబ్రరి 17న కిడ్నాప్‌కు గురయింది. ఆరోజు రాత్రి రెండు గంటలపాటు ఆమెను తన కారులోనే లైంగిక వేధింపులకు గురిచేసిన దుండగులు తర్వాత అక్కడినుంచి పారిపోయారు. కోచ్చిలో జరిగిన ఈ ఘటనలో పోలీసులు పదిమందిపై కేసునమోదుచేసారు. వారిలో దిలీప్‌కూడా ఒకరు. వారిపై కిడ్నాప్ లైంగిక వేధింపులు గ్యాంగ్‌రేప్, ఉద్దేశ్యపూర్వకంగా ఆధారాలు చెరిపివేయడం వంటి అభియోగాలకింద కేసులునమోదయ్యాయి. ఈ కేసులో 2017లో తొలిఛార్జిషీటు నమోదయింది. అదే ఏడాదిజులైలో దిలీప్ అరెస్టు అయ్యాడు. నాలుగునెలల తర్వాత బెయిల్‌పై వచ్చాడు. కేరళపోలీసులు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారనిఆరోపించిన దిలీప్ సిబిఐ దర్యాప్తునకు డిమాండ్‌చేసారు. ఆ అభ్యర్థన తిరస్కరించింది. ఈకేసులో తనకు ఎలాంటిప్రమేయం లేదని చెపుతూ వచ్చిన దిలీప్ తాజాతీర్పుపై స్పందించాడు. ఇదినాపై జరిగిన కుట్ర అన్నారు.

## సంక్షిప్తంగా..

### భారత్‌తో యుఎస్ బలమైన బంధంతోనే చైనాపై ఆధిపత్యం



**వాషింగ్టన్, డిసెంబరు 8:** ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనాతో జరుగుతున్న వ్యూహాత్మక పోటీలో ఆధిపత్యం పొందేందుకు భారత్‌తో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని అమెరికా వార్షిక డిఫెన్స్ పాలసీ బిల్లు పేర్కొంది. 'ది నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్-2026ను కాంగ్రెషనల్ నాయకులు ఆదివారం విడుదల చేశారు. దీనిలో అమెరికా రక్షణ మంత్రి భారత్‌తో డిఫెన్స్ రంగంలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఇందుకోసం విదేశాంగ శాఖ మంత్రితో సమన్వయం చేసుకోవాలని వెల్లడించింది. అప్పుడే ఇండో-పసిఫిక్‌లో చైనాపై ఆధిపత్యం సాధ్యమవుతుందని వెల్లడించారు. ఇందుకు క్వాడ్ కూటమి వంటివి ఉపయోగపడతాయని వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ సెక్యూరిటీ డైలాగ్ వంటి సంప్రదింపుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సదరు బిల్లులో పేర్కొంది. ఇది భారత్-అమెరికా మధ్య 2008లో జరిగిన పౌర అణుఒప్పంద పురోగతిని సమీక్షించాలని సూచించింది. ఇక ఈ చట్టం అమల్లోకి వచ్చిన 180 రోజుల్లో అమెరికా విదేశాంగ మంత్రి సంయుక్త అంచనాలను నివేదిక రూపంలో ఇవ్వాలని సూచించింది.

### హారిద్వార్ శౌర్యయాత్రలో ఉద్రిక్తతలు



**హారిద్వార్, డిసెంబరు 8:** ఉత్తరాఖండ్‌లోని హారిద్వార్‌లో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. భజరంగ్ దళ్ నిర్వహించిన శౌర్య యాత్రపై గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు రువ్వడంతో జ్వాలాపూర్ ప్రాంతంలో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సమాచారం అందుకున్న పోలీసులు, ఉన్నతాధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. భజరంగ్ దళ్ ఆదివారం సాయంత్రం హారిద్వార్‌లోని మూడు వేర్వేరు ప్రాంతాల నుంచి శౌర్య యాత్రను ప్రారంభించింది. ఈ యాత్ర జ్వాలాపూర్‌లోని రామ్ చౌక్ వద్దకు చేరుకోగానే కొందరు దుండగులు రాళ్లతో దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన భజరంగ్ దళ్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఇంతలో కొందరు కార్యకర్తలు బుల్డోజర్‌తో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్తత మరింత పెరిగింది.

### కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు సుప్రీం నోటీసులు



**బెంగళూరు, డిసెంబరు 8:** కర్ణాటక రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై చర్చ జరుగుతున్న వేళ, సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో వరుణ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె. శంకర అనే వ్యక్తి ఈ పిటిషన్ దాఖలు చేశారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనల ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆ అభ్యర్థనను న్యాయస్థానం తిరస్కరించడంతో, ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. తాజాగా, శంకర పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యకు జారీ చేసిన నోటీసుల్లో పేర్కొంది.

### థాయ్ - కంబోడియా సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణలు : సైనికుని మృతి



**బ్యాంకాక్, డిసెంబరు 8:** థాయ్‌లాండ్-కంబోడియా సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు భగ్గుమన్నాయి. ఉబోన్ రాట్చథాని ప్రావిన్స్‌లో థాయ్ దళాలపై కంబోడియా కాల్పులు జరిపాయి. దీంతో థాయ్ సైన్యం వైమానిక దాడులకు దిగింది. కంబోడియా పోస్టులు, ఆయుధ డిపోలే లక్ష్యంగా బాంబుల వర్షం కురిపించారు. ఈ క్రమంలో సరిహద్దుల్లో మరోసారి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ఓ థాయ్ సైనికుడు మృతి చెందినట్లు థాయ్ సైన్యం వెల్లడించింది. ఈ ఘర్షణలకు సంబంధించి ఇరు పక్షాలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నాయి. కంబోడియా సైన్యం తొలుత దాడులను మొదలు పెట్టినట్లు థాయ్ అధికారులు చెబుతుండగా..ఈ వాదనను కంబోడియా ఖండించింది. థాయ్ దళాలే తొలుత కాల్పులు జరిపినట్లు కంబోడియా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

# సిద్ధూ భార్యను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి!

## కర్ణాటక డిప్యూటి సిఎం డికెశివకుమార్



**బెంగళూరు, డిసెంబరు 8:** పంజాబ్ ముఖ్యమంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీలో తీవ్ర పోటీ ఉందని, రూ.500 కోట్లు చెల్లిస్తే ఎవరైనా ముఖ్యమంత్రి కావొచ్చని కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్ సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఐదారుగురు సీనియర్ నేతలు ఆ పదవిని ఆశిస్తున్నారని చెబుతూ సిద్ధూను వారు ఎదగనివ్వడం లేదని ఆరోపించారు. రూ.500 కోట్లు ఇచ్చే స్థోమత తమకు లేకపోవడంతో సిద్ధూకు సీఎం సీటు దక్కలేదని ఆమె చెప్పారు. ఈ వ్యాఖ్యలు అటు పంజాబ్ తో పాటు ఇటు కాంగ్రెస్ పార్టీలోనూ సంచలనంగా మారాయి. నవజ్యోత్ కౌర్ చేసిన ఆరోపణలపై బీజేపీ నేతలు స్పందిస్తూ పంజాబ్ సీఎం పోస్టుకే 500 కోట్లు ఉంటే కర్ణాటక సీఎం పోస్టుకు ఎంత చెల్లించాలో అంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో నవజ్యోత్ కౌర్ ఆరోపణలు, బీజేపీ నేతల విమర్శలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సీఎం పోస్టుకు కోట్లు చెల్లించాలన్న వ్యాఖ్యలను ఖండిస్తూ అలాంటి ఆరోపణలు చేసిన వారిని వెంటనే మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని అన్నారు. ఓ మంచి పిచ్చాసుపత్రి చూసి వారిని అందులో చేర్పించాలని, మంచి వైద్యం అందేలా చూడాలని డీకే శివకుమార్ వ్యాఖ్యానించారు. ఆమెను మంచి మానసిక ఆసుపత్రిలో చేర్చాల్సి అన్నారు. డీకే శివకుమార్ సోమవారం కర్ణాటక గవర్నర్ గులాబ్ చంద్ కటారియాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేశారా అని ప్రశ్నించగా అందులో ఏమాత్రం నిజం లేదన్నారు. రూ.500 కోట్ల సూట్‌కేస్ ఇచ్చినవారు మాత్రమే సీఎం అవుతారనడంలో అర్థం లేదన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలల్లో నిజం లేదన్నారు.

# శ్రీకృష్ణుని పెళ్లాడిన యువతి! బరాత్, వైభవంగా వేడుక

**లక్నో, డిసెంబరు 8:** ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌కు చెందిన యువతి ఏకంగా శ్రీకృష్ణుడినే పెళ్లాడింది. అమితంగా ఆరాధించే యువతి, సాక్షాత్తూ ఆ శ్రీకృష్ణుడినే భర్తగా ప్రకటించుకుంది. గ్రామమంతా తరలివచ్చి ఈ పెళ్లి తంతును ఆసక్తిగా తిలకించడం విశేషం. బుడాన్ జిల్లాకు చెందిన 28 యేళ్ల మహిళ హిందూ సంప్రదాయ వేడుకలో కృష్ణుడి విగ్రహాన్ని వివాహం చేసుకోవడం విస్తృత చర్చకు దారితీసింది. పోస్టు గ్రాడ్యుయేట్ అయిన పింకీశర్మ కుటుంబం, బంధువులు, గ్రామ నివాసితుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ఈ వివాహ తంతు ముగించారు. ఇస్లాంనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బైయూర్ కాశీమాబాద్ గ్రామంలో జరిగిన ఈ ప్రత్యేకమైన వేడుక పలువురి దృష్టిని ఆకర్షించింది. దైవిక వరుడితో సంప్రదాయ వివాహం ఈ సందర్భంగా పింకీ ఇంటిని అలంకరించారు. ఆమె సమీప బంధువు ఇంద్రేష్‌కుమార్ వరులి అలంకరించిన శ్రీకృష్ణుడి విగ్రహాన్ని వివాహ మండపానికి తీసుకొని వచ్చారు. దాదాపు 125 మందితో ఊరేగింపుగా తరలివచ్చారు. పింకీ విగ్రహాన్ని తన చేతులతో ఎత్తుకొని ఆచారాల కోసం వేదికపైకి అడుగుపెట్టింది. ఆమె దేవుడితో దండలు మార్చుకుంది. తరువాత సిందూర వేడుక జరిగింది. వేడుకల్లో భాగంగా బృందావనం నుంచి వచ్చిన కళాకారులు భక్తి నృత్యాలు చేశారు. మొత్తం గ్రామమంతా వివాహ విందును సిద్ధం చేశారు. పింకీ ఏడు సంప్రదాయ వివాహ రౌండ్ల కోసం కృష్ణ విగ్రహాన్ని మోసుకెళ్లి పవిత్ర అగ్ని చుట్టూ ప్రదక్షిణ చేసింది. వీడ్కోలు వేడుక మరుసటి రోజు ఉదయం జరిగింది. ప్రస్తుతం ఆమె తన తల్లిదండ్రుల ఇంట్లో నివసిస్తోంది. దాదాపు నాలుగు నెలల క్రితం, ఆమె దైవిక జోక్యంగా భావించిన ఒక అనుభవాన్ని అనుభవించిందట. బాంకే బిహారీ ఆలయంలో ప్రసాదం స్వీకరిస్తున్నప్పుడు, ఒక బంగారు ఉంగరం ఆమె కండువాలో పడింది. దీంతో ఇది వరమని పింకీ నమ్మింది. అందుకే తానిక ఏ మానవుడిని వివాహం చేసుకోనని, కృష్ణుడిని మాత్రమే వివాహం చేసుకుంటానని నిర్ణయించుకుంది. ఇటీవల అనారోగ్యంగా ఉన్నప్పుడు బృందానం ద్వారా బరువైన కృష్ణ విగ్రహాన్ని మోసుకెళ్లి గోవర్ధన పరిక్రమను పూర్తిచేసిన



తర్వాత కోలుకుంది. ఇది తన వివాహానికి మరొక సంకేతంగా భావించిదట. తన జీవితం దేవునికి అంకితమని పింకీ వెల్లడించింది. తన జీవితంలో విద్యతోపాటు, భక్తి, కృష్ణుడికి లొంగిపోవడంతోనే తనకు శాంతి అని తెలిపింది. కాగా ఇలా కృష్ణుడ్ని వివాహమాడిన ఘటనలు యుపిలో గతంలోనూ కూడ నమోదయ్యాయి.

# విశ్వవిద్యా కేంద్రంగా తెలంగాణ



## 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధనలో విద్య, వైద్య రంగాలే వెన్నెముక

### విద్యారంగ అభివృద్ధిపై గ్లోబల్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్‌లో మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ప్రపంచ విద్యా కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌లో నాలెడ్జ్ షేరింగ్, స్కిల్ ట్రైనింగ్‌కే అధిక ప్రాధాన్యం ఉంటుంది తప్పితే, కేవలం లాభార్జన ధ్యేయంగా ఉండే విద్యా వ్యవస్థ ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ –2047వి విజన్‌లో భాగంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడంలో వైద్య, విద్యారంగాలే వెన్నముకగా నిలుస్తాయన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా ..తెలంగాణ యాజ్ ఏ గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్.. అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో మంత్రి దామోదర రాజనర్సింహ ప్రసంగించారు. బాలికా విద్యకు పెద్దపీట వేస్తూ, బాలికా విద్య ప్రాముఖ్యతపై మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "పేద, మధ్య తరగతి కుటుంబాల నుంచి వచ్చే అమ్మాయిలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నర్సింగ్ వంటి వృత్తి విద్యా కోర్సులు ఎంతో దోహదపడతాయని.. వారి కలలను సాకారం చేసేందుకే తెలంగాణ ప్రభుత్వం గతేడాది కొత్తగా 16 నర్సింగ్ కళాశాలలను ప్రారంభించిందన్నారు. కేవలం డిగ్రీలు ఇవ్వడమే కాదని, అంతర్జాతీయ స్థాయిలో వారికి ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసం నర్సింగ్ విద్యార్థులకు జర్మన్, జపనీస్, ఇంగ్లిష్ భాషల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామన్నారు. తద్వారా తెలంగాణ ఆడబిడ్డలు విదేశాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.

నైపుణ్యంతో కూడిన విద్యే అసలైన ఆస్తి అని, సామాన్యుడి ఆశయ సాధనకు విద్యే ప్రధాన ఆయుధమన్నారు. ప్రస్తు త ప్రపంచంలో కేవలం పుస్తక జ్ఞానం ఉంటే సరిపోదని, నైపుణ్యాభివృద్ధి, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మిళితమైన విద్య అవసరమని తెలిపారు. అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్యను అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 47 విశ్వవిద్యాలయాలు, 1,951 ఉన్నత విద్యా సంస్థలు ఉన్నాయన్నారు. దేశంలోనే అత్యధిక కళాశాల సాంద్రత కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. గ్రాస్ ఎన్‌రోల్ మెంట్ రేషియోలో తెలంగాణ దేశంలోని టాప్5లో నిలిచిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంస్కరణ లను మంత్రి వివరిస్తూ.. సామాజిక అసమా నతలను తొలగించి, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ (వైఐఆర్ఎస్)ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని నెలకొల్పామన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆస్ట్రియాకు చెందిన ఆల్ఫా సంస్థతో కలిసి డ్యుయల్ అప్రెంటిస్‌షిప్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తున్నట్టు మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి ప్రతి పౌరుడిని నైపుణ్యవంతుడిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని, ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు, విద్యావేత్తలకు మంత్రి పిలుపునిచ్చారు. తాను చదువుకుని రాజయకీయాల్లోకి వచ్చే సమయంలో కేశవరావు గారు విద్యాశాఖ మంత్రిగా ఉండేవారని, ఇప్పుడు ఆయనతో కలిసి విద్యా రంగానికి సంబంధించిన చర్చలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నిపుణులు ఇచ్చిన సూచనలను తప్పకుండా పరిగణలోకి తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు.



# దేశ ఆర్థిక రంగానికి హైదరాబాద్ పిల్లర్ వంటిది

### కేంద్రమంత్రి జి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047లో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడే ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టార న్నారు. ఈ పదేళ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ కేవలం తెలంగాణ రాష్ట్ర రాజధానే కాదని.. దేశంలో కీలకమైన ఆర్థిక నగరమన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ ఆర్థిక రంగానికి హైదరా బాద్ పిల్లర్ వంటిదన్నారు. ఫార్మా హబ్‌గా, ఏరోస్పేస్ సెంటర్‌గా హైదరాబాద్ అవతరించిం దని కిషన్ రెడ్డి అన్నారు. పార్టీలకతీతంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాల్సిన అవసరం ఉంద న్నారు. వికసిత్ భారత్ సాధన లో రాష్ట్రాలు భాగస్వామ్యం కావాలన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీ ఉండాలని కిషన్‌రెడ్డి సూచించారు. పెట్టుబడులకు భారత్ స్వర్గధామమని.. సురక్షితమైన దేశం అని కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం అనేక రంగాల్లో ప్రగతి సాధించిందని.. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కూడా అద్భుతంగా సహకరిస్తోందని చెప్పారు. వికసిత్ భారత్ 2047లో తెలంగాణది అత్యంత కీలకమైన పాత్ర అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గుర్తుచేశారు.

# కాలుష్యం తగ్గింపునకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం

### చర్చలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** కాలుష్యాన్ని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచుతున్నట్టు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గ్లోబల్ తెలంగాణ రైజింగ్ సమ్మిట్–2047 లో భాగంగా మొదటిరోజైన సోమవారం రవాణా రంగంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణ కొత్త ఆశయంతో పురోగమిస్తున్నందున, తమ ప్రజా ప్రభుత్వం క్లీన్ మొబిలిటీని కేవలం పర్యావరణ లక్ష్యంగా కాకుండా, ప్రజారోగ్యం, ఆర్థిక వృద్ధి, ఇంధన భద్రతతోపాటు పట్టణ నివాసయోగ్యతకు ప్రాథమిక స్తంభంగా చూస్తుందన్నారు. 2047 నాటికి తెలంగాణ జీరో ఎమిషన్ మొబిలిటీలో దిక్సూచిగా ఎదగాలన్నారు. మా దీర్ఘకాలిక దృష్టి భారతదేశం నికరజీరో నిబద్ధతలు, తెలంగాణ రైజింగ్ విజన్ 2047తో సమానంగా ఉంటుందన్నారు.

తాము సురక్షితమైన, స్మార్ట్, డిజిటల్, పారదర్శకమైన, స్థిరత్వ లక్ష్యాలతో పూర్తిగా అనుసంధానించబడిన రవాణా పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామని.. అందులో ఆధునీకరించబడిన మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికతలు, బలమైన పాలన సంస్కరణలు ఉన్నాయన్నారు. ఎలక్ట్రిక్ మొబిలిటీని వేగవంతం చేయడానికి, తెలంగాణ దేశంలో అత్యంత ఉదారమైన ఈవిలకు ప్రోత్సాహక విధానాలలో ఒకదాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జీవెం ఎంఎస్ నం. 41 (16.11.2024) కింద, మేము డిసెంబర్ 31, 2026 వరకు అన్ని ఈవిలకు రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ రుసుమును 100 శాతం మినహాయింపు మంజూరు చేశామన్నారు. ఇది ఈవి స్వీకరణలో గణనీయమైన పెరుగుదలకు దోహదపడిందన్నారు. ఈవి వ్యాప్తి 0.60శాతం (డిసెంబర్ 2023) నుండి 1.39 శాతం (నవంబర్ 2025)కి పెరిగింది... డిసెంబర్ 2023, నవంబర్ 2025 మధ్య, రూ. 806.85 కోట్ల విలువైన పన్ను రాయితీలు 1,59,304 ఈవిలకు మద్దతు ఇచ్చాయని.. ఈ సంఖ్యలు వేగంగా పెరుగుతున్న వినియోగదారుల విశ్వాసం, పరిశ్రమ ప్రతిస్పందనను సూచిస్తాయన్నారు. తేది 30.09.2024న నోటిపై చేయబడిన వాహన స్క్రాపేజ్ పాలసీలో గ్రీన్ టాక్స్ మినహాయింపు, పెండింగ్ జరిమానాల మినహాయింపు, పాత వాహనాలను స్క్రాప్ చేసిన తర్వాత కొత్త వాహనాలను కొనుగోలు చేసినందుకు పన్ను రాయితీలు ఉన్నాయన్నారు. తెలంగాణలో 3 ఫంక్షనల్ రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీస (ఆర్‌విఎస్)లు ఉన్నాయన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో, 2,000 కంటే ఎక్కువ ప్రభుత్వ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో (నవంబర్ 2025 వరకు), 2,390 ప్రభుత్వ, 1,097 ప్రైవేట్ వాహనాలు స్క్రాప్ చేయబడ్డాయని మంత్రి పొన్నం తెలిపారు.

ఇది పరిశుభ్రమైన గాలి, సురక్షితమైన రోడ్లు, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుందన్నారు. పారదర్శక, సాంకేతికతతో నడిచే పరీక్షా పర్యావరణ వ్యవస్థను నిర్మించడం కోసం తాము 37 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను (ఏటిఎస్) ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# సమ్మిట్‌లో వ్యవసాయ ఉద్యాన స్టాళ్లు

### ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో వ్యవసాయ ఉద్యాన స్టాల్స్‌ను వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్లోబల్ సమ్మిట్ తో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తంమైందన్నారు. ముఖ్యంగా తెలంగాణ పురోభివృద్ధి లో వ్యవసాయ రంగం కీలక పాత్ర ప్రతిబింబిచేలా గ్లోబల్ సమ్మిట్ లో శాఖాపరమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో చోదక శక్తిగా వ్యవసాయ రంగం మారనుందని వెల్లడించారు.



# రాష్ట్రవ్యాప్తంగా 4 లేన్ల రోడ్లు

### గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తమ ప్రభుత్వ విజన్ ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు రాబోతున్నాయని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ మంతా గ్లోబల్ సమ్మిట్ వైపు ఆసక్తిగా చూస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులందరం యూనిటీగా పని చేస్తున్నా మన్నారు. స

2034 వరకు 1 ట్రిలియన్ ఎకాన మీగా.. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదా రులు, ఎలివేటెడ్ కారిడార్లు, కొత్త ఎయిర్పోర్టులు, డ్రైపోర్ట్ నుండి కోస్టల్ ఏరియా కనెక్టివిటీ, సౌత్ ఇండియా స్టేట్స్ కనెక్టివిటీ కారిడార్, గ్రీన్ ఫీల్డ్ హైవేలు లాంటి ప్రణాళికతో వెళ్తున్నామన్నారు. మా విజన్ ప్రకారం తెలంగాణ వ్యాప్తంగా రానున్న రోజుల్లో పూర్తిగా 4లేన్ల రోడ్లు రాబోతున్నాయన్నారు. మంచి రోడ్లు ఉంటే.. గ్రామీణ తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. పరిశ్రమలు వస్తాయి. యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతా యన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి అమరావతి, భారత్ ఫ్యూచర్ సిటీ నుండి బెంగళూరు, చెన్నై గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బుల్లెట్ ట్రైన్ కారిడార్లు రాబోతున్నాయని.. ఇది రాష్ట్ర అభివృద్ధిలో గేమ్ చేంజర్‌గా నిలవబో తున్నాయన్నారు.

ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్ చేయడమే మా లక్ష్యమని ప్రకటించారు.

తెలం గాణలో ప్రతిపక్షం లేదని, తమ కుటుంబంలో ఒక్కొక్కరు పదివేల కోట్లు తిన్నారని కవిత ఆరోపిస్తోంది.. కేసీఆర్ కేబినెట్ మంత్రులపై కవిత చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.

# గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్‌రెడ్డి పాలన



## 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ రాష్ట్రం ఎదుగుతోంది

### నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీ, నెహ్రూ మార్గంలో పాలనను కొనసాగిస్తున్నారని తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047లో పాల్గొన్న నోబెల్ బహుమతి గ్రహీత కైలాస్ సత్యార్థి అన్నారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందన్నారు. ఈ రాష్ట్రం ప్రత్యేక విజన్ దిశగా ముందుకెళ్తోందన్నారు. రాష్ట్రంలోని 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని, మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే అవకాశం కల్పించారన్నారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తుందన్నారు. 2047లోగా 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణ రాష్ట్రం మారుతుందని కైలాస్ సత్యార్థి అన్నారు. నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని పాలసీలు తేవాలని గాంధీజీ తొలి ప్రధాని అయిన నెహ్రూకు దిశానిర్దేశం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సంస్కృతి, కళలు, టెక్నాలజీ, పరిశ్రమల హబ్‌గా ఎదిగిందన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అసాధ్యమన్నారు. సమస్యలకు ప్రతి భారతీయుడూ ఒక పరిష్కారం చూపిస్తాడని చెప్పానని, ఐకమత్యం, శాంతియుత పరిస్థితుల తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మారిన పరిస్థితుల్లో మొత్తం ప్రపంచాన్ని ఒకే కుటుంబంగా చూస్తామని, ప్రతి మనిషి బాగుండాలని మనం కోరుకుంటామన్నారు. ప్రపంచవ్యాప్తంగా హింస, అశాంతి పెరుగుతోందని, ప్రపంచం ఎదుర్కొనే అనేక సమస్యలకు భారత్ వద్ద పరిష్కారాలున్నాయని కైలాస్ సత్యార్థి అన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమల హబ్‌గా తెలంగాణ మారుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వాల నినాదం కావాలని కైలాస్ సత్యార్థి అన్నారు.

**పదేళ్లలో రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తాం: ఎరిక్**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047లో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ డైరెక్టర్ ఎరిక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వల్ప కాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలు నిర్దేశించుకుని ముందుకెళ్లాల్సి ఉంటుందన్నారు. స్పష్టమైన ఆలోచనలతో తెలంగాణ సీఎం పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎరిక్ పొగిడారు. భారత్‌లో నైపుణ్యానికి, సృజనాత్మకతకు కొదవ లేదని, సాంకేతిక పరిజ్ఞానంలో ఇక్కడి యువత ముందున్నారని అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో అనేక ప్రాజెక్టులు నిర్మిస్తామని, రాష్ట్రంలో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు పెట్టనుందని, రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్న ఎరిక్ గ్లోబల్ సమ్మిట్‌లో స్పష్టం చేశారు.

# రూ.25 వేల కోట్లతో గ్రీన్‌డేటా సెంటర్

### పారిశ్రామికవేత్త కరణ్ అదానీ

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** సోమవారం ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పలువురు జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమాధిపతులు పాల్గొన్నారు. అందులో భాగంగా ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కుమారుడు ఏపిసెజ్ ఎండీ కరణ్ అదానీ పాలొనగన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ. 25 వేల కోట్లతో గ్రీన్‌డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగిస్తూ.. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని అన్నారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నామని వెల్లడించారు. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందన్నారు. దేశంలోనే తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నామని వెల్లడించారు. హైదరాబాద్‌లో తయారయ్యే యూఏవీలను సైన్యానికి అందిస్తామన్నారు. ఇక్కడ తయారయ్యే యూఏవీలను ప్రపంచ మార్కెట్‌లోనూ విక్రయించనున్నట్లు తెలిపారు. తెలంగాణలో రూ. 25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లాజిస్టిక్స్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోందని కరణ్ అదానీ అన్నారు.

# భారీ పోలీసు పహారాలో గ్లోబల్ సమ్మిట్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కందుకూర్‌లో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఫ్యూచర్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్ సోమవారం భారీ పోలీసు పహారా మధ్య అట్టహాసంగా మొదలయ్యింది. విదేశీ ప్రముఖులతో పాటు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్న ఈ సమ్మిట్‌లో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఉండేందుకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు అడుగడుగునా పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. డిజిపి శివధర్ రెడ్డి సహా సీనియర్ అధికా రులందరు సమ్మిట్ జరిగిన ప్రాంగణంలోనే వుండడం విశేషం. ఈ సమ్మిట్ కోసం గ్రేహౌండ్స్‌తో పాటు ఆక్టోపస్ బలగాలు రంగంలో దిగిన విషయం తెలిసిందే. సమ్మిట్ జరిగిన ప్రాంగణంలో వెయ్యికి పైగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా అడుగడుగునా సాయుధ పోలీసులను పహారాగా మొహరించి భద్రతను సీనియర్ అధికారులు నిరంతరం పర్యవేక్షించారు.

> **శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీ వరకు అడుగడుగునా పహారా**

రాష్ట్ర సర్కారు కొత్తగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో సోమవారం మొదలైన గ్లోబల్ సమ్మిట్‌కు ఉన్నతస్థాయిలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇంతటి స్థాయిలో సమ్మిట్ జరగడం ఇదే తొలిసారి కాగా ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రముఖులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవడం సమ్మిట్ స్థాయిని మరింత పెంచింది. ఈ అంతర్జాతీయ సమ్మిట్ కోసం పోలీసు శాఖ నెల రోజుల నుంచి భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తుండడం తెలిసిందే. పోలీసు అధికారులతో పాటు పౌర అధికారులు ఫ్యూచర్ సిటీలోనే మకాం వేసి ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తుండడం విదితమే. సమ్మిట్ విజయవంతమై లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను రాష్ట్రంలో వచ్చేలా చేసేందుకు సిఎం రేవంత్ రెడ్డి సహా మంత్రులు కృషి చేస్తున్న తరుణంలో పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చేబట్టింది. బందోబస్తు ఏర్పాట్లను డిజిపి శివధర్ రెడ్డి సహా సీనియర్ అధికారులు దగ్గ రుండి పర్యవేక్షించారు. సోమవారం నాటి మొదటి రోజు సదస్సులో అనేక మంది ప్రముఖులు పాల్గొనగా వీరిలో పలువురు శంషాబాద్ విమా నాశ్రయంలో దిగి ఫ్యూచర్ సిటీకి రాగా మరికొందరు రోడ్డు మార్గాన వచ్చారు. సమ్మిట్‌కు వచ్చిన ప్రతినిధులు, ప్రముఖుల కోసం రహదారి వెంట ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఫ్యూచర్ సిటీ సమీపంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఈ సమ్మిట్‌కు ఆటంకం కలిగించేందుకు కొందరు కుట్ర పన్నుతున్నట్లు అందిన సమాచారంపై పోలీసు శాఖ అప్రమత్త మయ్యింది. సమ్మిట్ జరగనున్న ప్రాంగణమంతో పాటు రాకపోకలు సాగిన ప్రాంతాలలో పోలీసు జాగిలాలచే క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముందస్తు భద్రత కోసం ఫైర్ సర్వీస్, వాటర్ వర్క్స్ విభాగాల సిబ్బందిని అక్కడ మొహరించారు.



**ఆకట్టుకున్న పోలీస్ స్టాల్**

కాగా సమ్మిట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు స్టాళ్లను ఏర్పాటు చేయగా ఇందులో పోలీసు శాఖ స్టాల్ అందరిని ఆకట్టుకుంది. తెలంగాణ పోలీసు శాఖ తరఫున సైబర్ సెక్యూరిటీ బ్యూరో, మహిళా భద్రతా విభాగం సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలను పంచారు. ఆంగ్లంలో వున్న ఈ కరపత్రాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. దీంతో పాటు పోలీసు శాఖ సాధించిన విజయాలను కూడా వివరించారు.

# తొలిరోజు 12 అంశాలపై చర్చా వేదికలు ఏర్పాటు

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** రెండు రోజులపాటు జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047లో భాగంగా సోమవారం 12 అంశాలపై చర్చలు జరిగాయి. సోమవారం మధ్యాహ్నం గ్లోబల్ సమ్మిట్‌ను గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ ప్రారంభించారు. ప్రారంభోత్సవ సమావేశం ముగియగానే వివిధ అంశాలపై చర్చ లు జరిగాయి. ప్రపంచంలో వస్తున్న మార్పులు, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఈ చర్చలను సమ్మిట్‌ట్ ప్రధానవేదిక వద్ద ఏర్పాటు చేసిన హాళ్లలో ప్యానెల్ డిస్కషన్లు జరిగాయి. తొలిరోజు 12 అంశాలపై చర్చా వేదికలను మంత్రుల ఆధ్వర్యంలో నిపుణులు, మేధావులతో చర్చించారు. రాష్ట్ర భవిష్యత్తు ఇంధనం, గ్రీన్‌ఎనర్జీ దిశలో ముందడుగుపై తొలిరోజు చర్చ జరిగింది. ఎలక్ట్రిక్ వాహనాలు, నాన్‌ఎమిషన్ టెక్నాలజీపై, సాంకేతికరంగంలో సెమీకండక్టర్, ఫ్రంటియర్ టెక్నాలజీపై చర్చ, విద్యారంగంలో తెలంగాణను గ్లోబల్ సెంటర్‌గా తీర్చిదిద్దే వ్యూహంపై చర్చించారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో తెలంగాణ అభివృద్ధిపై చర్చించారు. సాంకేతికత, నైపుణ్యాలు, పెట్టుబడి భాగస్వామ్యంపై ఆస్ట్రేలియా, కొరియాతో అనే అంశంపై చర్చించారు. ఆసియా దేశాలతో రాష్ట్ర ఆర్థిక భాగస్వామ్యంపై, గిగ్ వర్కర్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఉద్యోగాల భవిష్య త్తుపై, రైతుల ఆదాయం పెంపొందించే వ్యూహాలపై, కెనడాతో భాగస్వామ్యం, పారిశ్రామికవేత్తలుగా మహిళల సాధికారత వంటి అంశాలపై చర్చించారు.

# 300 వార్డులుగా జిహెచ్‌ఎంసి

## నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, డిసెంబరు 8,** ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిమితుల విస్తరణ, కోర్ అర్బన్ రీజియన్ మొత్తం విలీనం నేపథ్యంలో వార్డుల సంఖ్యను పునర్నిర్వచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్‌ఎంసీలో మొత్తం 300 ఎన్నికైన వార్డులను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. మెట్రోపాలిటన్ ఏరియా అర్బన్ డెవలప్మెంట్ శాఖ జారీ చేసిన జివోఎంఎస్ 266 ప్రకారం, జీహెచ్‌ఎంసీ కమిషనర్ సమర్పించిన వార్డ్ రీఆర్గనైజేషన్ ఫ్రేమ్‌వర్క్ అధ్యయన నివేదికను పరిశీలించిన తరువాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ అధ్యయనం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సిజిజి) ఆధ్వర్యంలో చేపట్టబడింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలో, విస్తరించిన నగర పరిమితులు, జనాభా గణాంకాలు, సేవల డెలివరీ అవసరాల ప్రకారం 300 వార్డులు అవసరమని వివరించారు. దీనిని పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం జిహెచ్ఎంసి చట్టం- 1955 ప్రకారం కొత్త వార్డుల సంఖ్యను ఖరారు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఈ నోటిఫికేషన్‌ను తెలంగాణ ఎక్స్‌ట్రార్డినరీ గెజిట్‌లో ప్రచురించాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసీలోవార్డుల పునర్విభజన, భవిష్యత్తులో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికలకు కీలకంగా మారనుంది.



# వ్యవసాయ స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతు, సామర్థ్యాభివృద్ధి అందించడమే లక్ష్యం

## ఎస్ఐడిబిఐ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్‌మిట్టల్

**హైదరాబాద్ (అత్తాపూర్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** రాజేంద్రనగర్‌లోని ఐసిఎఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చ్ మేనేజ్‌మెంట్ (ఐసిఎఆర్-నార్మ్), అసోసియేషన్ ఫర్ ఇన్నోవేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఇన్ అగ్రికల్చర్‌ను భారతీయ స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్ మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడిబిఐ) చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) మనోజ్ మిట్టల్ సందర్శించారు. ఎ-ఐడియా, స్టార్టప్ పరస్పర సహకారంపై చర్చించారు. ఎస్ఐడిబిఐ మరియు ఎ-ఐడియా మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం, వినూత్న ఆలోచనల ఆధారిత వ్యాపారాలను ప్రోత్సహించడం, వ్యవసాయ స్టార్టప్ ఆర్థిక మద్దతు, సామర్థ్యాభివృద్ధిని అందించడం ఈ పర్యటన ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఎ-ఐడిఈఓ సీఈఓ ఐసిఎఆర్-నార్మ్ ఎబిఎం విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డా. రంజిత్ కుమార్ అతిథులను స్వాగతించి, ఎ-ఐడియా లక్ష్యాలు, సాధించిన విజయాలు మరియు స్టార్టప్ ప్రోత్సహించడానికి చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే ఎ-ఐడియా అధ్యక్షులు మరియు ఐసిఎఆర్-నార్మ్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్, ఎ-ఐడియాకు ఐసిఎఆర్-నార్మ్ మద్దతు వ్యవస్థగా పనిచేస్తున్న తీరును వివరించి, మెంటార్షిప్, ఇన్క్యుబేషన్ మరియు పారిశ్రామిక భాగస్వామ్యాల ద్వారా స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా ఎ-ఐడియా, ఎస్ఐడిబిఐకు లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ) ను అధికారికంగా అందజేసింది. దీని ద్వారా అగ్రిఎంటర్ప్రెన్యూర్స్ మరియు స్టార్టప్స్కు ఆర్థిక సహాయం, మార్గదర్శనం, మరియు సంస్థాభివృద్ధి సేవలలో సహకారం మరింత బలోపేతం అవుతుంది. సమావేశాన్ని ఉద్దేశించి మనోజ్ మిట్టల్ మాట్లాడుతూ, నిర్దేశిత నిధుల యంత్రాంగం సంస్థాగత భాగస్వామ్యాల ద్వారా నవకల్పన (ఇన్నోవేషన్) ఆధారిత వృద్ధిని పెంపొందించడంపై దృష్టి కేంద్రీకృతమై ఉందని నొక్కి చెప్పారు. ఎ-ఐడియా ఇన్క్యుబేషన్ సౌకర్యాలను సందర్శించడం మరియు వివిధ ఫోకస్ ప్రాంతాల్లో పనిచేస్తున్న స్టార్టప్‌లతో చర్చలు ఉండి, వారు తమ ఉత్పత్తులు మరియు సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సందర్శన నవాచారకులు, శాస్త్రవేతలు, స్టార్టప్ స్థాపకులు, అధికారులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# వర్చువల్‌గా పాల్గొన్న నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ, వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండి జెరెమీ జుర్గెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 మీర్ఖాన్‌పేటలోని భారత్ ఫ్యూచర్ సిటీలో ఘనంగా ప్రారంభమైంది. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభోపన్యాసం చేస్తూ, ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో నోబెల్ గ్రహీత అభిజిత్ బెనర్జీ, వరల్డ్ ఎకనామిక్ ఫోరం మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్ సమ్మిట్‌ను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్,, సీనియర్ అధికారులు, వివిధ దేశాల ప్రతినిధులు, ప్రపంచ సంస్థల ప్రతినిధులు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యారు.

వేడుకకు ముందు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, నిపుణులు, మేధావులు ఉన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభ ప్లీనరీలో ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ ప్రముఖులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్ సీఈవో ఎరిక్ స్వైడర్, నోబెల్ శాంతి గ్రహీత కైలాష్ సత్యార్థి, టీవీఎస్ సప్లై చైన్ చైర్మన్ ఆర్. దినేష్, అపోలో హాస్పిటల్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్ శోభన కామినేని, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ ప్రసంగించారు.

# 20 యేళ్ల లక్ష్యంతో ముందుకు

## సమ్మిళిత వృద్ధి కోసం దీర్ఘకాలిక చర్యలు

## భవిష్యత్ తరాల కోసం సరికొత్త వ్యూహాలు

## గ్లోబల్ సదస్సులో డిసిఎం భట్టి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** ఆశయం లేకుండా తెలంగాణ ఎప్పుడూ లేదని, క్యూర్, ప్యూర్, రేర్ మోడల్‌తో తెలంగాణ రాష్ట్రం ముందుకెళ్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఆశయం లేకుండా తెలంగాణ ఎప్పుడూ లేదని,.. కానీ ఆశయాన్ని చాలా కాలంపాటు సమగ్ర ధృక్పథంతో కొనసా గించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక ఇంటిగ్రేటెడ్ ఫ్రేమ్ వర్క్ ఉందని చెప్పారు. తమ లక్ష్యం కేవలం వచ్చే ఏడాదికో, వచ్చే ఎన్నికల నాటికో పెట్టుకోలేదని.. 2047కు పెట్టుకున్నామని స్పష్టం చేశారు. మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీని సృష్టిస్తామని చెప్పడం కేవలం స్లోగన్ కాదని, అంచలంచెలుగా దాన్ని చేరుకుంటామన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళిక ఉందన్నారు. సమ్మిళిత వృద్ధి కోసం వెనక్కి తగ్గకుండా కమిట్ మెంట్‌తో పనిచేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రతి ఇన్నోవేషన్ ఉంటుందని భట్టి స్పష్టం చేశారు.

తెలంగాణ విజన్ డాక్యుమెంట్ మూసివేసిన గదుల్లో రాసిన పత్రం కాదని, ప్రముఖ సలహాలు, నిపుణుల చర్చలు, పౌరుల అభిప్రాయాలతో కింది నుంచి పైకి వచ్చిన ప్రజాస్వామ్య ప్రక్రియ అని, ఇది ప్రభుత్వపు పత్రం మాత్రమే కాదని.. ఇది తెలంగాణ ప్రజల పత్రం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు లక్ష్యం స్పష్టంగా ఉందని, 2047 నాటికి నెట్ జీరో సాధించడమే లక్ష్యమన్నారు. ఆర్థికాభివృద్ధి, పర్యావరణం ఒకదానికొకటి విరుద్ధం కాదని, ఇకపై ఇవి పరస్పర సహకారాలన్నారు. తెలంగాణ రాష్ట్రం గురించి చర్చ వచ్చినప్పుడు చాలా విషయాలు చెబుతారు, కానీ ముఖ్యంగా మేము అతిథులను ఎలా గౌరవిస్తామన్నదే మా అసలు గుర్తింపు అని అన్నారు. తాము అతిథిని చూసి చిరునవ్వు చిందించడం మాత్రమే కాదు.. వేడి వేడి బిర్యానీ, ఖుబానీ కా మీఠా, మరచిపోలేని రుచుల విందు పెట్టడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన, అదే ఆత్మీయత ఈరోజు మనందరినీ ఇక్కడికి తీసుకు వచ్చిందన్నారు. కొత్త ప్రపంచంలో భాగస్వాములు కావడానికి వచ్చిన అందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలికారు. తెలంగాణకు ఆశయాల కొరత ఎప్పుడూ లేదని...కానీ ఎంతో కాలంగా ప్రజల శక్తిని, వారి ఆశలను, సామర్థ్యాన్ని ఒకే దారిలో నడిపించే సమగ్ర దృష్టి మాత్రమే కొరవడిందన్నారు. ఈరోజు ఆ సమగ్ర డాక్యుమెంటును ఆవిష్కరిస్తున్నామన్నారు. 2047 వరకూ ఉన్న దీర్ఘకాల లక్ష్యంతో నిర్మించిన విజన్ ఇది అన్నారు. తమ విజన్ నాలుగు స్తంభాలపై నిలబడి ఉందని.. అందులో మొదటిది ..3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అన్నారు. ఇది కేవలం నినాదం కాదని. అన్ని రంగాలవారీగా, జిల్లాలవారీగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అని వివరించారు. రెండోది.. స్పేషియల్ ప్లానింగ్‌కు కొత్త వ్యాకరణం క్యూర్, ప్యూర్, రేర్ అన్నారు. మూడోది సమగ్ర అభివృద్ధిపై అచంచల కట్టుబాటని, నాలుగోది సస్టైనబిలిటీనీ ఆవిష్కరణాత్మకంగా సహకారం చేయడమన్నారు. 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఇది సంఖ్య కాదు, ఇది తెలంగాణ వాస్తవాన్ని మార్చే శక్తి అన్నారు. ప్రతి పాఠశాలకు, ప్రతి ఆవిష్కరణకు, ప్రతి గ్రీన్ ఇనిషియేటివ్‌కు కావాల్సిన ఆర్థిక బలం. ఇది మూలధనంపై నమ్మకం మాత్రమే కాదు సృజనాత్మకత, సామర్థ్యం, ధైర్యంపై. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడి అని వివరించారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) ఇది హైదరాబాద్ అత్యంత చురుకైన రూపమన్నారు. ఏఐ, ఏరోస్పేస్, జీనోమిక్స్, ఫ్యూచర్ ఇండస్ట్రీల కేంద్రం. పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ(ప్యూర్) ఉత్పత్తి, పరిశ్రమలు, లాజిస్టిక్స్.. ఇవి జరిగే శక్తివంతమైన ప్రాంతం. రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ(రేర్) మన వ్యవసాయభూములు, అడవులు, పచ్చని ఊపిరితిత్తులు. ఇవి అగ్రి ఎంట్రప్రెన్యూర్షిప్, ఈకోటూరిజం, కార్బన్ ఎకానమీకి ఇంజిన్‌లు. ఈ మూడు కలిసి తెలంగాణ మొత్తం అభివృద్ధి కథను ఒక దండలో దారంలా ఒక చోటుకు చేరుస్తాయన్నారు. క్యూర్ ఆవిష్కరిస్తుంది, ప్యూర్ అందిస్తుంది, రేర్ నిలబెడుతుందనీ తెలిపారు. మహిళ శక్తి నుండి రైతు భరోసా వరకు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ వరకు.. ఇవన్నీ సంక్షేమం కాదుని.. ఇవి సమానత్వ నిర్మాణం, అభివృద్ధి ప్రయాణంలో ఎవరూ వెనుకబడకూడదన్నదే తెలంగాణ ప్రజా ప్రభుత్వ నినాదమన్నారు. ప్రేరణకు కొత్త మార్గాలు అన్వేషిస్తున్నామని.. ఆ ఆలోచనల్లో ఒకటితెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సంస్థల పేర్లు రోడ్లు, మౌలిక వసతులకు పెట్టడమన్నారు. ఒక యువకుడు టాటా అవెన్యూ, గూగుల్ స్క్వేర్ వద్ద సైకిల్ తొక్కుతూ వెళ్తే.. అది కేవలం పేరు కాదని.. ఒక అవకాశ మార్గమని.. అతను నిర్మించగలిగే భవిష్యత్తు అని ప్రేరణ కలిగించడమే మా ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ ప్రజలందరికి ఇది బ్లూప్రింట్ మాత్రమే కాదని ప్రజా



సోమవారం ఫ్యూచర్ సిటీలో గ్రీన్ ఎనర్జీకి సంబంధించి ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తదితరులు

# జపాన్‌ను కదిపి కుదిపిన భారీ భూకంపం

## రిక్టర్ స్కేలుపై 7.2గా తీవ్రత నమోదు

**టోక్యో, డిసెంబరు 8:** జపాన్‌లో అత్యంత శక్తివంతమైన భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపం తీవ్రత 7.2గా నమోదైనట్లు జపాన్ వాతావరణ సంస్థ ప్రకటించింది. దీంతో వెంటనే ఆ ప్రాంతంలో సునామీ హెచ్చరికలను జారీ చేశారు. ఉత్తర తీరంలోని హుక్కైడో తీరం వెంబడి 7.2 తీవ్రతతో ఈ భారీ భూకంపం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ భూకంప కేంద్రం సముద్ర ఉపరితలం నుంచి 50 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు తెలిపారు. జపాన్‌లో భూకంప తీవ్రత దృష్ట్యా అమోరి, హుక్కైడో తీర ప్రాంతాల్లో 3 మీటర్లు అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు సునామీ అలలు విరుచుకు పడినట్లు జపాన్ వాతావ రణ సంస్థ చెపుతూ ప్రజలకు తీవ్ర హెచ్చరి కలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే ఆ ప్రాంతా ల్లోని అణు విద్యుత్ కేం ద్రాల్లో భద్రతా



తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జపాన్ అధికారులు తెలిపారు. భూకంప కేంద్రం, దాని తీవ్రతకు సంబంధించిన వివరాలను జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. హుక్కైడో తీరానికి దూరంగా అమోరి తీరప్రాంత నగరం సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూకంపం తీవ్రత ఎక్కువగా ఉండటంతో తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎమర్జెన్సీ హెచ్చరికలు జారీ చేశారు. సునామీ హెచ్చరికల నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# 27 సాధారణ సెలవులు, 26 ఐచ్ఛిక సెలవులు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

## భోగి మొదలు క్రిస్మస్ మరుసటిరోజు వరకు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:**2026 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తంగా 27 సాధారణ సెలవులు, 26 ఐచ్ఛిక సెలవులు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సాధారణ సెలవుల్లో భోగి, సంక్రాంతి, గణతంత్ర్య దినోత్సవం, మహాశివరాత్రి, హోలీ, ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి, బక్రీద్, మొహర్రం, బోనాలు, స్వాతంత్ర్య దినోత్సవం, ఈద్ మిలాద్ ఉన్ నబీ, శ్రీ కృష్ణాష్టమి, వినాయక చవితి, మహాత్మా గాంధీ జయంతి, సద్దుల బతుకమ్మ, విజయ దశమి, దీపావళి, కార్తీక పౌర్ణమి, క్రిస్మస్ ఉన్నాయి. రంజాన్, విజయదశమి, క్రిస్మస్ పండుగల మరుసటి రోజు కూడా సాధారణ సెలవుగా ప్రకటించింది.

### 27 సాధారణ సెలవులు

సాధారణ సెలవులు - 2026

1. భోగి (14.01.2026)
2. సంక్రాంతి (15.01.2026)
3. గణతంత్ర దినోత్సవం (26.01.2026)
4. మహాశివరాత్రి (15.02.2026)
5. హోలీ (03.03.2026)
6. ఉగాది (19.03.2026)
7. ఈదుల్ ఫితర్ (రంజాన్) (21.03.2026)
8. రంజాన్ అనంతర రోజు (22.03.2026)
9. శ్రీరామ నవమి (27.03.2026)
10. గుడ్ ఫ్రైడే (03.04.2026)
11. బాబు జగ్జీవన్ రామ్ జయంతి (05.04. 2026)
12. బి.ఆర్. అంబేద్కర్ జయంతి (14.04. 2026)
13. ఈదుల్ అజ్హా (బక్రీద్) (27.05.2026)
14. షహాదత్ ఇమామ్ హుస్సేన్ (రజా) - 10వ మొహర్రం (26.06.2026)
15. బోనాలు (10.08.2026)
16. స్వాతంత్ర్య దినోత్సవం (15.08.2026)
17. ఈద్ మిలాద్ ఉన్ నబీ (26.08.2026)
18. శ్రీకృష్ణాష్టమి (04.09.2026)
19. వినాయక చవితి (14.09.2026)
20. మహాత్మా గాంధీ జయంతి (02.10.2026)
21. సద్దుల బతుకమ్మ (18.10.2026)
22. విజయ దశమి / దసరా (20.10.2026)
23. విజయదశమి అనంతర రోజు (21.10.2026)
24. దీపావళి (08.11.2026)
25. కార్తీక పౌర్ణమి / గురునానక్ జయంతి (24 .11.2026)
26. క్రిస్మస్ (25.12.2026)
27. క్రిస్మస్ అనంతర రోజు (బాక్సింగ్ డే) (26. 12.2026)

**ఐచ్ఛిక సెలవులు - 2026**

1. న్యూఇయర్ (01.01.2026)
2. హజ్రత్ అలీ (ర.అ) జయంతి (03.01. 2026)
3. కనుమ (16.01.2026)
4. షబ్‌ఎమెరాజ్ (17.01.2026)
5. శ్రీపంచమి (23.01.2026)
6. షబ్‌ఎబరాత్ (04.02.2026)
7. షహాదత్ హజ్రత్ అలీ (ర.అ) (10.03 .2026)
8. జుమాతుల్ విదా (13.03.2026)
9. షబ్‌ఎఖదర్ (17.03.2026)
10. మహావీర జయంతి (31.03.2026)
11. తమిళ నూతన సంవత్సరం (14.04 .2026)
12. బసవ జయంతి (20.04.2026)
13. బుద్ధ పౌర్ణమి (01.05.2026)
14. ఈద్‌ఎఘదీర్ (04.06.2026)
15. 9వ మొహర్రం (1446 హిజ్రీ) (25.06 .2026)
16. రథ యాత్ర (16.07.2026)
17. అర్బాయీన్ (04.08.2026)
18. పార్సీ నూతన సంవత్సరం (15.08 .2026)
19. వరలక్ష్మీ వ్రతం (21.08.2026)
20. రాఖీ పౌర్ణమి (28.08.2026)
21. యజ్ దహుం షరీఫ్ (23.09.2026)
22. మహర్నవమి (19.10.2026)
23. హజ్రత్ సయ్యద్ మొహమ్మద్ జువాన్‌పురి మహ్దీ (అ.స) జయంతి (26.10.2026)
24. నరక చతుర్థి (0.81.12026)
25. క్రిస్మస్ ఈవ్ (24.12.2026)
26. హజ్రత్ అలీ జయంతి (26.12.2026)

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన జూనియర్ ఎన్టీఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** టాలీవుడ్ అగ్ర హీరో జూనియర్ ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కొన్ని సోషల్ మీడియా ఖాతాలు, ఈకామర్స్ సైట్లు తన పేరు, ఫొటోలను వాడుతూ అభ్యంతరకరమైన, తప్పుడు సమాచారంతో కూడిన పోస్టులను వ్యాప్తి చేస్తున్నాయని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సోమవారం జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎన్టీఆర్ తరఫున న్యాయవాది జె.సాయిదీపక్ వాదనలు వినిపించారు. తన క్లయింట్ వ్యక్తిగత హక్కులకు, ప్రతిష్ఠకు హాని కలిగించేలా ఉన్న పోస్టులను తక్షణమే తొలగించాలని, వాటిని ప్రచారం చేసిన వారిపై 2021 ఐటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను, స్క్రీన్‌షాట్‌లను కోర్టుకు సమర్పించారు. ముందుగా ఆయా సోషల్ మీడియా సంస్థలను సంప్రదించి పోస్టుల తొలగింపునకు ప్రయత్నించాలని, అప్పటికీ ఫలితం లేకపోతేనే కోర్టును ఆశ్రయించాలని న్యాయమూర్తి సూచించారు, ఇక, వాదనలు విన్న న్యాయస్థానం... ఫేస్‌బుక్, ఎక్స్ వంటి సోషల్ మీడియా సంస్థలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. అభ్యంతరకరమైన కంటెంట్‌ను మూడు రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 22వ తేదీకి వాయిదా వేసింది.

# భారత్ ఫ్యూచర్ సిటీలో అన్నపూర్ణ స్టూడియో: అక్కినేని నాగార్జున

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** భారత్ ఫ్యూచర్ సిటిలో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మాణం చేయనున్నట్లు సినీ నటుడు అక్కినేని నాగార్జున ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు నటుడు అక్కినేని నాగార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సదస్సులో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ డాక్యుమెంట్ చాలా అద్భుతంగా ఉందని నాగార్జున ప్రశంసించారు. ఫ్యూచర్ సిటి లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో ఒక ప్రత్యేకమైన ఫిలిం హబ్ ను ఏర్పాటు చేసే దిశగా ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ ప్రణాళికలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి చోటు కల్పించడం పట్ల నటుడు నాగార్జున హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సినిమా షూటింగ్‌లకు, నిర్మాణాలకు ఫ్యూచర్ సిటి ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందని నాగార్జున ఆశాభావం వ్యక్తం చేశారు.



సోమవారం గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతోపాటు కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి శివకుమార్

# ఆసియా దేశాలకు చెందిన రెండు కీలక కంపెనీలతో ఒప్పందాలు

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** ఫ్యూచర్ సిటీ ప్రాంగణంలో ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఆవిష్కరించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఒలెక్ట్రా ఎలక్ట్రికల్ కారును నడిపారు. తెలంగాణలో భారీ పెట్టుబడులకు సిద్ధమయ్యామని విన్ గ్రూప్ సీఈవో ఫాం షాన్‌చౌ వెల్లడించారు. రూ.27వేల కోట్ల పెట్టుబడులపై ఎంవోయూ చేసుకున్నట్లు తెలిపారు. టెక్నాలజీ, గ్రీన్ ఇనర్జీ, హాస్పిటల్స్, వర్సిటీల్లో పెట్టుబడులు పెడతామన్నారు. ఆసియా దేశాలతో ఆర్థిక భాగస్వామ్యంపై గ్లోబల్ సమ్మిట్‌లో చర్చ జరిగింది. ఈ చర్చలో మలేషియా మంత్రి ముస్తఫా, సింగపూర్, థాయ్‌లాండ్, వియత్నాం ప్రతినిధులు పాల్గొన్నారు. ఆసియా దేశాలకు చెందిన 2 కీలక కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. వియత్నాంకు చెందిన విన్ గ్రూప్‌తో రూ.27వేల కోట్ల ఒప్పందం చేసుకున్నామని, విన్ గ్రూప్ సోలార్‌ప్లాంట్లు, ఈవీ, ఎనర్జీ స్టోరేజీ ఏర్పాటు చేయనుందని ఆయన తెలిపారు.

విన్ గ్రూప్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయనుందని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. సింగపూర్‌కు చెందిన ఏజీఐడీసీ కంపెనీ రూ.70వేల కోట్లతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగపూర్‌కు చెందిన ఏజీఐడీసీ ఏఐ ఆధారిత డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మెడికల్, ఎకో, స్పిరిచ్యువల్ టూరిజంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్న ఆయన టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్ వంటివాటిపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.

# రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడినా అబద్ధమే

## రెండేళ్ల పాలనపై మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. సోమవారం పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో



చేసిందేమీ లేదు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు.

ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌లో పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాని విమర్శించారు. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు.

కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటల్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడని వ్యాఖ్యానించారు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని వ్యక్తి ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మీ చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మీ పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు అని పేర్కొన్నారు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏంది? . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా? అని హరీశ్ రావు దుయ్యబట్టారు.



### అలిపిరి నుండి ఆనందనిలయం వరకు

# సంతృప్తికర సేవల దిశగా అడుగులు

- త్వరితగతిన శ్రీవారి దర్శనాలపై వేగంగా అడుగులు!
- రద్దీకి అనుగుణంగా క్యూలైన్ల క్రమబద్ధీకరణపై అధ్యయనం
- ఆలయం వెలుపల క్యూలైన్లనూ నియంత్రించేలా ప్రణాళికలు

**తిరుమల,డిసెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత సంతృప్తికరంగా స్వామివారి దర్శనం చేయించే విధానం, అలిపిరిలోఅడుగుపెడితే ఆనందనిలయంలోనికి చేరుకునే వరకు పూర్తిస్థాయిలో భక్తుల సౌకర్యాలపై టిటిడి దృష్టి సారించింది. సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు చేరుకున్నా వారికి సాధ్యమైనంతవరకు ఎన్నిగంటల్లోపే దర్శనం చేయించవచ్చునే కోణంలో ప్రయోగాత్మక పరిశీలనలు మొదలయ్యాయి. వారాంతం రోజుల్లో, ప్రత్యేక పర్వదినాల్లో, విశేషమైన రోజుల్లో 1.30లక్షలమందివరకు భక్తులు చేరుకుంటే శిలాతోరణం, పాపవినాశనంమార్గం, కృష్ణతేజ విశ్రాంతి గృహం, సేవాసదన్ ప్రాంతాల్లో వెలుపల క్యూలైన్లలో ప్రవేశించే భక్తులను వీలైనంత వరకు దగ్గరగా అనుమతించేలా కూడా ఈ కసరత్తు చేస్తున్నారు. తిరుమలకు ప్రతిరోజూ లక్షమందివరకు సామాన్యభక్తులు వస్తున్నారు. రోజుకు 15వేలనుండి 20వేలమంది వరకు సర్వదర్శనం టైమ్‌స్లాట్ భక్తులు, మరో 25వేలమంది వరకు ప్రత్యేక ప్రవేశదర్శనాలు భక్తులు, వీరేగాక మరో మూడువేలమంది వరకు విఐపి బ్రేక్ దర్శనాలు, 30వేలమందినుండి 40వేలమందిపైగా సామాన్యభక్తులు కొండకు చేరుకుంటున్నారు. గంటల తరబడి క్యూలైన్లలో, కంపార్టుమెంట్లలో నిరీక్షణ తప్పడంలేదు. పైగా సాధారణరోజుల్లో శ్రీవారి దర్శనానికి 10నుండి 12గంటలు సాధారణ సర్వదర్శనం నిరీక్షించాల్సి వస్తుండగా టైమ్ స్లాట్ భక్తులు ఆరేడుగంటలు సమయం పడుతోంది. వీటన్నిటి వల్ల భక్తులకు దర్శన కష్టాలు తప్పడంలేదు. సామాన్యభక్తుల దర్శన సమస్యలకు చెక్‌పెట్టేందుకు కృత్రిమ మేధస్సు(ఏఐ)ను వినియోగించుకోవాలని టిటిడి కసరత్తు వేగవంతం చేసింది. ఇందుకోసం దేశంలోనే తొలిగా వైకుంఠం క్యూకాంప్లెక్స్- 1లో 25వ కంపార్టుమెంట్‌లో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసిసిసి) కేంద్రీకృతం చేసి నిరంతరం విజిలెన్స్ విభాగం పర్యవేక్షిస్తోంది. అక్కడ నుండే తిరుమలకు భక్తులు వస్తున్న వాహనాలతో బాటు సంఖ్యను వారి కదలికలను నిశితంగా పరిశీలిస్తోంది. వెలుపల క్యూలైన్లతోబాటు వైకుంఠం తమ్ కంపార్టుమెంట్లలో భక్తుల రద్దీ నియంత్రణ, భద్రతపై కూడా దృష్టి పెడుతున్నారు. ఐసిసిలో పెద్ద డిజిటల్ స్క్రీన్లు, అలిపిరి నుండి ఆనందనిలయం వరకు అన్ని విభాగాలకు చెందిన సిసికెమెరాల పనితీరు పర్యవేక్షణ చేస్తున్నారు. సాంకేతిక సిబ్బంది పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు దర్శన సమయం, కంపార్టుమెంట్ల స్థితి, క్యూలైన్ల కదలికలను అధికారులకు వాస్తవ పరిస్థితులను తెలియజేస్తున్నారు. కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో అలిపిరి వద్ద నుండే భక్తుల రద్దీని ఏఐ అంచనా వేస్తుంది. క్యూలైన్లలో ఎంతమంది భక్తులు ఉన్నారు, ఎంత సమయం వారు నిరీక్షిస్తున్నారు, సర్వదర్శనం వసతి తదితర అంశాలను ట్రాక్‌చేస్తున్నారు. ముఖ గుర్తింపు పరికరాలద్వారా భక్తులను గుర్తించడం కూడా సులభమైంది. తప్పిపోయిన భక్తులను క్షణాల్లోకనిపెట్టే వ్యవస్థ అందుబాటులో ఉంది. క్యూలైన్లు, వసతి ఇతర సౌకర్యాలను వాస్తవ పరిస్థితులతో చిత్రాలతో చూపుతోంది. కొండపై రద్దీ ఉన్న ప్రాంతాల్ని రెడ్‌స్పాట్‌లుగా చూపడంతోబాటు చర్యలకు సంకేతాలిస్తుంది. ఆన్‌లైన్‌లో నిరంతరం పర్యవేక్షిస్తూ ఎప్పటి కప్పుడు భక్తుల అనుభవాలను తెలుసుకుని శ్రీవారి దర్శనాన్ని మరింత సౌకర్యవంతం చేసేందుకు చూస్తున్నారు. ఇంటిగ్రేటెడ్‌కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరుపై, ప్రస్తుత పరిస్థితులను మీడియా ప్రతినిధులకు వివరించారు.

### తిరుపతి సంస్కృత వర్సిటీ ఘటన బాధ్యులను వదలం: హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి ఘటనపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా స్పందించారు. ఈ కేసు దర్యాప్తు పురోగతిపై తిరుపతి ఎస్పీ, ఇతర పోలీసు ఉన్నతాధికారులతో ఆమె ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని హోంమంత్రి తెలిపారు. తిరుపతి ఎస్పీ స్వయంగా ఈ కేసును పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. బాధితురాలికి న్యాయం చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, ఇలాంటి దారుణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ

# తిరుమల సమాచారం

## 16 నుండి సుప్రభాతసేవకు బ్రేక్

### - ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలతో వెంకన్న మేల్కొలుపు



**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్న తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి వేకువజామున నిర్వహించే సుప్రభాతసేవ ఈనెల 16వతేదీ నుండి రద్దుచేశారు. ఆ స్థానంలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజులపాటు గోదాదేవి తిరుప్పావై పాశురాలను వేదపండితులు ,ఆలయ అర్చకులు పారాయణం చేసి శ్రీవారిని మేల్కొలుపుతారు. ప్రతి ఏడాది ధనుర్మాసంలో సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశురాలు పఠించడం ఆనవాయితీ. తిరుమల, తిరుపతితో పాటు దేశవ్యాప్తంగా 233 కేంద్రాలలో తిరుప్పావై పారాయణం జరుగుతుంది. ఈనెల 16 నుండి 2026 జనవరి 14వ తేదీ వరకు పండితులు తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. టీటీడీ ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తిరుపతితో పాటు ఆంధ్రప్రదేశ్ 76 కేంద్రాలు, తెలంగాణ 57కేంద్రాలు, తమిళనాడు 73, కర్ణాటక 21, పాండిచ్చేరి 4, న్యూఢిల్లీ, ఒడిశాలో ఒకొక్క కేంద్రంలో తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలోనూ ధనుర్మాసంలో సుప్రభాతం బదులు తిరుప్పావై నివేదించడం విశేషం. తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరం, కెటి రోడ్డులోని శ్రీ వరదరాజస్వామివారి ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. 12 మంది ఆళ్వారులలో ఒకరైన గోదాదేవి ధనుర్మాసం వ్రతం చేశారు. ఈ వ్రతం చేయడం వల్ల దేశం సమృద్ధిగా, సుభిక్షంగా ఉంటుంది. ద్వాపరయుగంలో గోపికలు ఈ వ్రతాన్ని ఆచరించి శ్రీకృష్ణుని కృపకు పాత్రులయ్యారని భాగవతం దశమ స్కందంలో పేర్కొనబడింది. ఈ తిరుప్పావై సారాంశం భగవంతునికి కైంకర్యం చేయడమే. దేశవ్యాప్తంగా గల అన్ని వైష్ణవ దేవాలయాలలో తిరుప్పావై శాత్తుమొర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చేందుకు భారీ కుట్ర

### పాలకవర్గ విధానాల ఫలితమే ఇండిగో సంక్షోభం: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**విశాఖపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త :** రూ. లక్షల కోట్లు పెట్టు బడులు, లక్షల ఉద్యోగాలంటూ చంద్రబాబు ప్రభుత్వం కబుర్లు చెప్పి అందుకు తగ్గట్లు కార్యాచరణ లేకుండా వ్యవహరిస్తుందని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివిరాఘవులు ఎద్దేవా చేశారు. సోమవారం జగదాంబ జంక్షన్ సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో వేల ఏకరాల భూములను రైతుల నుంచి తీసుకున్నా, ఏ పరిశ్రమా రాలేదని, భూముల కోసం తప్ప పెట్టుబడి ఆసక్తి కనిపించడం లేదన్నారు. ఐటి మంత్రి లోకేష్ కూడా గడచిన 17 నెలల్లో రూ.20లక్షల కోట్లు పెట్టుబడులను తెచ్చామన్నారని, ఈ డబ్బంతా ఎక్కడికి వెళ్లిపోయిందో చెప్పాలని కోరారు. 20ఏళ్ల క్రితం రైతులు నెల్లూరు జిల్లా కృ?పట్నంలో అదానీ కోసం 2800 ఎకరాలు, కాకినాడలో సెజ్ ల పేరుతో 10వేల ఎకరాలు, అనంతపురంలో 8వేల ఎకరాలు లేపాక్షి కోసం, ప్రకాశం జిల్లా పనుకొండలో 80వేల ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ భూములన్నీ పెట్టుబడిదారుల స్పెక్యులేషన్ వ్యాపారానికి వాడుకున్నారు తప్ప, పరిశ్రమలు రాలేదని, భూములిచ్చిన రైతులకు ఏం పరిహారం ఇచ్చారంటూ ప్రశ్నించారు. డేటా సెంటర్లలో వచ్చే ఉద్యోగాలు 300 కంటే మించవని, గూగుల్ కి చౌకగా నీరు, విద్యుత్ ఇవాల్సి న అవసరం లేదన్నారు.

ఆదాని, టాటా కోసం కాకుండా, నిజంగా ఉపాధి కల్పించాలనుకుంటే ఉపాధి స ష్టించగల ఫుట్వేర్, గార్మెంట్, టెక్స్టైల్ ఇండస్ట్రీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు పెట్టాలని రాఘవులు డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రతిష్టను దిగజార్చి, కార్మికుల జీతాల్లో కోత పెట్టడానికి యాజమాన్యం ఉత్పత్తితో లింకు పెట్టి ఉద్యోగాలను కార్మికులు అంతిమంగా వదులుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాజమాన్యం కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. దేశంలోని కీలక రంగాల్లో ప్రభుత్వ ఆధిపత్యం ఉండి తీరాలని ప్రైవేట్ వాళ్ల పెత్తనానికి వదిలేస్తే తాజాగా నెలకొన్న విమానయాన రంగం ఎలా కకావికలం అయ్యిందో దేశం అంతా చూస్తుందని తెలిపారు. ఇది కచ్చితంగా పాలకవర్గ విధానాల వల్ల వచ్చిన సంక్షోభమన్నారు. కేంద్రం స్పందించకపోవడం వెనుక ప్రైవేట్ విమాన యాన సంస్థతో కుమ్మక్కయిందా?

అని ప్రశ్నించారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల తరహాలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో సేవలు

### - భక్తుల భద్రతకు ప్రాధాన్యత : ఎస్పీ సుబ్బరాయుడు



**తిరుమల,డిసెంబర్8 ప్రభాతవార్తప్రతినిధి :** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగిన బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించడం వెనుక పోలీసుశాఖ నుండి సహకారం అందించినట్లే రానున్న వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లోసేవలందించాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ఆ రెండురోజులతోబాటు జనవరి 1న కూడా భక్తులు అశేషంగా తిరుమలకు వచ్చే అవకాశం ఉన్నందున భద్రత పరంగా, భక్తులకు సేవలందించే విషయాలపై సోమవారం సాయంత్రం తిరుపతిలో పోలీస్ అధికారులతో సమీక్షించారు. తిరుపతి అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, రామకృష్ణ, నాగసుబ్బన్న, కులశేఖర్, ఎస్‌బి డిఎస్పీ జె.వెంకటనారాయణ, డిఎస్పీలు విజయశేఖర్, భక్తవత్సలం, శ్యామ్‌సుందర్, రామకృష్ణమాచారిలతో కలసి ఎస్పీ సుబ్బరాయుడు సమావేశం నిర్వహించారు. వైకుంఠద్వార దర్శనాల కారణంగా తిరుమలలో పెరగనున్న భక్తుల రద్దీని దృష్టిలోపెట్టుకుని ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, క్యూలైన్ల నియంత్రణ, చిన్నపిల్లలు,వృద్ధులు తప్పిపోకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు, హెల్ప్‌డెస్క్‌లు,ప్రత్యేక టీమ్‌లు విజిలెన్స్ సిబ్బందితో సమన్వయంగాపనిచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో క్విక్‌రెస్పాన్స్ టీమ్స్, వైద్యసిబ్బంది సేవలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

# వ్యక్తిత్వ హక్కులపై ఢిల్లీ కోర్టుకు జూ.ఎన్టీఆర్

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి తారకరామారావు(జూనియర్ ఎన్టీఆర్)తాజాగా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేలా సోషల్‌వీడియాలో పోస్టులు చేస్తున్నారని, అలాంటి పోస్టులు క్రియేట్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిపిన జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా, సదరు ఖాతాలపై విచారణ జరిపి నిందితులపై మూడు రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా సంస్థలను ఆదేశించారు., ఎన్టీఆర్ వ్యక్తిగత ప్రతిష్ఠ, హక్కులకు భంగం కలిగించేలా, ఆయన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సోషల్‌మీడియా, ఈ కామర్స్ ప్లాట్ ఫామ్స్ లో అనేక పోస్టులు వైరల్ అవుతున్నాయని అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ తరపు న్యాయవాది జె.సాయిదీపక్ ఈ సందర్భంగా న్యాయస్థానాన్ని కోరారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, 2021 ఐటీ చట్టం ప్రకారం సదరు ఖాతాలపై విచారణ జరిపి నిందితులపై 3 రోజుల్లోగా చర్యలు తీసుకోవాలని ఆయా సోషల్ మీడియా సంస్థలను కోర్టు ఆదేశించింది.వ్యక్తిగత హక్కులకు భంగం కలిగేలా ఉన్న అభ్యంతరకర పోస్టుల వ్యవహారంలో,

అలాంటి పోస్టులను తొలగించాలని ముందుగా సోషల్‌మీడియా సంస్థలను సంప్రదించాలని జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ ఈ సందర్భంగా సూచించారు. ఆ తర్వాతనే కోర్టును ఆశ్రయించాలని అన్నారు. అయితే గతంలో బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్‌కు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురవ్వగా అప్పట్లో న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వులను న్యాయవాది ఈ సందర్భంగా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు ఈ కేసులో తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.



కూచిపూడి ఆస్పత్రిని సందర్శించి బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ సాధినేని యామినీ శర్మ

## కూచిపూడి ఆస్పత్రిలో ఫీజులుండవు

### - ఆసుపత్రి అద్భుతం: ప్రశంసించిన బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ సాదినేని యామినీ శర్మ

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని అంతర్జాతీయ ప్రఖ్యాత నాట్య క్షేత్రం కూచిపూడిలో ఎటువంటి రుసుము లేకుండా ప్రవాసాంధ్రుల సౌజన్యంతో వైద్య సేవలు అందిస్తున్న ఆధునిక ఆసుపత్రి నిర్వహణలో ఉంది.సిలికానాంధ్రకు చెందిన తెలుగువారు ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రి క్షేత్ర ప్రాశ్యస్థానికి తగినట్లుగానే దివి సీమకు వరంగా మారింది.ఇటీవల ఏపీకి చెందిన బీజేపీ జాతీయ కౌన్సి ల్ మెంబర్ సాధినేని యామినీ శర్మ ఈ ఆస్పత్రిని సందర్శించారు.ఇటువంటి ఆస్పత్రి మారుమూల ప్రాంతంలో అభినందనీయమని ప్రశంసించారు. తాను సందర్శించిన ఈ ఆసుపత్రిని చూసి నిశ్చేష్టురాలినయ్యానని ఆమె తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. ఇది కేవలం ఆసుపత్రి మాత్రమే కాదని, మానవత్వానికి నిలువుటద్దమని ఆమె కొనియాడారు. ఈ ఆసుపత్రి పూర్తిగా విరాళాలతో నడుస్తోందని యామినీ శర్మ తెలిపారు. ఇక్కడ రోగ నిర్ధారణ పరీక్షల నుంచి పెద్ద పెద్ద శస్త్రచికిత్స ల వరకు అన్నీ రూపాయి ఖర్చు లేకుండా అందిస్తున్నారని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎలాంటి బిల్లులు, షరతులు, వివక్ష లేకుండా ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని ఆమె అన్నారు. అధునాతన వైద్య పరికరాలు, పరిశుభ్రమైన వాతావరణం ఇక్కడి నిబద్ధతకు నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. సిలికానాంధ్ర వ్యవస్థాపకులు ఆనంద్ కూచిభొట్ల దార్శనికత, సీనియర్ జర్నలిస్ట్ రవిప్రకాశ్ వంటి ఎందరో దాతల సహకారంతో ఈ అద్భుతమైన వైద్యాలయం రూపుదిద్దుకుందని యామినీ శర్మ వివరించారు. ఇది కేవలం ఆసుపత్రి మాత్రమే కాదని, మానవత్వం, సేవ, నిజమైన దేశ నిర్మాణం అంటే ఇదేనని తాను భావిస్తున్నానని చెబుతూ.. ఈ సంస్థను చూసి గర్వంగా, భావోద్వేగంగా ఉందని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

# వల్లభనేని వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోట్లు అరెస్ట్

### - పోలీసులకు తానే లొంగిపోయానని ప్రకటించిన కొమ్మా



కోర్టులో హాజరు పరుస్తున్న సందర్భంలో మీడియాతో మాట్లాడుతున్న కొమ్మా కోట్లు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాత వార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీమోహన్‌కు గట్టిదెబ్బ తగిలింది. వంశీ ప్రధాన అనుచరుడు కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లును విజయవాడ పటమట పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏ2గా ఉన్నారు కొమ్మా కోట్లు.గత కొంత కాలంగా ఆయన అజ్ఞాతంలో ఉంటున్నట్లు తెలుస్తోంది. ఎట్టకేలకు కొమ్మా కోట్లును పటమట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, కొమ్మా కోట్లును ఇవాళ అరెస్ట్ చేసినట్లు చూపనున్నారు పోలీసులు. విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించిన అనంతరం కోర్టుకు పోలీసులు తీసుకువచ్చారు. న్యాయాధికారి ముందు కొమ్మా కోట్లును హాజరు పరిచారు పోలీసులు. ఈ సందర్భంగా కొమ్మా కోట్లు మీడియాతో మాట్లాడారు.సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని కొమ్మా కోట్లు స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని, తన మీద పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.అందువల్లే ఈరోజు పటమట పోలీస్టేషన్‌కు వచ్చి తాను లొంగిపోయానని తెలిపారు. కోర్టులో తనకు న్యాయం జరుగుతుందనే నమ్మకం ఉందని కొమ్మా కోట్లు పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలకు సైతం డిజిటల్ సేవలు

### - స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రారతాలకు సైతం డిజిటల్ సేవలను విస్తరించేరదుకుగాను అమలు చేస్తున్న డిజిటల్ నెట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎస్‌పివి (స్పెషల్ పర్పస్ వెహికల్)ను ఏర్పాటుచేస్తూ నిర్ణయం తీసుకుంది,ఇరదులో కేంద్ర ప్రభుత్వానికి సంబంధిరచి ఐదుగురు, రాష్ట్రం నురచి ఐదుగురు డైరెక్టర్లుగా ఉరటారు. ఈ ఎస్పీవీకి ఎపి భారత్‌నెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌గా (ఎపిబిఐఎల్)గా నామకరణం చేశారు. దీనికి సంబంధిరచిన మార్గదర్శకాలు కూడా శుక్రవారం విడుదల చేశారు. ఈ ఎస్‌పివిలో కేంద్రం నురచి డిజిటల్ భారత్ అడ్మినిస్ట్రేటర్ ఎక్స్ అఫిషియో చైర్మన్‌గా ఉరడగా, టెలికామ్ రాష్ట్ర సిజిఎం, స్పెషల్ డైరెక్టర్, రాష్ట్రానికి చెరదిన కమ్యూనికేషన్ అక్కౌరట్స్ కంట్రోలర్‌తోపాటు ధన్‌బాద్‌లోని ఐఐటిలో పనిచేస్తున్న ప్రొఫెసర్ రవి గంగ్వార్ ఉరటారు. అలాగే రాష్ట్రం తరఫున రాష్ట్ర పెట్టుబడులు మౌలికాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇరధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి, ఐటి శాఖ కార్యదర్శి, రాష్ట్ర ఫైబర్‌నెట్ ఎరడి డైరెక్టర్లుగా ఉంటారు.గత 2023లోనే కేంద్ర ప్రభుత్వం అమెరడెడ్ భారత్‌నెట్ ప్రోగ్రామ్ కిరద రూ.1,39 579 కోట్లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిరచేరదుకు నిర్ణయిరచగా, 2.64 లక్షల గ్రామ పంచాయితీలకు ఫైబర్‌నెట్ అనసంధానం చేసేరదుకు లక్ష ్యరగా నిర్దేశిరచుకున్నారు. ఇరదులో రాష్ట్రానికి సంబంధిరచి రూ.2,428 కోట్లు వ్యయం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 664 బ్లాక్‌లకు బిఎస్‌ఎన్‌ఎల్ ద్వారా కనెక్టివిటీ అరదిరచాలని నిర్ణయిరచారు. అలాగే ఇప్పటివరకు ఉన్న ఫేజ్ 1లోని నెట్ వర్క్‌ను అభివృద్ధి చేయడం, కొత్తగా 480 పంచాయితీలకు కనెక్టివిటీ ఏర్పాటుచేయడం, వాటి నిర్వహణపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది.



సోమవారం ఆలయ దోపిడి వివరాలను మీడియాకు వివరిస్తున్న డిఎస్పీ శివనారాయణ స్వామి

# ఇఒ చోరీ ఘటనపై సిఎం సీరియస్

### సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

### మురళీకృష్ణను అరెస్టు చేసిన పోలీసులు

**కదిరి, డిసెంబరు 8 ప్రభాతవార్త:** కదిరి రూరల్ పరిధిలోని గంగమ్మ గుడిలో విలువైన వస్తువులను ఇఒనే చోరీ చేసిన ఘటనపై ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఇఒ మురళీకృష్ణను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయంలోని వెండి ఆభరణాలు, విలువైన చీరలతో సహా ఇతరాత్ర విలువైన వస్తువులను అదే దేవాలయంలో ఎగ్జిక్యూటివ్ అధికారిగా విధులు నిర్వహించే మురళీకృష్ణ, కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో తీసుకెళ్తూ రెడ్ హ్యాండెడ్‌గా గ్రామస్తు లకు దొరికిపోయాడు. ఆలయ ఇఒ ఇలాంటిఘటనకు పాల్పడటంపై సిఎం చంద్రబాబునాయుడు సీరియస్‌గా తీసుకున్నారు. ఘనటనకు పాల్పడిన ఇఒ మురళీకృష్ణను సస్పెండ్ చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఇఒను సస్పెన్షన్ చేస్తూ దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. దేవాదాయ శాఖ ఇనస్స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇఒపై కేసు నమోదు చేశారు.

**ఇఒ అరెస్టు రూ.6,23,600 విలువ చేసే వస్తువులు స్వాధీనం : డిఎస్పీ శివనారాయణస్వామి**

కదిరి రూరల్ పరిధిలోని ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయ ఇఒ మురళీకృష్ణను అరెస్టు చేసి అతని నుంచి రూ.6,23,600 విలువ చేసే వెండి, విలువైన చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పీ వెల్లడించారు. ఎర్రదొడ్డి గంగమ్మ ఆలయంలో ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా భక్తులు కానుకల రూపంలో ఇచ్చిన వెండి, బంగారు, చీరలను కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ఇఒ ఆటోలో తీసుకెళ్తుండగా గ్రామస్తులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆలయ ఇఒను అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారించి ఆలయ ఇఒ చోరీకి పాల్పడినట్లు తమ విచారణలో వెల్లడైందన్నారు. ఇఒపై కేసు నమోదు చేసి ఐదు కెజిల వెండి రెండు గ్రాముల బంగారం, 15 చీరలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఆలయ ఇఒ మురళీకృష్ణ గతంలోకూడా తాను విధులు నిర్వహించిన తాడిపత్రిలో ఇలాంటి అక్రమాలకు పాల్పడినట్లు తెలిసిందని, ప్రస్తుతం పాలపాటిదిన్నె ఆంజినేయస్వామి, ఎర్రబదొడ్డి గంగమ్మ ఆలయంలో గతంలో హుండీ చోరీ జరిగిందని, ఇందులో కూడా అతని పాత్ర ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ఆలయ ఇఒ అవినీతి ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. సమావేశంలో రూరల్ సిఐ నిరంజన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేది లేదంటూనే అప్పనంగా అదానీ చేతిలో పెడుతున్నారు : పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,డిసెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేది లేదంటూనే అప్పనంగా అదాని చేతిలో పెడుతున్నారని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల విమర్శించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేదని, అమ్మబోమని బిజెపి చెప్పేవన్నీ కల్లబొల్లి మాటలేనని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త నియామకాలు లేకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ప్లాంట్ భూములను అదానికి ధారాదత్తం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఒక్కొక్కటిగా అదానికి అప్పగిస్తూ రాష్ట్రాన్ని అదాని ప్రదేశ్‌గా మార్చాలని చూస్తున్నారన్నారు. విశాఖ ఉక్కును అమ్మే కుట్రలో కర్త మోడీ అయితే క్రియ చంద్రబాబు అని పేర్కొన్నారు. పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా నష్టాల సాకు చూపి ఉద్యోగులను వేధిస్తున్నారని తెలిపారు. పనికొద్ది జీతమని ప్రపంచంలో ఎక్కడా లేని రూల్స్ అమలు చేస్తున్నట్లు చెప్పారు. స్టీల్ ఉత్పత్తికి కావాల్సి న ముడి సరుకును ఇవ్వకుండా ముప్పు తిప్పలు పెడుతున్నారని పేర్కొన్నారు. విశాఖ ఉక్కును అమ్మేది లేదనిప్రధాని మోడీతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని విద్యార్థి దుర్మరణం



విద్యార్థి ఫైల్‌ఫొటో

**ఇందుకూరుపేట (నెల్లూరు), డిసెంబర్ 8, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సు ఢీకొని ఆరవ తరగతి చదువుతున్న పులి కిరణ్(9) అనే విద్యార్థి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. మండలంలోని గంగపట్నం మజారా వెంకటరెడ్డి కాలనీకి చెందిన పులి ప్రదీప్ 9వ తరగతి, పులి కిరణ్ ఆరవ తరగతి చదువుతున్న అనే ఇద్దరు అన్నదమ్ములు సైకిల్ పంచర్ వేసుకునేందుకు గంగపట్నం వెళ్తుండగా వేపచెట్టు సెంటర్ వద్ద ఆర్టీసీ బస్సు వెనుక వైపు నుంచి వేగంగా ఢీకొనడంతో కిరణ్(9) అనే బాలుడు అక్కడే మృతి చెందాడు. ప్రదీప్ స్వల్ప గాయాలతో భయపడ్డాడు. గత 7 నెలల కిందట తండ్రి పులి మురళి విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో తల్లి సంరక్షణలో ప్రదిప్ కిరణ్ జీవనం సాగిస్తున్నారు. అన్న ప్రదీప్ కళ్ళ ఎదుట మృతి చెందిన తమ్ముడు కిరణ్ మృతదేహాన్ని చూసి విలవిలాడిపోయాడు. భర్తను కోల్పోయి కూలీ, నాలి చేసుకుని తన ఇద్దరు బిడ్డలతో జీవనం సాగిస్తున్న తల్లి మృతదేహం వద్ద తల్లడిల్లిపోయింది.

# నిమ్మ చెక్కలతో ఇలా..



నిమ్మకాయల నుంచి రసం పిండుకున్న తర్వాత వాటి చెక్కలను చాలామంది పడేస్తా" కానీ వాటిని కూడా పలు రకాలుగా ఉపయోగించుకోవచ్చంటున్నారు నిపుణులు.

◆ బీట్రూట్, స్ట్రాబెర్రీ, నేరేడు వంటి పండ్లను కట్ చేస్తున్నప్పుడు చేతులు రంగు మారుతుంటాయి ఆ మరకలు పోవాలంటే నిమ్మ చెక్కతో రుద్దుకుంటే సరిపోతుంది.


◆ జిడ్డుగా మారిన వంటింటి సింకును నిమ్మ చెక్కతో రుద్ది చూడండి.. తళతళ మెరిసిపోతుంది

దుర్వాసనలూ దూరమవుతాయి. ◆చెమట వల్ల షూస్ దుర్వాసన వస్తుంటాయి. అలాగని ప్రతిసారీ వాటిని శుభ్రం చేయలేం. అలాంటప్పుడు ఎండబెట్టిన నిమ్మచెక్కలని షూలో వేసి ఉంచితే దుర్వాసన రాకుండా ఉంటుంది ◆. టవాల్స్‌పై పడిన కొన్ని మరకలు ఓ పట్టాన వదలవు. ఇలాంటప్పుడు నిమ్మతొక్కలు, వంటసోడ నీటిలో వాటిని నానబెట్టి ఉతికితే ఎంత మొండి మరకైనా తొలగి పోతుంది.◆. వాడేసిన నిమ్మచెక్కలని ఉప్పులో ముంచి వాటితో కాయగూరల బోర్డుని రుద్దితే.. అది శుభ్రపడుతుంది. అలాగే వాటిపై కొన్ని మరకలున్నా అవి తొలగిపోతాయి.◆ వెనిగర్లలో నిమ్మతొక్కలను వేసి రాత్రంతా నానబెట్టి, మరుసటి రోజున కాసిన్ని నీళ్లు కలిపి సీసాలో పోసుకోవాలి. ఈ మిశ్రమంతో అద్దాలు, బాత్రూమ్ గోడలు శుభ్రం చేసుకోవచ్చు. □

# ఐ-లైనర్ చెదిరిపోకుండా..

**కంటిని ఇంపుగా తీర్చిదిద్దుకోవడానికి ఎంతో కష్టపడి ఐలైనర్ పెట్టుకుంటాం. అయితే రోజంతా ఐలైనర్ అలాగే నిలిచి ఉంటుందా అంటే. కష్టమే అని చెప్పాలి. అయితే చిట్కాలు పాటిస్తే ఇది సాధ్యమేనంటున్నారు నిపుణులు. అవేంటంటే..!**

● ముఖానికి మాయిశ్చరైజర్ రాసుకునే ఉంటుంది కళ్లు, కనురెప్పల చుట్టూ కూడా అప్లై చేసుకొని.. ఆపై ఐలైనర్ పెట్టుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల ఐలైనర్ తెదిరిపోయే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి కళ్లకు ఐలైనర్ పెట్టుకోవాలంటే ఆ ప్రదేశంలో మాయిశ్చరైజర్ రాసుకోకపోవడమే మంచిది. ● పదే పదే ముఖం కడుక్కోవడం, చెమట పట్టడం వల్ల కూడా ఐలైనర్ ఎక్కువ సమం నిలిచి ఉండదు. అలాంటప్పుడు వాటర్ ప్రూఫ్ లేదా జెల్ తరహా ఐ-లైనర్ ఎంచుకోవడం మేలు. ● అద్దీ అద్దనట్లుగా కొద్దిపాటి పౌడర్ని ఉపయోగిస్తే ఐలైనర్ మెరుపు తగ్గకు అలాగే ముందు పౌడర్ రాసుకొని ఆపై ఐలైనర్ అప్లై చేసుకున్న ఫలితం ఉంటుంది.



● ముఖానికి మేకప్ వేసుకునే ముందు ప్రైమర్ ఎలాగైతే రాసుకుంటామో.. పెట్టుకోవడానికి ముందు కూడా ఐ ప్రైమర్ అప్లై చేయడం వల్ల చాలా అందంగా ఉంటారు నిపుణులు. అయితే అది కూడా తక్కువ మొత్తంలో ఎక్కువసేపు నిలిచి ఉంటుంది. ●. ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచిఉంటుంది. ● ఐషాడో కూడా ఐ-లైనర్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు సహకరిస్తుంది. ఈ క్రమంలో ఐ-లైనర్ వేసుకోవడం పూర్తయ్యాక.. బ్రష్ సహాయంతో కనురెప్పలపై షాడోని పైపైన తీర్చిదిద్దితే సరిపోతుంది. ● ఐ-లైనర్ అప్లై-చేసుకున్న తర్వాత కన్సీలర్‌తో టచప్ ఇచ్చినా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. □



# ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ..

**రంగమేదైనా అభివృద్ధికి పాత పద్ధతులు పునాదులు కావాలే కానీ..ఆటంకాలుగా మారి ఎదుగుదలను నియంత్రించే విధంగా ఉండకూడదు. 'మా పెద్దలు ఏం చేశారో, మేమూ దాన్నే అనుసరి స్తాం' అంటూ కూర్చుంటే ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉంటుంది. దాని గమనించే వైవిధ్యసాగుకు శ్రీకారం చుట్టారు లకేశ్ బాయ్ .**

జైన్.ఛత్తీస్‌గఢ్, కంకేర్ జిల్లాలోని నరహర్‌పుర్ గ్రామంలో పుట్టి పెరిగారు లకేశ్. వ్యవసాయమే ప్రధాన జీవనాధారం. వరి ఎక్కువగా పండిస్తారు ఇక్కడ. అందుకే ఈ జిల్లాను 'రైస్ బౌల్'గానూ పిలుచుకుంటారు. కష్టమైనా నష్టమైనా మారింది. అది గమనిచిన లకేశ్ ఈ పద్ధతుల్లో మార్పు తేవాలనుకున్నారు. ఆ మార్పు తన పొలం నుంచే ప్రారంభమవ్వాలని భావించారు. 'నాకు పదిహేడు ఎకరాల పొలం ఉంది. దానిలో ప్రతిసారీ వరి వేసేవాళ్లం. లాభనష్టాలకు అతీతంగా నా చిన్నప్పట్నుంచీ ఇలానే చేసేవారు. ఓసారి మా పొలానికి వ్యవసాయ అధికారులు వచ్చారు. భిన్న రకాల పంటల్ని వేయడం వల్ల వచ్చే లాభాల్ని వివరించారు. నేను ప్రయత్నించాలి అనుకున్నా. స్థానిక వ్యవసాయ కేంద్రంలో శిక్షణ తీసుకున్నా. ట్రెనింగ్ పూర్తయ్యాక నాలుగు ఎకరాల్లో కూరగాయలూ, ఆకుకూరల్నీ సాగుచేయడం మొదలుపెట్టా. అనతి కాలంలోనే దిగుబడి వచ్చింది. సేంద్రియ పద్ధతిలోనే పండించాకాబట్టి మంచి ఆదాయాన్నీ అందుకొన్నా. అది మొదలు పదేళ్లుగా ఇదే విధానాల్ని కొనసాగిస్తున్నా అంటారు లకేశ్.





**ఎన్నో అవార్డులు..** ఈమె 2016 నుంచి సేంద్రియ పద్ధతుల్ని అనుసరించి సాగు చేస్తున్నారు. 20 రకాలకు పైగానే కూరగాయల్ని పండిస్తున్నారు. పశుపోషణ, ఆక్వా కల్చర్‌నూ అందిపుచ్చుకు న్నారు. రకరకాల పంటల్ని వేయడం, పశువుల పెంపకాన్ని చేపట్టను ఈ వ్యర్థాలతోనే ఎరువులు తయారు చేయడంవల్ల భూసారం కూడా పెరిగింది. మొదట్లో నా సంపాదన రూ.50వేలు మాత్రమే కానీ ఇప్పుడు నా వార్షిక ఆదాయం రూ.20 లక్షలకు చేరుకుంది. పదిహేను మంది మహిళలకు ఉపాధి కూడా కల్పిస్తున్నా. రోజుకి పది, పదిహేను మందికి పైగానే రైతులు మా వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. సాగులోని మెలకువల్ని అడిగి తెలుసుకుంటారు. ఇక్కడికి వచ్చే ఆవకాశం లేని వారు ఫోన్ల ద్వారానూ సలహాలు అడుగుతుంటారు. నేను తీసుకున్న ఆ నిర్ణయం నా జీవితాన్నే మార్చేసింది అనే లకేశ్‌కు ఇందిరాగాంధీ అగ్రికల్చరల్ విశ్వవిద్యాలయం 2016లో ఫార్మర్ ఫెలోషిప్ అవార్డును ఇచ్చింది. 2018లో ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారాన్నీ, ఈ ఏడాది ఉత్తమ రైతు అవార్డునూ అందుకున్నారీమె. అందరిలానే మూసధోరణిలో కొట్టుకుపోకుండా ఓ మార్గాన్ని నమ్మి అడుగేసి.. శ్రమా పట్టుదలతో తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్న లకేశ్ ప్రయాణం స్ఫూర్తిదాయకమే

# కరుణించే దైవం వరుణుడు

**సకల జీవరాశికీ మేలుచేసేది** భగవంతుడు ఒక్కడే కరువు కాటకాలు సంభవించే దేవుడికే మొర పెట్టుకుంటారు. చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే ఈ లోకాన్ని సదా సంరక్షి ంచే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాల్లో కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీనంలో ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించడంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిరక్ష ్యం చేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని వాటితో విశ్వాన్ని గమనిస్తూ, ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తే పురాణ కథలు చెబుతు న్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదేరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మహే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు... వరుణుడి సంతానం. వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టి, అనావృష్టి ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరుతాయి. □



# వాళ్ల ధైర్యం.. మనమే



తమ పిల్లలు ఆత్మవిశ్వాసంతో, ధైర్యంగా ఎదగాలి అని కోరుకోని తల్లులు ఉండరు. వాళ్లు పెరగాలంటే అది మన మీదే అలా ఉంటుందని తెలుసా? మనతో అనుబంధమే పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందని అధ్యయనాలు కూడా! అమ్మానాన్నలకు నేనంటే చాలా ప్రేమ. నాకేమైనా వాళ్ల తోడు ఎప్పుడూ ఉంటుంది. ఏదైనా వాళ్లతో పంచుకోగలనన్న భరోసా ఉన్న పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఉంటారట. ఎదుటివారిపై నమ్మకం ఉంటుంది. బంధాలపట్ల విలువతో ఉంటారు. ఏదైనా సాధించడానికి వెనకాడరు. ఏదైనా సాధించినప్పుడు విపరీతమైన ప్రేమ... చిన్న తప్పుకే కోప్పడటం, చేయించడం లాంటివి జరుగుతోంటే పిల్లల్లో ఆందోళన చెందుతుంది. పొరపాటు చేయడానికే జంకుతాతో కొత్తవి ప్రయత్నించారు. ఇక ఏదైనా ఎలా సాధించగలరు. తల్లిదండ్రులిద్దరి ఉద్యోగాలు, వ్యాపారాలతో బిజీబిజీగా గడిపేస్తున్న రోజులివి. బాధ, సంతోషం ఏది పంచుకోవడానికి వచ్చినా... 'ఇప్పుడు కాదు పనిలో ఉన్నా' అని పంపేస్తున్నారా? ఇలాంటప్పుడు తామంటే అమ్మానాన్నలకి ఇష్టం లేదనుకుంటారు. నిర్లక్ష్యానికి గురవ్వడం కొనసాగుతుంది... కొంతకాలానికి ఎవరికీ చేరువకారు. అందరికీ దూరంగా ఉండటం అలవాటు చేసుకుంటా ఇలాంటివాళ్లు దారితప్పే అవకాశాలే ఎక్కువ. కాబట్టి, పిల్లలతో ఎలా గడుపుతున్నాం అన్న గమనించుకోవాలి అంటున్నారు పరిశోధకులు. ఏం చేసినా ప్రేమనే కురిపించాలనేం లేదు. అవసరమైతే సరిచేయొచ్చు. కానీ ఏం చేసినా... మీ ప్రేమ, భరోసా, తోడు దొరుకుతాయ. ధీమా కల్పించ గలిగితే చాలు. ఆనందకర బాల్యం సొంతతమైన వాళ్లు... పెద్దయ్యాక ఆత్మ విశ్వాసంతో, ధైర్యంగా సాగగలుగుతారు. అలాంటి బాల్యాన్నే ఇస్తున్నారా మరి? □

| చెలి చిట్కా: | |
|---|---|
| | ✦ వాము, ధనియాలు, జీలకర్ర ఈ మూడింటిని దోరగావేయించి కషాయం చేసి తీసుకుంటే జ్వరం తగ్గిపోతుంది. |
| | ✦ వాము, మిరియాలు, ఉప్పు సమాభాగాలుగా తీసుకొని చూర్ణంచేసి ప్రతిదినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును |
| | ✦ వామునూనె వాత వ్యాధులకు ఎంతో ఉపయోగం |

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
★ ముగ్గులు క్లీయర్‌గా, రంగు లతో కనిపించాలి.★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. **మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.Gmail: cheli@vaartha.com

# తెర

# 'ఫెయిల్యూర్ బాయ్స్' ప్రీ రిలీజ్



క్రాంతి, అవితేజ్, ప్రదీప్, సుపర్ణ, పవని ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా ఫెయిల్యూర్ బాయ్స్. ఇతర కీలక పాత్రల్లో సుమన్, నాజర్, తనికెళ్ల భరణి నటించారు. ఈ చిత్రాన్ని శ్రీ గురుదక్షి ణ మూర్తి ఫిలింస్ బ్యానర్ పై వి ఎస్ ఎస్ కుమార్, ధన శ్రీనివాస్ జామి, లక్ష్మి ్మ వెంకట్ రెడ్డి నిర్మించారు. వెంకట్ త్రినాథ రెడ్డి ఉసిరిక దర్శకత్వం వహించగా విజయ్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఫెయిల్యూర్ బాయ్స్' సినిమా డిసెంబర్ 12వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు సిద్ధమైంది. విడుదల తేదీ దగ్గరవుతున్న సమయంలో ఈ చిత్ర బృందం రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది.ఫెయిల్యూర్ బాయ్స్ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ముఖ్యఅతిథిగా వచ్చిన బాబు మోహన్ గారు మాట్లాడుతూ... 'అందరికీ నమస్కారం. ఈ సినిమా ఎంతో అద్భుతంగా ఉండబోతుంది. ముఖ్యంగా ఈ సినిమాకు పాటలు ఎంతో బలాన్ని చేకూరుస్తాయి. ప్రేక్షకులంతా ఇటువంటి సినిమాలను సపోర్ట్ చేసి విజయాన్ని

# హారర్ థ్రిల్లర్ 'ఈషా' ట్రైలర్..



ఈషా ట్రైలర్: డిసెంబర్ 12న ప్యూర్ ఫియర్ అండ్ ఎడ్జ్‌ఆఫ్‌ది సీట్ ఎక్స్‌పీరియెన్స్ లోడింగ్ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా ఖిఈషాఖి పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకరాబోతున్నారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్‌గా ఈ చిత్రాన్నిడిసెంబరు 12న థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అ ఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 12న ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ట్రైలర్ చివర్లో వచ్చే ట్విస్ట్ లు, ఫాస్ట్ కట్స్ సినిమా మీద ఒక క్యూరియాసిటీని అయితే క్రియేట్ చేశాయి. ఒక పక్కా హార్రర్ థ్రిల్లర్ ను చూడాలనుకునే ప్రేక్షకులకు అంతకు మించి సమ్‌థింగ్‌ను ఈ సినిమా అందించబోతున్నాయని ట్రైలర్ చూసిన అందరూ అంటున్నారు.

# 'సూర్య 47' షూటింగ్ ప్రారంభం



కోలీవుడ్ స్టార్ సూర్య ప్రస్తుతం మల్టీ ప్రాజెక్టులతో బిజీగా వున్నారు. తన 47వ చిత్రం కోసం 'ఆవేశం' ఫేమ్ మలయాళ ఫిల్మ్ మేకర్ జితు మాధవన్‌తో కలిసిపనిచేయ బోతున్నాడు. ఈ ప్రాజెక్ట్ ఈ సంవత్సరం అత్యంత ఎదురు చూస్తున్న అనౌన్స్మెంట్స్ లో ఒకటిగా నిలిచింది, అభిమా నులు, ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఈ చిత్రంలో నజ్రియా నజీమ్ కథానాయికగా నటించగా, విజయవంతమైన చిత్రాలతో అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ నస్లెన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారు. జఘరమ్ స్టూడియోస్ ఈ ప్రాజెక్టు కు మద్దతు ఇస్తోంది. సూర్య47 ఈరోజు చెన్నైలో సాంప్రదాయ పూజా కార్యక్రమంతో అధికారికంగా లాంచ్ అయింది. ఈ కార్యక్రమంలో చిత్ర తారాగణం, సిబ్బంది , పరిశ్రమ నుండి అనేక మంది శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ వేడుకకు చిత్ర నిర్మాత శ్రీమతి జ్యోతిక, నటుడు కార్తీ, రాజశేఖర్ పాండియన్ (2డీ ఎంటర్‌టైన్‌మెంట్), నిర్మాతలు S.R. ప్రకాష్, S.R. ప్రభు (డ్రీమ్ వారియర్ పిక్చర్స్) వంటి విశిష్ట అతిథులు హాజరయ్యారు, వీరందరూ సినిమా విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పూజ తర్వాత, చిత్రీకరణను ప్రారంభించారు, అధికారికంగా మొదటి షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభమైయింది.

# 'అన్నగారు వస్తారు' సాంగ్ రిలీజ్




స్టార్ హీరో కార్తి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'అన్నగారు వస్తారు' ఈ నెల 12న వరల్డ్ వైడ్‌గాగ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ చిత్రాన్ని ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ స్టూడియో గ్రీన్ బ్యానర్ లో కె.ఇ. జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. యాక్షన్ కామెడీ కథతో దర్శకుడు నలన్ కుమారస్వామి రూపొందిస్తున్నారు. కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. .ఈ రోజు 'అన్నగారు వస్తారు' చిత్రం నుంచి 'అలాపిక్కే ఉమ్మక్' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ ను సంతోష్ నారాయణన్ ట్రెండీ ట్యూన్ తో కంపోజ్ చేయగా, రాకేందు మౌళి క్యాచీ లిరిక్స్ అందించి పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే 'వలయ అహ్ కలయ, గోలయ్య, జై బాలయ్య, కలలే వలరా, గురువా నా మాటే వినరా..' అంటూ కార్తి ఎనర్జిటిక్ స్టెప్స్ తో ఆకట్టుకుంటోందీ పాట. రీసెంట్ గా పవర్ ఫుల్ డైరెక్టర్ హరీశ్ శంకర్ రిలీజ్ చేసిన 'అన్నగారు వస్తారు' సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. ఇదే రెస్పాన్స్ థియేటర్స్ లోనూ వస్తుందనే భారీ అంచనాలు ఈ సినిమా మీద ఏర్పడుతున్నాయి.

# 'రీ దీక్ష' చిత్ర ట్రైలర్ లాంచ్..




ఆర్ కె ఫిలిమ్స్ , సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణగౌడ్ నిర్మాణ దర్శకత్వంలో బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ జోడి ఫేమ్ అక్స ఖాన్, అలేఖ్యరెడ్డి హీరోయిన్స్‌గా, కిరణ్ హీరోగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'రీ దీక్ష. తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి రాజ్ కిరణ్ సంగీతం అందించగా మేఘన శ్రీను ఎడిటర్ గా పనిచేశారు. విడుదల దగ్గర పడుతున్న సందర్భంగా హీరో సుమన్ గారి చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాత సి కళ్యాణ్, తెలుగు ఫిలిం చాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, తెలుగు చిత్ర నిర్మాత మండలి సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు. చిత్ర దర్శక నిర్మాత డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ గారు మాట్లాడుతూ... ఈరోజు మా ట్రైలర్ లాంచ్ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు. ట్రైలర్ లాంచ్ చేయాలి అని పిలిచిన వెంటనే హీరో సుమన్ గారు షూటింగ్ నుండి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం. అలాగే ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి అతిథికి, మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

# 'అవతార్' ఒక ఎమోషనల్ జర్నీ!



'అవతార్' ఫైర్ అండ్ యాష్ ఇది కేవలం సినిమా కాదు, ఒక ఎమోషనల్ జర్నీ!" ?'అవతార్: ఫైర్ అండ్ యాష్' కోసం దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే ఈ ఫ్రాంచైజీకి భారతీయులు ఇంతలా కనెక్ట్ అవ్వడానికి కారణం.. కేవలం అందులోని విజువల్స్, టెక్నాలజీ లేదా ఐమాక్స్ (IMAX) స్కేల్ మాత్రమే కాదు; ఆ కథలో అంతర్లీనంగా ఉన్న పక్కా భారతీయ భావోద్వేగాలే అసలు కారణం. 'అవతార్' సిరీస్‌లో హీరో జేక్ సల్లి పాత్ర అచ్చం మన భారతీయ కుటుంబ పెద్దల తరహాలోనే ఉంటుంది. కుటుంబానికి అండగా నిలబడటం, పిల్లల రక్షణే పరమావధిగా బతకడం, నైతిక విలువలు, త్యాగనిరతి... ఇవన్నీ ఆయన పాత్రలో స్పష్టంగా కనిపిస్తాయి. ఇక నేటిరి విషయానికి వస్తే ఆమె ఒక తల్లిగా, యోధురాలిగా ఇంటికి దొరికిన బలం. కుటుంబం కోసం దేన్నైనా ఎదిరించే ఆమె పాత్ర, మన సంస్కృతిలోని శక్తివంతమైన స్త్రీ మూర్తికి నిలువుటద్దంలా అనిపిస్తుంది.

# సూపర్ కప్ ఛాంపియన్‌గా గోవా



**న్యూఢిల్లీ:** ఎఐఎఫ్ఎఫ్ సూపర్ కప్ ఛాంపియన్‌గా గోవా ఫుట్‌బాల్ జట్టు నిలిచింది. పెనాల్టీ షూటౌట్‌లో ఈస్ట్ బెంగాల్ ఎఫ్‌సిని 6-5 తేడాతో ఓడించి, ఎఫ్‌సి గోవా రికార్డు స్థాయిలో మూడోసారి ఎఐఎఫ్ఎఫ్ సూపర్ కప్ ఛాంపియన్‌గా అవతరించింది. రెండు జట్లు గోల్ చేయడంలో విఫలమవడంతో పెనాల్టీ షూటౌట్‌కు వెళ్లింది. సూపర్ కప్ ఫైనల్‌లో ఇలా జరగడం ఇదే మొదటిసారి. గోవా కెప్టెన్ బోర్జా హెర్రెరా, మొహమ్మద్ బాసిమ్ రషీద్ రెగ్యులేషన్ పెనాల్టీలలో తమ స్పాట్‌కిక్‌లను మిస్ చేసుకున్నారు. కెవిన్ సిబిల్లే, కెప్టెన్ సౌల్ క్రెస్పో, మిగ్యుల్ ఫెర్రీరా మరియు అన్వర్ అలీ తూర్పు బెంగాల్ తరపున తమ పెనాల్టీలను గోల్ చేయగా, జేవియర్ సివేరియో, డెజాన్ డ్రాజిక్, ముహమ్మద్ నెమిల్, డేవిడ్ టిమోర్ నీది గోవా తరపున గోల్ చేయడంతో మ్యాచ్ సడన్ డెత్‌కు చేరుకుంది. ఉదంత కుమామ్ మరియు సాహిల్ తవోరా ఆతిథ్య జట్టు తరపున తమ పెనాల్టీలను గోల్స్‌గా మార్చగా, తూర్పు బెంగాల్ తరపున హామీద్ అహదద్ గోల్స్ చేశారు, కానీ విష్ణు గోల్స్ చేయడంలో విఫలమయ్యాడు. తూర్పు బెంగాల్‌కు మొదటి అవకాశం 12వ ఆటలో వచ్చింది. మొదటి అర్ధభాగం చివరిలో మహేష్ కు మరో రెండు క్లోజ్ అవకాశాలు వచ్చాయి. 43వ ఆటలో బిపిన్ తో కలిసి రెండోసారి గోల్ చేశాడు. ఆయుష్ ఛెత్రి లాంగ్ రేంజ్ నుండి తన అదృష్టాన్ని ప్రయత్నించినా ఫలించలేదు. 49వ నిమిషంలో తైమూర్ డ్రాజిక్‌ను గోల్ గా మార్చింది. రెండోది ఆఫ్‌సైడ్‌గా మారింది. 81వ నిమిషంలో గౌర్స్ డిఫెండర్ పోల్ మోరెనో దాదాపు గోల్ చేశాడు. సివేరియో రీబౌండ్ నుండి చేసిన ప్రయత్నాన్ని 107వ నిమిషంలో గిల్ పాయింట్‌బ్లాంక్ రేంజ్‌లో సేవ్ చేశాడు. ఈస్ట్ బెంగాల్ గోల్ కీపర్ 114వ నిమిషంలో తైమూర్ హెడర్‌ను పట్టుకుని తన జట్టును పోటీలో నిలుపుకున్నాడు.

## మహిళల ప్రపంచ కప్

# భారత్ ఘన విజయం



**న్యూఢిల్లీ:** ఎఫ్ఐహెచ్ జూనియర్ మహిళల ప్రపంచ కప్ 2025 ప్లేఆఫ్స్‌లో వేల్స్‌ను భారత్ ఓడించింది. సోమవారం శాంటియాగోలోని ఎస్టాడియో నేషనల్‌లోని సెంట్రో డిపోర్టివో డి హాకీ సెస్పెడ్‌లో జరిగిన టోర్నీలో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు తన ప్లేఆఫ్‌లో వేల్స్‌పై 3-1 తేడాతో ఘన విజయం సాధించింది. దూకుడుగా ఆడిన భారత్, తొలి 30 సెకన్లలోనే పెనాల్టీ కార్నర్‌ను సంపాదించింది. గోల్‌ను నియంత్రించుకుని, లైన్ల మధ్య ఆడి రెగ్యులర్ ఓపెనింగ్స్‌ను సృష్టించింది. కానీ ప్రారంభంలోనే స్ట్రైక్ చేయలేకపోయింది. వేల్స్‌కు పెనాల్టీ స్ట్రోక్ ద్వారా ఆధిక్యంలోకి వెళ్లే అవకాశం లభించి గోల్ కీపర్ నిధి పదునైన సేవ్ చేసి స్కోర్‌లను సమం చేశాడు. సాక్షి రాణా రాణించడంతో, 14వ నిమిషంలో హినా బానో ట్యాప్‌ఇన్ ద్వారా తొలి క్వార్టర్ చివరిలో భారత్ ప్రతిష్టంభనను ఛేదించింది. రెండవ క్వార్టర్ వరకు ఒత్తిడి కొనసాగింది. సాక్షి ప్రారంభ ప్రయత్నం సునెలిటా టోప్పో (24)కు దగ్గరగా ముగిసింది. బ్రేక్ తర్వాత వెంటనే వెల్ష్ గోల్ కీపర్ షాట్‌ను పట్టుకోవడంలో విఫలమైన తర్వాత ఇషికా (31) రీబౌండ్‌ను గోల్‌గా మార్చడంతో ఆధిక్యం పెరిగింది. 52వ నిమిషంలో ఎలోయిస్ మోట్ ద్వారా వేల్స్ ఒక గోల్ చేసింది, కానీ భారత్ చివరి దశలను బాగా నిర్వహించి విజయాన్ని ఖాయం చేసింది.



## ప్రపంచ కప్ ఫైనల్..

# సిమ్రాన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒలింపిక్ ఛాంపియన్‌ను ఓడించి సిమ్రాన్‌ప్రీత్ బ్రార్ స్వర్ణంతో మెరిసింది. ఖతార్‌లోని దోహాలో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ 2025లో 21 ఏళ్ల సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఆమె 50 షాట్లలో 41 హిట్‌లతో పారిస్ ఒలింపిక్స్ ఛాంపియన్ దక్షిణ కొరియాకు చెందిన యాంగ్ జిఇన్ జూనియర్ ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. ఫైనల్‌లో, ఆమె తన తొలి మేజర్ సీనియర్ అంతర్జాతీయ బంగారు పతకాన్ని సాధించే మార్గంలో ఎయిర్ పిస్టల్‌లో పారిస్ ఒలింపిక్ ఛాంపియన్ యాంగ్ మరియు ఓహ్ యేజిన్‌లను అధిగమించింది. మరోవైపు, ఈ ఈవెంట్‌లో భారత్ తరపున పోటీ పడిన మరో ఫైనలిస్ట్ ఈషా సింగ్ 25 షాట్‌లలో 15 హిట్‌లతో 7వ స్థానానికి పరిమితమైంది. దీంతో ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ రజతం గెలుచుకుంది. ఇక ఈ సీజన్ ఫైనల్‌లో పురుషుల 50 మీటర్ల 3 పొజిషన్స్ ఈవెంట్‌లో రజత పతకంతో అనుభవజ్ఞురాలైన క్రీడాకారిణి ఐశ్వరీ తోమర్ భారత్‌కు మొట్టమొదటి, ఏకైక రైఫిల్ పతకాన్ని గెలుచుకుంది. అతను కొత్తగా ప్రవేశపెట్టిన 50 ఎం 3 పి ఫైనల్స్ ఫార్మాట్‌లో 413.3 స్కోర్‌చేశాడు. ఇంతలో, ఆసియా క్రీడల ఛాంపియన్ సిఫ్ట్‌కౌర్ సమ్రా మరోసారి నిరాశపరిచింది, మహిళల 50 మీటర్ల 3 పాయింట్‌లో 10వ స్థానంలో నిలిచి ఫైనల్‌కు చేరుకోలేకపోయింది.

## డబ్ల్యూటిసి పాయింట్లలో..

# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా

### టీమిండియా ఔట్..?



**న్యూఢిల్లీ:** యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించడంతో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి) పాయింట్ల పట్టికలో పెను మార్పులు చోటుచేసుకుని భారత జట్టు ర్యాంకింగ్స్‌లో కిందకు పడిపోయింది. బ్రిస్బేన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లాండ్‌ను ఎనిమిది వికెట్ల తేడాతో ఓడించి యాషెస్ సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఈ విజయంతో ఆస్ట్రేలియా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఇంగ్లాండ్ ఏడో స్థానానికి పడిపోయింది. ఈ నిర్ణయాత్మక విజయం ప్రస్తుత డబ్ల్యూటిసి ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానాన్ని మరింత పటిష్టం చేసింది. ఆస్ట్రేలియా 2025-27 డబ్ల్యూటిసి స్టాండింగ్స్‌లో 100 శాతం పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. వారి ఐదు మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది.

ఇంతలో, ఇంగ్లాండ్ ఈ ఓటమితో గణనీయమైన ఓటమిని చవిచూసింది, వారి మునుపటి ఆరవ స్థానం నుండి ఏడవ స్థానానికి పడిపోయింది. మరోపక్క ఆస్ట్రేలియా విజయంతో భారత జట్టుకు పాయింట్ల పట్టికలో భారీ నష్టం వాటిల్లింది. దాయాది దేశం పాకిస్తాన్ జట్టు తర్వాత భారత జట్టు ఏకంగా ఐదోస్థానానికి పడిపోయింది. ఈ సైకిల్‌లో భారత్ ఇప్పటివరకు 9 టెస్టులు ఆడగా, అందులో 4 గెలిచి, 4 ఓడిపోయింది. ఫలితంగా ర్యాంకింగ్స్‌లో వెనుకబడింది. ప్రస్తుత సమీకరణాలను బట్టి చూస్తే, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్లు జూగిది ఫైనల్ చేరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆస్ట్రేలియా అద్భుతమైన ఫామ్‌లో ఉండగా, దక్షిణాఫ్రికా కూడా నిలకడగా రాణిస్తోంది. భారత్ ఫైనల్ రేసులో నిలవాలంటే రాబోయే టెస్టుల్లో అద్భుత ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. స్వదేశంలో భారత్‌కు దారుణమైన ఓటమిని చవిచూసింది. గౌహతి టెస్ట్‌ను దక్షిణాఫ్రికా 408 పరుగుల తేడాతో గెలిచింది. రెండు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో భారత్‌ను వైట్‌వాష్ చేసింది. కోల్‌కతా టెస్ట్‌ను దక్షిణాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచిన బావుమా నేతృత్వంలోని ప్రొటీస్ జట్టు గౌహతి టెస్టులో భారత్‌కు 549 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో భారత్‌ను 140 పరుగులకు ఆలౌట్ చేసి 408 పరుగుల తేడాతో సిరీస్‌ను గెలిచింది. ఇది టెస్ట్ క్రికెట్‌లో, స్వదేశంలో పరుగుల పరంగా భారత్‌కు అతిపెద్ద ఓటమి. ఇక శ్రీలంక పాయింట్ల పట్టికలో మూడోస్థానంలో కొనసాగుతున్నది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి.

# మూడోసారి చైనాకు వరల్డ్ కప్ టైటిల్

**న్యూఢిల్లీ:** వరుసగా మూడోసారి ఐటీటీఎఫ్ మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్ టైటిల్-2025ను చైనా గెలుచుకుంది. అంతర్జాతీయ టేబుల్ టెన్నిస్ సమాఖ్య మిక్స్‌డ్ టీమ్ ప్రపంచ కప్‌లో చైనా 8-1 తేడాతో జపాన్‌ను ఓడించి వరుసగా మూడోసారి టైటిల్‌ను గెలుచుకుంది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో దక్షిణ కొరియా, జర్మనీలను ఓడించిన తర్వాత చైనా, జపాన్ తుది పోరుకు సిద్ధమైంది. బెస్ట్‌ఆఫ్ 15 ఫైనల్లో, చైనా జంట వాంగ్ చుకిన్-సన్ యింగ్షా మిక్స్‌డ్ డబుల్స్‌లో సోరా మట్సుషిమా-సత్సుకి ఓడోపై 11-4, 11-4, 11-6 తేడాతో విజయం సాధించారు. ఆ తర్వాత మహిళల సింగిల్స్‌లో వాంగ్ మాన్యు 11-6, 11-7, 11-6 తేడాతో మివా హరిమోటోను ఓడించి చైనా ఆధిక్యాన్ని 6-0కి పెంచడంలో సహాయపడింది. ఆ తర్వాత పురుషుల సింగిల్స్‌లో చైనాకు చెందిన లిన్ షిడోంగ్ 6-11, 11-5, 11-6 తేడాతో టోమోకాజు హరిమోటోను ఓడించి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు.

# ఐబిపిఎల్ విన్నర్ ముంబై స్మాషర్స్

## ఫైనల్‌లో 5-1తేడాతో హైదరాబాద్ రాయల్స్ ఓటమి




**హైదరాబాద్, డిసెంబరు 8,ప్రభాతవార్త:** ఇండియన్ పికిల్‌బాల్ లీగ్ (ఐబీపీఎల్)లో ముంబై స్మాషర్స్ విజేతగా నిలిచింది. గ్రాండ్ ఫైనల్‌లో స్మాషర్స్ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ గుర్తింపుతో జరిగిన ఈ లీగ్ టైటిల్ పోరులో ముంబై జట్టు 5-1 తేడాతో హైదరాబాద్ రాయల్స్‌ను చిత్తు చేసింది. లీగ్ దశలో ఆరో స్థానంలో నిలిచి, చివరి మ్యాచ్ వరకు ఒక్క విజయం కూడా లేని ముంబై, నాకౌట్ దశలో వరుస విజయాలతో అనూహ్యంగా ఫైనల్ చేరి ఛాంపియన్‌గా నిలవడం విశేషం. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సమక్షంలో కేడీ జాదవ్ ఇండోర్ హాల్‌లో ఆదివారం రాత్రి జరిగిన ఈ మ్యాచ్‌లో ముంబై తమ సత్తా చాటింది. ముంబై స్టార్ ప్లేయర్ క్వాంగ్ డుయోంగ్ సింగిల్స్‌లో తేజస్ గులాటిని, డబుల్స్‌లో అమోల్ రామ్‌చందానీతో కలిసి హైదరాబాద్ జోడీని ఓడించి జట్టుకు 20 ఆధిక్యాన్ని అందించారు. నిర్ణయాత్మకమైన గ్రాండ్ ర్యాలీలో కూడా ముంబై 21-14 స్కోరుతో గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. లీగ్ ఆద్యంతం అద్భుతంగా రాణించిన క్వాంగ్ డుయోంగ్ పురుషుల విభాగంలో మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ (ఎంవీపీ) బెస్ట్ సింగిల్స్ ప్లేయర్‌గా నిలవగా, మేగన్ ఫడ్జ్ మహిళల ఎంవీపీ అవార్డును దక్కించుకున్నారు.

# మార్కెట్లకు ఫెడ్‌రిజర్వు భయాలు!

## ఒక్కరోజే బిఎస్ఇలో రూ.7 లక్షలకోట్లు నష్టం

## భారీ నష్టాలతో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ



**ముంబయి, డిసెంబరు 8:** ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్ల భయాలతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులు భారీగా విత్‌డ్రా చేయడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాలను చవిచూశాయి. ఈ వారం వెలువడనున్న అమెరికా ఫెడరల్ రిజర్వ్ పాలసీ నిర్ణయంపై ఇన్వెస్టర్లు అప్రమత్తత వహించడం, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలు కొనసాగించడంతో అన్ని రంగాల్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ఒక్కరోజులోనే బిఎస్ఇలో లిస్ట్ అయిన కంపెనీలవిలువ సుమారు రూ.7 లక్షలకోట్లు ఆవిరి అయింది. రూ.463 లక్షలకోట్లకు క్షీణించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బిఎస్ఇ సెన్సెక్స్ 609.68 పాయింట్లు నష్టపోయి 85,102.69 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్ సమయంలో ఒక దశలో 84,875.59 కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 225.90 పాయింట్లు క్షీణించి 25,960.55 వద్ద ముగిసింది. ఈ వారం యూఎస్ ఫెడ్ పాలసీ నిర్ణయం ఉండటంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. దేశీయ వృద్ధి గణాంకాలు బలంగా ఉన్నప్పటికీ, ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించినా.. అంతర్జాతీయ ద్రవ్య విధాన ఆందోళనలు, ఎడతెరిపిలేని ఎఫ్ఐఐల అమ్మకాలు, రూపాయి బలహీనత వంటివి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ విశ్లేషించారు. జపాన్ బాండ్ల అంశం కూడా ఆందోళనను మరింత పెంచిందన్నారు. సెన్సెక్స్ 30 షేర్లలో టెక్ మహీంద్రా మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనే ముగిశాయి. టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్, ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, టైటాన్, ఎన్‌టిపిసి, కోటక్ బ్యాంక్ వంటివి ప్రధానంగా నష్టపోయాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంక్, ఆటో, ఎఫ్ఎంసిజి, ఐటి సూచీలన్నీ పతనమయ్యాయి. బ్రాడర్ మార్కెట్‌లోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 1.83 శాతం మేర పడిపోయాయి. మరోవైపు, డాలర్‌తో రూపాయి మారకం విలువ 13 పైసలు క్షీణించి 90.06 వద్ద స్థిరపడింది. ఈ వారంలో వెలువడనున్న ఫెడ్ పాలసీ, భారత ద్రవ్యోల్బణ గణాంకాల నేపథ్యంలో మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.73శాతం, స్మాల్‌క్యాప్ సూచీలు 2.20శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 950 షేర్లు లాభాలతో ముగిస్తే 3348 కంపెనీలషేర్లు పతనం అయ్యాయి. మరో 198 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. ఇక ఎంసిఎక్స్‌లో బంగారం ఫ్యూచర్స్ రూ.1.30, 584వద్ద స్థిరపడింది. బ్రెంట్‌ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 8 సెంట్లు పెరిగి 63.83 డాలర్లుగా కొనసాగాయి.

# స్టార్‌లింక్ సేవలు షురూ!

## నెలవారీ చందా రూ.8600 మాత్రమే!




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ శాటిలైట్ వ్యవస్థ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు భారత్‌లో రంగం సిద్ధమైంది. ఇప్పటికే మన దేశానికి చెందిన జియో, ఎయిర్‌టెల్‌తో స్టార్‌లింక్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలి సిందే. త్వరలో ఇండియాలో కమర్షియల్ సేవలు అందించేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానేనెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలను సంస్థ తాజాగా వెల్లడించింది. స్టార్‌లింగ్ ఇండియా వెబ్‌సైట్ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ సేవలు పొందాలంటే రెసిడెన్షియల్ కస్టమర్లు నెలకు రూ.8,600 చెల్లించాల్సి ఉంటుంది. హార్డ్‌వేర్ కిట్‌కు అదనంగా రూ.34వేలు చెల్లించాలి. ఈప్యాకేజీలో సాటిలైట్ డిష్, వైఫై రౌటర్, మోంటింగ్ స్టాండ్, కేబుల్స్, పవర్ అడాప్టర్‌తో కూడిన ప్లగ్‌అండ్‌ప్లే కిట్ వినియోగదారులకు ఇవ్వనున్నారు. ఈప్లాన్‌లో అపరిమిత డేటాతోపాటు 30 రోజులపాటుఫ్రీ ట్రయల్‌ను ఆస్వాదించొచ్చు. 99.9 శాతం కంటే ఎక్కువ నెట్‌వర్క్ అప్‌టైమ్‌తో ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనైనా నిర్విరామంగా ఇంటర్నెట్‌సేవలు అందుబాటులో ఉంటాయి. వినియోగదారులు దీన్ని కొనుగోలు చేసిన వెంటనే ప్లగ్‌ఇన్ చేసి సేవలను ప్రారంభిం చొచ్చు. అయితే బిజినెస్‌కేటగిరీ చందాలు వివరాలు వెల్లడించలేదు. బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నట్లు వెబ్‌సైట్‌లో చూపుతోంది. ముందుగా హైదరాబాద్, చండీగఢ్, కోల్‌కత్తా, లక్నో, ముంబయి, నోయిడా వంటినగరాల్లో గేట్‌వే ఎర్త్‌స్టేషన్లను స్పేస్ ఎక్స్ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది.

# ఆనాణేలన్నీ చెల్లుబాటవుతాయ్

## వీడియో విడుదలచేసిన ఆర్బీఐ



**ముంబయి, డిసెంబరు 8:** 50 పైసల నాణేంతో సహా వివిధ విలువలు కలిగిన నాణేలు,నోట్లు చలామణిలోఉన్నాయని భారత రిజర్వుబ్యాంకు స్పష్టం చేసింది. నకిలీ నోట్ల గుర్తింపు, కరెన్సీకి సంబంధించిన అపోహల గురించి ప్రజలకు ఆర్బీఐ ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఉంటుంది. తాజాగా, నాణేలపై ప్రజల నెలకొన్న అనుమానాలను నివృత్తి చేసే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా వాట్సాప్‌ద్వారా వ్యక్తిగతసందేశాలు పంపుతోంది. నాణేలపై అవగాహన కల్పిస్తూ ఒక వీడియోను రూపొందించింది. ఈ వీడియో ప్రకారం, ఒక కొనుగోలుదారు రూ.10నాణేన్ని తీసుకువస్తే, దుకాణదారు అది చెల్లదని చెబుతాడు. అయితే ఆనాణేలు చెల్లుబాటు అవుతాయని కొనుగోలుదారుడు దుకాణదారుకు సమాధానమిస్తాడు. చివరగా, అన్నీ నాణేలు చెల్లుబాటు అవుతాయని రూ.10నాణేంతో మాట్లాడిస్తున్నట్లుగా ఈ వీడియో ఉంటుంది. నాణేలు వేర్వేరు డిజైన్‌లతో ఉన్నప్పటికీ అవన్నీ చలామణిలో ఉన్నాయని ఆర్బీఐ ఈ వీడియో ద్వారా స్పష్టం చేసింది. 50పైసలు, రూ.1, రూ.2, రూ.5, రూ.10, రూ.20 నాణేలు అన్నీ చెల్లుబాటు అవుతాయని ఆర్బీఐ తెలిపింది. నాణేల గురించి తప్పుదోవపట్టించే సమాచారంలేదా వదంతులను నమ్మవద్దని సూచించింది.

# రిజర్వేషన్ వ్యవస్థలో ఎయిరిండియా మార్పులు




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** విమానయాన సంస్థ ఇండిగోలో కార్యకలాపాలు నిలిచిపోయి, విమానాలు రద్దు కావడంతో టికెట్ ధరలు అమాంతం పెరిగాయి. ఈ పరిణామంపై స్పందించిన పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఎకానమీ క్లాస్ టికెట్ ధరలపై పరిమితులు విధిస్తూ 6న ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలకు అనుగుణంగా ఎయిర్ ఇండియా గ్రూప్ తమ రిజర్వేషన్ సిస్టమ్స్‌లో కొత్త ధరల విధానాన్ని అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఈ మార్పులను పూర్తి చేయగా, ఎయిర్ ఇండియా విమానాల్లో కూడా అన్ని బుకింగ్ ఛానళ్లలో కొత్త ధరలను క్రమంగా అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించింది. మరికొన్ని గంటల్లో ఈ మార్పులు అన్ని సిస్టమ్స్‌లో కనిపిస్తాయని తెలిపింది. థర్డ్‌పార్టీ రిజర్వేషన్ ప్లాట్‌ఫామ్‌లతో సమన్వయం చేసుకోవాల్సి ఉన్నందున, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దశలవారీగా ఈ ప్రక్రియను అమలు చేస్తున్నామని ఎయిర్ ఇండియా వివరించింది. ఈ మార్పుల సమయంలో, ప్రభుత్వం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువ బేస్ ఫేర్‌తో టికెట్లు బుక్ చేసుకున్న ప్రయాణికులకు అదనంగా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని కూడా ఎయిర్ ఇండియా స్పష్టం చేసింది. ఇండిగో సంక్షోభం తర్వాత విమానయాన సంస్థల ధరలపై ప్రభుత్వం నిఘా పెట్టింది. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు టికెట్ ధరలను అదుపులో ఉంచాలని అన్ని సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# నిలకడగా పసిడి, వెండి ధరలు

**ముంబయి, డిసెంబరు 8:** కొంతకాలంగా పెరుగుతున్న బంగారం ధరలకు సోమవారం స్వస్తి పలికింది. దేశీయ మార్కెట్లో పసిడి ధరలు స్థిరంగా కొనసాగుతుండగా, వెండి ధర స్వల్పంగా పెరిగింది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దీనికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ క్షీణించడం కూడా పసిడి ధరలు అధిక స్థాయిలో నిలకడగా ఉండటానికి కారణంగా భావిస్తు న్నారు. సోమవారం ఉదయం మార్కెట్ ధరప్రకారం హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,30,140 వద్ద స్థిరంగా ఉంది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,19,300గా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి రూ. 1,30,290 పలుకుతుండగా, 22క్యారెట్ల బంగారం రూ.1,19,440 వద్ద ఉంది. ముంబై, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కూడా దాదాపు ఇవేధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండిధరలో స్వల్ప పెరుగుదల కనిపించింది. నిన్నటితోపోలిస్తే కేజీ వెండిపై రూ.100 పెరిగింది. దీంతో హైదరాబాద్, విజయవాడలలో కేజీ వెండిధరరూ.1,95,800కి చేరింది. అయితే ఢిల్లీ, ముంబైలలో దీని ధర రూ. 1,89,900గా ఉంది. బంగారం, వెండి ధరలు ప్రాంతాన్ని బట్టి, పన్నులను బట్టి మారుతుంటాయి. కొనుగోలుదారులు గమనించి, తాజా ధరలను తెలుసుకున్న తర్వాతే కొనుగోలు చేయడం మంచిది.

# ఐటి రిఫండ్‌లపై అపోహాలు వద్దు

## సిబిడిటి చీఫ్ రవి అగర్వాల్




**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఐటీ రిటర్న్లు ఫైల్ చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ చాలామందికి రిఫండ్ రాలేదు. నిత్యం కొన్ని వేల మంది ఇంకా రిఫండ్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. ఐటీ రిటర్న్లు కోసం దాఖలు చేసిన వివరాలను సరిచూసుకుని అధికంగా కట్టిన మొత్తాన్ని పన్నుదారుడికి తిరిగివ్వడం చాలా పెద్ద ప్రక్రియ అని సిబిటిడి చీఫ్ రవి అగర్వాల్ తెలిపారు. రిటర్న్లు ఫైలింగ్‌లో పేర్కొన్న లావాదేవీలను పరిశీలించడం, సరిచూసుకోవడానికి కొంత ఆలస్యం జరగడం సాధారణమేనని చెప్పారు. పెద్ద మొత్తంలో రిటర్న్లు కోసం దాఖలు చేసిన వాటిని, అనుమానిత వ్యవహారాలను మరింత నిశితంగా పరిశీలించాల్సి వస్తుందన్నారు. అయితే, ఈ నెలాఖరులోగా అందరికీ టాక్స్ రిఫండ్ చేస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రిటర్న్లు కోసం ఫైలింగ్ చేసినప్పుడు పన్నుదారుడు చేసే ఐదు పొరపాట్ల కారణంగా కూడా రిఫండ్ ఆలస్యం కావొచ్చని ఆయన చెప్పారు. రిఫండ్ కోసం ఎదురుచూస్తుండడం కాకుండా పొరపాట్లు ఉన్నాయా అనేది చెక్ చేసుకోవాలని, ఐటీ శాఖనుంచి వచ్చే మెయిల్స్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించారు. ఐటీఆర్ ఫైలింగ్‌లో చాలామంది చేసే సాధారణ పొరపాటు బ్యాంకు ఖాతా వివరాల్లో తప్పులు.

ఖాతా నెంబర్ కానీ, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ తప్పుగా ఎంటర్ చేయడం వల్ల కానీ రిఫండ్ ఆలస్యమవుతుంది. బ్యాంకు ఖాతాలోని పేరుకు, పాన్ కార్డు మీద ఉన్న పేరు సరిగ్గా మ్యాచ్ కాకపోతే రిఫండ్ ఆలస్యమవుతుంది. ఇన్ కంటాక్స్ పోర్టల్‌లో ప్రి వాలిడేట్ అయిన బ్యాంకు ఖాతాల్లోనే రిఫండ్ జమవుతుంది. ప్రి వాలిడేట్ కాని ఖాతాల విషయంలో రిఫండ్ ఆగిపోతుంది. పాన్ కార్డ్‌ను ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడం తప్పనిసరి. కార్డులను లింక్ చేయని ఖాతాదారులకు చెల్లించాల్సిన రిఫండ్‌ను ఐటీ శాఖ విత్ హోల్డ్ చేస్తుంది. రిఫండ్ కోసం దాఖలు చేసిన మొత్తాన్ని లెక్కించడంలో పొరపాటు చేసినా, మినహాయింపు కోరిన లావాదేవీలు వాలిడ్ కాకపోయినా రిఫండ్‌ను ఆపేసి అధికారులు విచారణ చేపడతారు. ఇన్ కం టాక్స్ ఇ ఫైలింగ్ పోర్టల్‌లోకి వెళ్లి యూజర్ ఐడీ, పాస్ వర్డ్‌తో లాగిన్ కావాలి. ఇ ఫైల్ సెక్షన్‌లో ఇన్‌కంటాక్స్ రిటర్న్లుపై క్లిక్ చేసి వ్యూ ఫైల్డ్ రిటర్న్లును సెలక్ట్ చేయాలి. అక్కడ అసెస్‌మెంట్ ఇయర్ ఆధారంగా రిఫండ్ స్టేటస్ చెక్ చేసుకోవచ్చు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.